సంపుటి 6, సంచిక 21

మే 01 - 15, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



సగ జనాభాకు పూర్తి హక్కులు

## రిజర్వేషన్‌కు కట్టుబడిన ప్రభుత్వం

పార్లమెంటరీ సమీకరణాల ఫలితంగా మహిళా సాధికారతకు అడ్డుకట్ట పడినప్పటికీ, 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం దృఢంగా నిలిచింది. జనాభాలో సగ భాగమైన మహిళల కోసం సాగుతున్న పోరాటం ఇప్పుడు ఒక కీలకమైన మలుపుకు చేరుకుంది.

ఇ-కాపీ కోసం

అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం | మే 15


# కుటుంబ విలువలను కాపాడుకుందాం

*బలమైన దేశ నిర్మాణంలో కుటుంబం ఒక అపూర్వమైన శక్తి. ఇది వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి సైతం తోడ్పాటును అందిస్తుంది. భారతదేశంలో సంబంధాల పట్ల, కుటుంబ వ్యవస్థకు అత్యున్నత గౌరవ మర్యాదలు ఇస్తారు. అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం సందర్భంగా, భారతదేశం, ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా భావిస్తుందని చెప్పడం కూడా ముఖ్యమే. "మనకు ఒకే మార్గదర్శక సూత్రం ఉంది అదే.. 'వసుధైవ కుటుంబకం'." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక సందర్భాల్లో పేర్కొన్నారు.*

2026 సంవత్సరానికి అంతర్జాతీయ కుటుంబ దినోత్సవ ఇతివృత్తం "కుటుంబాలు, అసమానతలు, పిల్లల సంక్షేమం."

ప్రపంచవ్యాప్తంగా కుటుంబాలు, వ్యక్తులు, సమాజాలు, సంస్కృతుల ప్రాముఖ్యతను గుర్తించేందుకు ప్రతి సంవత్సరం మే 15 వ తేదీన అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.

ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం అనంతరం, ప్రపంచ కుటుంబ ఐక్యత భావాన్ని పెంపొందించడం, కుటుంబాలకు సంబంధించిన సమస్యలపై సమాజంలో అవగాహన పెంచడం కోసం ఈ అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.



"ఈ 140 కోట్ల దేశ ప్రజలే నా కుటుంబం. ఈ రోజు ఈ దేశంలోని కోట్లాది బిడ్డలు, తల్లులు, అక్కాచెల్లెళ్లు 'మోదీ కుటుంబం'లో భాగం. ఈ దేశంలోని ప్రతి పేదవాడు నా కుటుంబ సభ్యుడే. ఎవరికీ ఎవరూ లేని వారికి మోదీ ఉన్నాడు. వారు కూడా మోదీకి చెందినవారే. 'నా భారత్, నా కుటుంబం' అనే భావనతో, కలలను నిజం చేయాలనే సంకల్పంతో నేను మీ కోసం జీవిస్తున్నాను, మీ కోసం శ్రమిస్తున్నాను, మీ కోసం ఎప్పటికీ శ్రమిస్తూనే ఉంటాను."

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

## 140 కోట్ల దేశ ప్రజలు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కుటుంబం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023 పంద్రాగస్టున, ఎర్రకోట ప్రాకారాల నుంచి ప్రసంగిస్తూ, ఆయన సంప్రదాయంగా పలికే "సోదర సోదరీమణులారా" లేదా "దేశ ప్రజలారా" అనే పదాల బదులుగా, మొదటిసారి దేశాన్ని "140 కోట్ల కుటుంబ సభ్యులారా" అని సంబోధించారు.
- 2024 మార్చిలో, ప్రధాని మోదీ ఈ 140 కోట్ల కుటుంబ సభ్యులను ఉద్దేశించి ఒక లేఖ రాశారు.
- ఆయన సైనికులను తన కుటుంబ సభ్యులుగా భావించి, ప్రతి సంవత్సరం వారితో కలిసి దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు.
- ఒక కార్యక్రమంలో తన చుట్టూ సొంత కుటుంబ సభ్యులు లేకపోయినా.. ఎవరి కోసం ఇంత కష్టపడుతున్నారని అడిగినప్పుడు-ప్రధాని మోదీ ఇలా సమాధానమిచ్చారు: నా కుటుంబం అంటే 140 కోట్ల ప్రజలు. అందుకే నేను ఇంకా ఎక్కువగా శ్రమించాల్సి వస్తోంది.

న్యూ ఇండియా
# సమాచార్

సంపుటి 6, సంచిక 20 | ఏప్రిల్ 16-30, 2026



సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx
'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...

33% మహిళల రిజర్వేషన్
### ప్రజాస్వామ్య నిబద్ధతకు
ఒక డిక్లరేషన్



నవ భారతం, మహిళల నాయకత్వం
ముఖపత్ర కథనం


ప్రజాస్వామ్య ఆలయమైన పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుండి 18 వరకు నిర్వహించిన ప్రత్యేక సమావేశం ద్వారా, కేంద్ర ప్రభుత్వం "నారీ శక్తి" అభివృద్ధి ప్రస్థానం పట్ల తన అచంచల నిబద్ధతను మరోసారి ప్రకటించింది. "నవ భారత్" ఇప్పుడు కొత్త ఉదయానికి పయనమవుతోంది. ప్రతి మహిళ కేవలం కలలు కనడం మాత్రమే కాదు, తన ధైర్యం, సంకల్పం, సృజనాత్మకతతో ఆ కలలను నిజం చేస్తూ దేశ భవిష్యత్తును ప్రకాశవంతం చేసే దిశగా ముందుకు సాగుతోంది... | 12-34

ప్రధానమంత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగం | 35-36

మహాత్మా జ్యోతిరావ్ ఫూలే
భారతానికి దివ్య మార్గదర్శి





గొప్ప సంఘ సంస్కర్త 200వ జయంతి సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ప్రత్యేక వ్యాసం | 6-7

ఆపరేషన్ సిందూర్ కు ఏడాది
ఆత్మనిర్భర రక్షణ వ్యవస్థలో నూతన యుగం ఆరంభం





ఇది కేవలం ఒక సైనిక చర్య చేపట్టి ఏడాది పూర్తి చేసుకోవడాన్ని మాత్రమే కాకుండా, భారతదేశ నిర్ణయాత్మక భద్రతా విధానాన్ని, దాని సాయుధ దళాల అజేయ పరాక్రమాన్ని కూడా సూచిస్తుంది. | 8-11

సంక్షిప్త సమాచారం | 4-5

**ఖరీఫ్ పంట కాలం 2026 కోసం ఎరువులపై రాయితీ**
జైపూర్ మెట్రో విస్తరణకు కేంద్ర మంత్రివర్గ ఆమోదం | 37-39

**సురక్షిత కుటుంబాలు, భరోసా కలిగిన భవిష్యత్తు**
ప్రతిష్ఠాత్మక పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, ఏపీవై పథకాలకు పదకొండేళ్లు | 40-43

**ప్రకృతి, ప్రగతిల సంగమం: ఢిల్లీ, డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే**
ఢిల్లీ డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన | 44-45

**పార్లమెంట్ సమావేశాల ఉత్పాదకత- రాజ్యసభలో 110 %, లోక్‌సభలో 93 %**
పార్లమెంట్ ఉభయసభల నిరవధిక వాయిదా | 50-52

**కర్ణాటక: తత్వ,సాంకేతికత శాస్త్రాల్లో సుసంపన్నం**
శ్రీ గురు భైరవైక్య ఆలయాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ | 53

**వ్యక్తిత్వం: మేజర్ హోషియార్ సింగ్**
పాకిస్తాన్ సైన్యాన్ని భయంతో పారిపోయేలా చేసిన వీరుడు | 54

మే 1, కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం
శ్రమేవ్ జయతే

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా, కార్మిక శక్తిని సాధికారం చేసే దిశగా కొనసాగుతున్న కృషిపై ఒక ప్రత్యేక నివేదిక... | 46-49





**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELENG/2020/78811

# సంపాదకీయం...

## 33 % మహిళా రిజర్వేషన్
## అమలుకు ముందడుగు

**నమస్కారం,**

**यत्र नार्यस्तु पूज्यन्ते रमन्ते तत्र देवताः।**
**यत्रैतास्तु न पूज्यन्ते सर्वास्तत्राफलाः क्रियाः॥**

మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారు. అలాగే, వారిని గౌరవించని చోట ఎలాంటి ప్రయత్నాలూ ఫలించవని దీని అర్థం.

భారతీయ సంప్రదాయంలో మహిళలను శక్తి, సృష్టి, నాయకత్వానికి మూలస్థంభంగా భావించారు. నేడు ఈ ఆలోచనలు స్పష్టమైన విధానంగా రూపాంతరం చెంది, మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా అభివృద్ధికి ముందుండే శక్తిగా చూస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలలో అవకాశాలు, వనరులు, నిర్ణయాల ప్రక్రియలో మహిళలకు భాగస్వామ్యాన్ని కల్పించినప్పుడు, మహిళల శక్తి ప్రతి రంగంలో కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని స్పష్టంగా కనిపిస్తోంది.

సాయుధ దళాల నుండి స్టార్టప్‌ల వరకు, క్రీడల నుండి విజ్ఞాన శాస్త్రాలు, పరిశోధన వరకు, మన దేశ బిడ్డలు తమ ప్రతిభ, కృషితో కొత్త మార్గాలను సృష్టిస్తున్నారు. ఈ మార్పు కేవలం ప్రతీకాత్మకమైనది మాత్రమే కాదు. ఇదంతా మహిళల భాగస్వామ్యాన్ని, నాయకత్వాన్ని ప్రధానంగా నిలిపిన విధానాల ప్రత్యక్ష ఫలితమే.

మహిళా రిజర్వేషన్‌ను వాస్తవ రూపం దాల్చే మార్చే ప్రయత్నం కూడా ఈ విస్తృత దృష్టిలో ఒక ప్రధాన అంశం. పార్లమెంట్‌లో అవసరమైన మద్దతు లభించకపోయినా, మహిళలకు వారి హక్కులను కల్పించడంలో ప్రభుత్వం తన నిబద్ధతను దృఢంగా కొనసాగిస్తుంది. అమృతకాలంలో "వికసిత భారత్" అనే లక్ష్య సాధన.. నారీ శక్తి సంపూర్ణ సాధికారత, పునరుజ్జీవనంతోనే సాధ్యమవుతుంది. ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.. మహిళల గౌరవం, సమాన అవకాశాలు, నాయకత్వాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. ఇదే సమగ్ర అభివృద్ధికి మార్గం, దేశ అసలైన ప్రగతికి పునాది. ఈ నేపథ్యంలో, మహిళల ఆధ్వర్యంలోని 12 సంవత్సరాల అభివృద్ధి ప్రయాణం ఈ సంచికకు ప్రధాన కథనంగా నిలుస్తోంది.

ఇంకా, ఈ సంచికలో వివిధ అద్భుతమైన కథనాలు పొందుపర్చడం జరిగింది. పరమ్ వీర్ చక్ర గ్రహీత మేజర్ హోషియార్ సింగ్ వ్యక్తిత్వం, కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలపై తాజా సమాచారం, పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, ఏపీవై వంటి ప్రధాన పథకాలు ప్రారంభించి పదకొండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కథనం, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే 1), 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కథనం, మహాత్మా జ్యోతిరావు పూలే పై ప్రత్యేక వ్యాసం, అలాగే గత రెండు వారాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమాలపై సమగ్ర అవలోకనం ఉన్నాయి.

మే 15న నిర్వహించుకునే అంతర్జాతీయ కుటుంబ దినోత్సవానికి సంబంధించిన ప్రత్యేక కథనాన్ని ఈ సంచికలో పొందుపరిచారు. మే 7న నిర్వహించుకునే బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) వ్యవస్థాపక దినోత్సవ కథనం సంచిక వెనుక పేజీలో ప్రస్తావించారు.

**న్యూ ఇండియా సమాచార్ పట్ల మీ విలువైన సూచనలను, సలహాలకు మాకు పంపించాల్సిందిగా కోరుకుంటున్నాం.**



**(ధీరేంద్ర ఓఝా)**

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్




### పరమ్ వీర్ చక్ర విజేత కథతో ప్రేరణ పొందాను

నేను "న్యూ ఇండియా సమాచార్" ప్రతి సంచికను చదువుతాను. 2026 మార్చి 1-15 తేదీ బెంగాలీ సంచికలో ప్రచురితమైన పరమ్ వీర్ చక్ర గ్రహీత రైఫిల్‌మన్ సంజయ్ కుమార్ వీరత్వాన్ని వివరించిన వ్యాసం నాకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చింది. ఆ వ్యాసానికి సంబంధించి, నా జీవితంలో జరిగిన ఒక గర్వకరమైన, గుర్తుండిపోయే సంఘటనను మీతో పంచుకోవాలని అనుకుంటున్నాను. 2000 డిసెంబర్ 8న, జమ్మూ కంటోన్మెంట్‌లో, రైఫిల్‌మన్ సంజయ్ కుమార్‌ను వ్యక్తిగతంగా కలిసే ప్రత్యేక అవకాశం నాకు లభించింది. భారతదేశ వీరుల కథలను పంచుకుంటూ మాకు ఎప్పటికప్పుడు ప్రేరణను ఇస్తున్నందుకు ధన్యవాదాలు.

debu.mohorrier@gmail.com

### భారత అభివృద్ధిపై నిజమైన అవగాహన

నేను కొంతకాలంగా "న్యూ ఇండియా సమాచార్" సంచికలను అందుకుంటున్నాను. ఈ మ్యాగజైన్ ద్వారా భారతదేశ అభివృద్ధికి సంబంధించిన విశ్వసనీయమైన, కచ్చితమైన సమాచారం మాకు అందుతోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఇది తాజా సమాచారాన్ని అందిస్తోంది. ఇది దేశ ప్రజలకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఇది మన దేశ గౌరవం, ప్రతిష్ట, కీర్తిని మరింత పెంచడానికి సహాయపడుతోంది. ఈ విలువైన సమాచారాన్ని ఈ పత్రిక ద్వారా మాకు అందిస్తున్నందుకు మీకు, మీ బృందానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

**విజయ్ మోహోరియర్**

vastutejomay58@gmail.com

### క్లిష్ట విషయాలను సరళమైన భాషలో వివరణ

ఒక పాఠకుడిగా, 2026 మార్చి 1-15 తేదీల "న్యూ ఇండియా సమాచార్" సంచికను చదివిన తరువాత నా అనుభవాన్ని పంచుకోవాలని అనుకుంటున్నాను. ఈ సంచిక ఎంతో సమాచారంతో కూడుకొని, సులభంగా అర్థమయ్యేలా, ఆసక్తికరంగా ఉందని నేను భావించాను. ఈ సంచిక దేశ అభివృద్ధి, కొత్త ప్రభుత్వ పథకాలు, ప్రస్తుత సమస్యలను చాలా సులభమైన భాషలో అందిస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, సైబర్ భద్రత, ఆరోగ్య సేవలు, 6జీ సాంకేతికత, రైల్వేలు, అంతరిక్ష రంగంలో జరుగుతున్న పురోగతిని చదవడం ద్వారా దేశ సమగ్ర అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన లభిస్తుంది. ముఖ్యంగా క్లిష్టమైన విషయాలను కూడా సులభంగా అర్థమయ్యేలా వివరించిన విధానం నాకు ఎంతో నచ్చింది. దీనివల్ల సాధారణ పాఠకుడికీ అవి సులభంగా అర్థమవుతాయి. అదనంగా, అందించిన సమాచారం వాస్తవికంగా, ఎంతో ఉపయోగకరంగా ఉంది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ పత్రిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది, ఎందుకంటే ఇది ప్రస్తుత అంశాలను సంక్షిప్తంగా, స్పష్టంగా అందిస్తుంది. ఒక పాఠకుడిగా, ఈ సంచిక సమాచారపూర్వకంగా, ప్రేరణనిచ్చేదిగా ఉంది అని నేను చెప్పగలను. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉపయోగకరమైన సంచికలు కొనసాగాలని నేను ఆశిస్తున్నాను.

**అభిజీత్ యశ్ భారతి**

abhijeetyashbharti@gmail.com

### న్యూ ఇండియా సమాచార్‌ను నేపాలీ భాషలో కూడా ప్రచురించాలి

హిందీతో పాటు 13 భారతీయ భాషల్లో ప్రచురితమవుతున్న "న్యూ ఇండియా సమాచార్" ద్వారా దేశంలోని వివిధ రంగాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి తెలుసుకునే అవకాశం లభిస్తోందని తెలిసి నాకు ఎంతో ఆనందంగా ఉంది. వీలైతే ఈ పత్రికను నేపాలీ భాషలో కూడా ప్రచురించేలా ఏర్పాట్లు చేయాలని నా వినమ్ర అభ్యర్థన. నా అభ్యర్థనను మీరు సముచితంగా పరిగణిస్తారని నాకు నమ్మకం ఉంది.

**బిర్ఖ్ కద్కా దువార్సెలి**

birkhakd@gmail.com

చిరునామా : రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సిజిఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ 110003

E-Mail: response-nis@pib.gov.in

సంక్షిప్త సమాచారం

## భారత అణు ఇంధన ప్రయాణంలో నూతన అధ్యాయం

భారత అణు ఇంధన కార్యక్రమంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. తమిళనాడులోని కల్పక్కం వద్ద దేశీయ సాంకేతికతతో రూపకల్పన చేసి నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (పీఎఫ్‌బీఆర్) విజయవంతంగా తన ప్రథమ క్లిష్ట స్థితి(ఫస్ట్ క్రిటికాలిటీ) ని సాధించింది. అంటే స్వయంపోషిత అణు శృంఖల చర్య స్థితిని చేరుకుంది. ఈ విజయంతో, డాక్టర్ హోమి జహంగీర్ భాభా రూపకల్పన చేసిన మూడు దశల అణుశక్తి కార్యక్రమంలో రెండో దశలోకి భారత్ అధికారికంగా ప్రవేశించింది. ఈ మైలురాయి ప్రపంచ స్థాయిలో కూడా విశేష ప్రాధాన్యం కలిగింది. పూర్తిగా పనిచేయడం ప్రారంభించిన తరువాత, రష్యా తర్వాత వాణిజ్య ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను నడిపే ప్రపంచంలోని రెండవ దేశంగా భారత్ అవుతుంది. పీఎఫ్‌బీఆర్ ద్వారా యురేనియం వనరులను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు. దేశంలోని విస్తృతమైన థోరియం నిల్వలను వినియోగించే మార్గం కూడా సుగమం అవుతుంది. ఈ 500 మెగావాట్ రియాక్టర్ తక్కువ ఇంధనంతో ఎక్కువ శక్తిని ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది.



### పవన విద్యుత్ రంగంలో
### రికార్డు స్థాయిలో వృద్ధి నమోదు

భారత్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో పవన విద్యుత్ రంగంలో ఎన్నడూ లేనంతగా అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. ఈ కాలంలో దేశవ్యాప్తంగా 6.05 గిగావాట్ల కొత్త పవన విద్యుత్ సామర్థ్యాన్ని జోడించారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోలిస్తే ఈ సంవత్సరం సుమారు 46 శాతం పెరుగుదల నమోదైంది. అంతకుముందు 2016-17లో నమోదైన 5.5 గిగావాట్ల రికార్డు ఇప్పటివరకు అత్యధికంగా ఉండేది. ఈ తాజా విజయంతో, భారతదేశంలో మొత్తం పవన విద్యుత్ సామర్థ్యం ఇప్పుడు 56 గిగావాట్లను మించిపోయింది. గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు పవన విద్యుత్ ఉత్పత్తి, నూతన సామర్థ్యాన్ని పెంచడంలో ముందంజలో నిలిచాయి. ఈ విజయం 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన ఆధారిత శక్తి సామర్థ్య లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రగతిశీల విధానాల వలన, పవన విద్యుత్ రంగంలో భారత్ ప్రపంచంలో ప్రముఖ మార్కెట్లలో ఒకటిగా నిలిచింది. మరోవైపు, పునరుత్పాదక ఇంధన గణాంకాలు 2026 ప్రకారం, పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యంలో భారత్, బ్రెజిల్‌ను దాటి ప్రపంచంలో మూడవ స్థానాన్ని సంపాదించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తం 55.3 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించింది. 2026 మార్చి 31 నాటికి దేశంలో మొత్తం 283.46 గిగావాట్ల శిలాజేతర ఇంధన ఆధారిత శక్తి సామర్థ్యం స్థాపించారు.



### యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తరగిరి'
### భారత నౌకాదళంలో చేరిక

ఏప్రిల్ మొదటి వారంలో, ప్రాజెక్ట్ 17-ఏ తరగతికి చెందిన నాలుగవ శక్తివంతమైన యుద్ధ నౌక ఐఎన్ఎస్ తరగిరిని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో భారత నౌకాదళంలో చేర్చారు. ఈ యుద్ధ నౌక ఆధునిక నౌకా నిర్మాణానికి ఒక అద్భుత ఉదాహరణగా నిలుస్తుంది. దీనిని వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించింది. తక్కువ కాలంలో నిర్మించబడిన ఈ నౌకలో 75 శాతానికి పైగా స్వదేశీ భాగాలు ఉపయోగించారు. ఇది భారత నౌకా నిర్మాణ సామర్థ్యానికి, బలమైన పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది. ఈ యుద్ధ నౌక అధిక వేగంతో ప్రయాణిస్తుంది. సముద్రంలో ఎక్కువ కాలం పాటు మోహరించి ఉంటుంది. శత్రు కదలికలను గమనించేందుకు, తన భద్రతను నిర్ధారించేందుకు, అవసరమైతే వెంటనే ప్రతిస్పందించేందుకు అనుకూలమైన వ్యవస్థలు ఇందులో అమర్చారు. ఇందులో ఆధునిక రాడార్, సోనార్, బ్రహ్మోస్ వంటి క్షిపణి వ్యవస్థలు, అలాగే ఉపరితలం నుండి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థలు ఉన్నాయి. ఇవి దీని కార్యాచరణ సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నాయి.



## ₹18.4 లక్షల కోట్ల జీఎంవీ
## సాధించిన జెమ్

GeM Government e Marketplace


గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (జెమ్) మొత్తం గ్రాస్ మెర్చండైజ్ విలువ (జీఎంవీ)గా రూ. 18.4 లక్షల కోట్లను సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ వేదికపై నమోదైన మొత్తం ఆర్డర్లలో 68 శాతం సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పొందాయి. ఇవి మొత్తం లావాదేవీ విలువలో 47.1 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ఈ వేదికపై 11 లక్షలకు పైగా సూక్ష్మ, చిన్న పరిశ్రమలు నమోదయ్యాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ సంస్థలు 51 లక్షలకు పైగా ఆర్డర్లు పొందగా, వాటి విలువ రూ. 2.36 లక్షల కోట్లు. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 20 శాతం పైగా వృద్ధిని నమోదు చేసింది. అదనంగా, 2.1 లక్షలకు పైగా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంఎస్ఈలు ఈ పోర్టల్‌లో నమోదై ఉండగా, ఈ సంస్థలు రూ. 28వేల కోట్లకు పైగా విలువైన ఆర్డర్లను పొందాయి.

## ప్రపంచంలో తొలి విక్రమాదిత్య
## వైదిక గడియారం కాశీలో ఏర్పాటు




భారతీయ కాలమానం వ్యవస్థ గొప్పతనం పవిత్ర కాశీ నేలపై వెలుగులోకి వచ్చింది. ప్రపంచంలోనే తొలి "విక్రమాదిత్య వైదిక గడియారం" వారణాసిలోని శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేశారు. సుమారు 700 కిలోల బరువున్న ఈ సాంకేతిక ఆధారిత గడియారం ప్రాచీన భారతీయ పంచాంగం ఆధారంగా సమయాన్ని చూపిస్తుంది. ఇందులో రోజు సూర్యోదయంతో ప్రారంభమై 30 ముహూర్తాలుగా విభజించబడి ఉంటుంది. ఈ గడియారం తిథి, నక్షత్రం, గ్రహ స్థితులను కూడా చూపిస్తుంది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు విభజించిన ఈ 30 ముహూర్తాల సమయ వ్యవస్థ మన ప్రాచీన రుషుల శాస్త్రీయ దృష్టిని ప్రతిబింబిస్తుంది. ఇది కేవలం సమయాన్ని సూచించే పరికరం మాత్రమే కాకుండా మన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది.


### డీఎల్‌సీ క్యాంపెయిన్ 4.0
## పెన్షనర్ల సంక్షేమం కోసం ఘనమైన ప్రచార కార్యక్రమం




పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ నవంబర్ 2022 నుండి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ (డీఎల్‌సీ) ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికేట్‌ను డిజిటల్ రూపంలో అందజేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన నగరాల్లో శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 2వేల నగరాలు, జిల్లాల్లో 75వేల శిబిరాలు నిర్వహించారు. ఈ కాలంలో 1.91 కోట్లకు పైగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్లు విడుదల చేశారు. వీటిలో 1.16 కోట్లకు పైగా (60 శాతం) ముఖ గుర్తింపు సాంకేతికత ద్వారా రూపొందించారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ (డీఎల్‌సీ) అనేది ఆధార్ ఆధారిత డిజిటల్ సేవ. దీని ద్వారా పెన్షనర్లు తమ ఇంట్లో నుంచే స్మార్ట్‌ఫోన్ ఉపయోగించి ముఖ గుర్తింపు ద్వారా సులభంగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవచ్చు. ●

# మహాత్మా జ్యోతిరావ్ ఫూలే భారతానికి దివ్య మార్గదర్శి

**_ఈ సంవత్సరం ఏప్రిల్ 11న గొప్ప సామాజిక సంస్కర్తవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక వ్యాసం రాశారు. మహాత్మా జ్యోతిరావు పూలే నేటికి కూడా కోట్లాది ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్నారన్నారు. విద్య, జ్ఞానం, ప్రజా సంక్షేమంపై ఆయనకున్న దూరదృష్టి, నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాసంగికంగా ఉందని ప్రధాని ఈ వ్యాసంలో వివరించారు..._**



**నరేంద్ర మోదీ**
_ప్రధానమంత్రి_

_చిన్ననాటి నుంచే మహాత్మా జ్యోతిరావు పూలే ఎన్నో విషయాల పట్ల జిజ్ఞాస కలిగిన వ్యక్తి. తన వయస్సు పిల్లలతో పోలిస్తే చాలా ఎక్కువ పుస్తకాలు చదివేవారు. 'మనం ఎంత ఎక్కువ ప్రశ్నలు అడుగుతామో, అంత ఎక్కువ జ్ఞానం వాటి నుంచి వెలువడుతుంది' అని ఆయన తరచూ చెప్పేవారు._

మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన జీవితం నైతిక ధైర్యానికి, నిరంతర అన్వేషణకు, సమాజ శ్రేయస్సుపై అచంచల నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది. ఆయన స్థాపించిన సంస్థలు, నడిపిన ఉద్యమాల వల్లే మహాత్మా పూలే ప్రజల్లో నేటికి గుర్తుండిపోయారు. అదే సమయంలో, మన నాగరిక ప్రయాణంలో ఆయన చేసిన గొప్ప సేవ ఆయన రేకెత్తించిన ఆశ, ప్రజల్లో నింపిన ఆత్మవిశ్వాసం, ఆయన ఆలోచనలు ఇప్పటికీ లక్షలాది మందికి అందిస్తున్న ప్రేరణలో ఉంది. 1827లో మహారాష్ట్రలో జన్మించిన మహాత్మా పూలే సాధారణ కుటుంబం నుంచి ఎదిగారు. కానీ ప్రారంభంలో ఆయనకు ఎదురైన కష్టాలు ఆయన విద్యాభ్యాసానికి, ధైర్యానికి, సమాజం పట్ల నిబద్ధతకు ఎప్పుడూ అడ్డంకి కాలేదు. ఎలాంటి సవాళ్లు వచ్చినా, కృషి చేయాలి, జ్ఞానం సంపాదించాలి, సమస్యలను ఎదుర్కోవాలి అనే లక్షణం ఆయనలో ఎప్పటికీ కొనసాగింది. పాఠశాల దశ నుంచే యువ జ్యోతిరావ్‌లో జిజ్ఞాస ఎక్కువగా ఉండేది. తన వయస్సుకు మించిన పుస్తకాలను చదివే అలవాటు ఆయనకు ఉండేది. సంవత్సరాల తరువాత పూలే ఈ విధంగా చెప్పారు: "మనము ఎంత ఎక్కువ ప్రశ్నలు అడుగుతామో, అంత ఎక్కువ జ్ఞానం వాటి నుంచే వెలువడుతుంది." చిన్ననాటి నుంచే ఆయనలో ఉన్న ఈ అన్వేషణాస్ఫూర్తి ఆయన జీవితమంతా మార్గదర్శకంగా నిలిచింది.

మహాత్మా జ్యోతిరావు పూలే జీవితమంతా విద్య, జ్ఞానం ఆయన లక్ష్యానికి కేంద్రబిందువుగా నిలిచాయి. జ్ఞానం అనేది కొందరి చేతుల్లోనే ఉండాల్సిన ప్రత్యేక హక్కు కాదని, అది అందరికీ పంచాల్సిన శక్తి అని ఆయన స్పష్టంగా గుర్తించారు. విద్యను పొందే అవకాశం అనేక మందికి లభించని కాలంలో, ఆయన బాలికల కోసం, అధికారిక విద్యకు దూరంగా ఉంచబడిన వర్గాల కోసం పాఠశాలలను ప్రారంభించారు. "పిల్లలలో వచ్చే మార్పుల్లో తల్లుల ద్వారా వచ్చే మార్పు అత్యంత విలువైనది. కాబట్టి పాఠశాలలు ప్రారంభించాల్సి ఉంటే, మొదట బాలికల కోసం ప్రారంభించాలి." అని పూలే చెప్పేవారు. తరగతి గదిని న్యాయం, సమానత్వానికి సాధనంగా మార్చేలా కొత్త సామాజిక దృక్పథాన్ని ఆయన నిర్మించారు.

విద్యపై ఆయన చూపిన దృష్టి మనకు గొప్ప ప్రేరణను అందిస్తుంది. గత దశాబ్దంలో, భారత యువత కోసం పరిశోధన, ఆవిష్కరణలను ప్రధాన స్థంభాలుగా నిలబెట్టేందుకు మేం కృషి చేశాం. యువత ప్రశ్నలు అడగడానికి, అన్వేషించడానికి, ఆవిష్కరణలు చేయడానికి ప్రోత్సహించే వాతావరణాన్ని నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

భారత్ జ్ఞానం, నైపుణ్యాలు, అవకాశాలపై పెట్టుబడి పెట్టడం ద్వారా దేశ యువతను సమస్యలకు పరిష్కారాలను కనుగొనే వారిగా, దేశ ప్రగతికి దారితీసే శక్తులుగా తీర్చిదిద్దుతోంది.

_ప్రధానమంత్రి పూర్తి ఆర్టికల్‌ను చదివేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి._

తన జ్ఞానం, విజ్ఞానంతో మహాత్మా జ్యోతిరావు పూలే వ్యవసాయం, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి వంటి రంగాలపై లోతైన అవగాహనను అభివృద్ధి చేసుకున్నారు. రైతులు, కార్మికులపై జరిగే అన్యాయం సమాజాన్ని బలహీనపరుస్తుందని ఆయన తరచూ చెప్పేవారు. వ్యవసాయ క్షేత్రాల్లోనూ, గ్రామాల్లోనూ సామాజిక అసమానతలు ఎలా ప్రతిబింబిస్తున్నాయో ఆయన గమనించారు. అందువల్ల పేదలు, అణగారినవారు, వెనుకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడేందుకు ఆయన పూర్తిగా తనను అంకితం చేసుకున్నారు. అదే సమయంలో సమాజంలో సామరస్యాన్ని కాపాడేందుకు కూడా అన్ని విధాలుగా కృషి చేశారు.

**"जोपर्यंत समाजातील सर्वांना समान अधिकार मिळत नाहीत, तोपर्यंत खरे स्वातंत्र्य मिळत नाही"** అని మహాత్మా జ్యోతిరావు పూలే అభిప్రాయపడ్డారు. దీని అర్థం సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభించే వరకు నిజమైన స్వాతంత్ర్యం సాధ్యం కాదు. ఈ దృష్టిని కార్యరూపంలోకి తీసుకురావడానికి ఆయన అనేక సంస్థలను ఏర్పాటు చేసి, న్యాయసమ్మతమైన సమాజ నిర్మాణానికి దోహదపడ్డారు.ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ఆధునిక భారతదేశంలో అత్యంత ముఖ్యమైన సామాజిక సంస్కరణ ఉద్యమాలలో ఒకటి. ఈ సంస్థ సామాజిక సంస్కరణలు, సమాజ సేవ, మానవ గౌరవాన్ని పెంపొందించడంలో ముందంజలో నిలిచింది. మహిళలు, యువత, గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఇది శక్తివంతమైన వాణిగా మారింది. న్యాయం, ప్రతి వ్యక్తి పట్ల గౌరవం, సమ్మిళిత పురోగతి స్ఫూర్తిని సమాజానికి కేంద్రంగా నిలపడం ద్వారా దానిని బలోపేతం చేయవచ్చనే మహాత్మా పూలే అంతర్గత నమ్మకాన్ని ఈ ఉద్యమం ప్రతిబింబించింది.

ఆయన వ్యక్తిగత జీవితం కూడా ధైర్యానికి ఒక గొప్ప పాఠంగా నిలిచింది. ఎప్పుడూ ప్రజల మధ్య పనిచేస్తూ ఉండటం ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపింది. అయినప్పటికీ, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా ఆయన సంకల్పాన్ని దెబ్బతీయలేకపోయాయి. ఒక తీవ్రమైన గుండెపోటుకు గురైన తర్వాత కూడా, ఆయన తన దృష్టిని నెరవేర్చడానికి కృషి చేశారు. శరీరం పరీక్షల ఒత్తిడికి లోనైనా, సమాజం పట్ల ఆయన నిబద్ధత మాత్రం ఎప్పుడూ తగ్గలేదు. నేటి లక్షలాది మందికి ప్రత్యేకించి కష్టాల్లో ధైర్యాన్ని కనుగొనే వారికి ఆయన జీవితంలోని ఈ కోణం అత్యంత శక్తివంతమైన ప్రేరణగా నిలుస్తోంది.

మహాత్మా జ్యోతిరావు పూలే గురించి మాట్లాడేటప్పుడు, దేశంలోని గొప్ప సంస్కర్తలలో ఒకరైన సావిత్రిబాయి పూలే గారి ప్రస్తావన లేకుండా ఆ స్మరణ సంపూర్ణం కాదు. భారతదేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరిగా, బాలికల విద్యాభివృద్ధికి ఆమె కీలక పాత్ర పోషించారు. దీని ద్వారా అనేక మంది అమ్మాయిలకు తమ కలలను సాధించుకునే అవకాశం లభించింది. మహాత్మా జ్యోతిరావు పూలే మరణానంతరం, సావిత్రిబాయి ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారు. 1897లో ప్లేగు వ్యాధి వ్యాప్తి సమయంలో, బాధితులకు సేవ చేయడంలో ఆమె చూపిన అంకితభావం వల్ల, ఆమెకే ఆ వ్యాధి సోకి తన ప్రాణాలను త్యాగం చేశారు.

మన నేల తరతరాలుగా గొప్ప మహానుభావుల ఆశీర్వాదాలతో నిండిపోయింది. వారు సమాజాన్ని తమ ఆలోచనలు, త్యాగం, కార్యచరణల ద్వారా పురికొల్పారు. మార్పు ఎదో ఒకచోట నుంచి వస్తుందని వారు ఎదురు చూడలేదు, వారు తామే ఆ మార్పునకు నాంది పలికారు. శతాబ్దాలుగా మన దేశంలో సామాజిక అభివృద్ధి కోసం పిలుపు సమాజం అంతర్గతంగా నుంచే వెలువడుతూ వచ్చింది. బాధలను స్పష్టంగా చూసి, వాటిని విధిగా అంగీకరించని వారిలో నుంచి. మహాత్మా జ్యోతిరావు పూలే అలాంటి గొంతుకల్లో ఒకరు.

2022లో పూణే పర్యటన సందర్భంగా.. అక్కడి మహాత్మా పూలే భవ్య విగ్రహం వద్ద నివాళి అర్పించడం నాకెప్పటికీ గుర్తుంటుంది. ఆయన ద్విశతాబ్ది జయంత్యుత్సవాల ప్రారంభ వేళ.. ఆయన ఆశయాల దిశగా పునరంకితం కావడమే మనం అర్పించే ఘనమైన నివాళి. ముఖ్యంగా ఆయనకెంతో ఇష్టమైన విద్య వంటి ఆదర్శాలకు మనం పునరంకితం కావాలి. అన్యాయంపై నిరసన తెలిపే సున్నితత్వాన్ని పెంచుకోవాలి. సమాజ స్వయం సంస్కరణ సామర్థ్యంపై మన విశ్వాసాన్ని బలంగా చాటాలి.

నైతిక స్పష్టత, ప్రజా ప్రయోజనం రెండూ తోడైతే.. ఈ సమాజ శక్తి దేశంలో అద్భుతాలు సృష్టించగలదని ఆయన జీవితం నిరూపించింది. అందుకే నేటికీ లక్షలాది మందికి ఆయన ఆలోచనలు బలాన్నిస్తున్నాయి. ఆయన మాటలూ, చర్యలూ నేటికీ ఆశను చిగురింపజేస్తున్నాయి. ఆయన జన్మించి దాదాపు రెండు వందల ఏళ్లు గడుస్తున్నా – మహాత్మా జ్యోతిరావు పూలే గత కాలపు శక్తిగానే కాకుండా.. నవ భారత భవితకు మార్గదర్శిగా విరాజిల్లుతున్నారు.




ఆపరేషన్ సిందూర్...

# స్వావలంబన రక్షణ వ్యవస్థలో నూతన యుగానికి నాంది

***ఆపరేషన్ సిందూర్ ఏడాది పూర్తి చేసుకోవడం అంటే కేవలం భారత్ ఒక సైనిక చర్యను జరిపి సంవత్సరం పూర్తి చేసుకున్నట్లు మాత్రమే కాదు. ఇది భారతదేశ నిర్ణయాత్మక భద్రతా విధానానికి, సాయుధ దళాల అకుంఠిత ధైర్యానికి, ఉగ్రవాదం పట్ల దేశం అవలంబిస్తున్న కఠిన వైఖరికి ప్రతీక. గడిచిన సంవత్సర కాలంలో, ఈ ఆపరేషన్ దేశ వ్యూహాత్మక సామర్థ్యాలను, దాని తక్షణ ప్రతీకార చర్యల శక్తిని చాటి చెప్పడమే కాకుండా, ఆత్మనిర్భర రక్షణ వ్యవస్థ, అధునాతన సాంకేతికతను ప్రపంచానికి చాటింది. అచంచలమైన జాతీయ సంకల్పంతో కూడిన ఒక నూతన శకానికి నాంది పలికింది.***

భారతదేశ రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక ముఖ్యమైన అధ్యాయంగా ఆవిర్భవించింది. ఈ సైనిక చర్య సైనిక కచ్చితత్వానికి, సాయుధ దళాల త్రివిధ విభాగాల మధ్య అద్భుతమైన సమన్వయానికి, బలమైన జాతీయ సంకల్పానికి చిహ్నంగా నిలిచింది. అత్యంత ఎత్తైన హిమశిఖరాలైన హిమాలయాల్లో సవాళ్లను ఎదుర్కోవడంలో అయినా, సముద్ర తీర సరిహద్దుల భద్రతను నిర్ధారించడంలో అయినా లేదా గగనతలంలో నుంచి వచ్చే శత్రు చొరబాట్ల ప్రయత్నాలను అడ్డుకోవడంలో అయినా, భారతదేశం ప్రతి రంగంలో తన సన్నద్ధతను, పట్టుదలను ఐక్యతను చాటుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఈ దిశగా మరింత ముందుకు సాగుతూ, ఇప్పుడు 'మిషన్ సుదర్శన్ చక్ర' పై వేగంగా పురోగతి సాధిస్తున్నారు. ప్రత్యర్థులు భారత్‌పై చేసే ఎలాంటి దాడినైనా లేదా దాడి ప్రయత్నాన్ని అయినా వాటి ప్రారంభ దశలోనే నిర్వీర్యం చేయగల సామర్థ్యం ఉన్న బలమైన, ఆధునిక రక్షణ ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా, భారత సైన్యం ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి చేసి, తద్వారా అనేక ముప్పులను తొలగించింది. జాతీయ రక్షణలో స్వదేశీ అత్యాధునిక సాంకేతిక

> "గతంలో భారత్ అనేక ఉగ్రదాడులను ఎదుర్కొంది. అయితే, అప్పట్లో ఆ దాడుల వెనుక ఉన్న సూత్రధారులు ఎటువంటి జంకు లేకుండా, భవిష్యత్తు దాడుల కోసం ఏమాత్రం భయం లేకుండా కుట్రలు పన్నుతూనే ఉండేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. నేడు, చేస్తున్న దాడుల తర్వాత ఆ సూత్రధారులను నిద్ర పోనివ్వడం లేదు. ఎందుకంటే భారతదేశం అత్యంత కచ్చితత్వంతో కూడిన లక్షిత దాడుల ద్వారా గట్టిగా బుద్ధి చెబుతుందని, ముప్పులను అణిచివేస్తుందని వారికి తెలుసు. ఈ దిశలో భారత్ ఒక "కొత్త ఒరవడిని" నెలకొల్పింది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*






### డ్రోన్ శక్తి: ఆవిర్భవిస్తున్న స్వదేశీ పరిశ్రమ

'డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' (డీఎఫ్ఐ) అనేది 550కి పైగా డ్రోన్ సంస్థలకు, 5,500 మంది డ్రోన్ పైలట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక అగ్రశ్రేణి పరిశ్రమ సంస్థ. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ స్థాయి డ్రోన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యం. అంతేకాకుండా, భారతీయ డ్రోన్, డ్రోన్-నిరోధక సాంకేతికతల రూపకల్పన, అభివృద్ధి, తయారీ, వినియోగం, ప్రపంచవ్యాప్త ఎగుమతులను ఇది ప్రోత్సహిస్తుంది.

### భారతీయ డ్రోన్ మార్కెట్

**$11** బిలియన్లు, అంచనా వేయబడిన పరిమాణం. ఇది 2030 నాటికి చేరుకుంటుందని ఆశిస్తున్నారు.

**12.2%** ప్రపంచ డ్రోన్ మార్కెట్ లో భారత్ వాటా.



> **'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా, ఆకాష్ క్షిపణి వ్యవస్థ, బ్రహ్మోస్, 'ఆకాష్ తీర్' వాయు రక్షణ నియంత్రణ వ్యవస్థలను, ఇతర స్వదేశీ పరికరాల శక్తిని ప్రపంచం వీక్షించింది. ఈ ఆపరేషన్ విజయానికి మన ధైర్యవంతమైన సాయుధ దళాలతో పాటు, ఆవిష్కరణ, రూపకల్పన, తయారీ రంగాల్లో ముందుండి పనిచేస్తున్న పరిశ్రమ యోధులకు కూడా దక్కుతుంది.**
>
> *రాజ్‌నాథ్ సింగ్, రక్షణ మంత్రి*

వ్యవస్థలు ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించాయి. డ్రోన్లతో యుద్ధం, బహుళ విధాల్లో వాయు రక్షణ వ్యవస్థ, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వంటి వాటిలో అయినా, సైనిక కార్యకలాపాలలో సాంకేతిక స్వావలంబన దిశగా భారతదేశం సాగిస్తున్న ప్రయాణంలో ఆపరేషన్ సిందూర్ ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. పాకిస్తాన్‌కు చైనా సరఫరా చేసిన వాయు రక్షణ వ్యవస్థలను అధిగమించి, భారత వైమానిక దళం వాటిని జామ్ చేసి, కేవలం 23 నిమిషాల్లోనే ఈ మిషన్‌ను పూర్తి చేసి, భారతదేశ సాంకేతిక ఆధిక్యతను ప్రదర్శించి విజయం సాధించింది.

'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా భారత సైన్యం చేపట్టిన ప్రాథమిక చర్యల పర్యవసానంగా ఉలిక్కిపడ్డ పాకిస్తాన్, డ్రోన్లు క్షిపణులను ఉపయోగించి ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్,

**స్వదేశీకరణ ద్వారా స్వావలంబన సాధిస్తున్న రక్షణ రంగ వ్యవస్థ**

**₹38,424** కోట్లు- 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఎగుమతుల విలువ.


**₹50,000** కోట్లు -2029 నాటికి నిర్దేశించిన ఎగుమతుల లక్ష్యం.

**1,000** కోట్ల కన్నా తక్కువ -కేవలం పదేళ్ల క్రితం ఉన్న ఎగుమతుల విలువ.

2029 నాటికి **₹3** లక్షల కోట్ల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది.

**₹1.54** లక్షల కోట్లు 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్వదేశీ రక్షణ ఉత్పత్తి విలువ.

రాబోయే మూడేళ్లలో, ప్రైవేటు రంగంలో దేశీయ రక్షణ తయారీని **25%** నుండి కనీసం 50%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.




అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్‌లాయ్, భుజ్‌తో సహా పలు సైనిక లక్ష్యాలపై దాడికి ప్రయత్నించింది.
ఇంటిగ్రేటెడ్ కౌంటర్-యూఏఎస్ (మానవరహిత వైమానిక వ్యవస్థలు) గ్రిడ్ వాయు రక్షణ వ్యవస్థల ద్వారా వీటిని నిర్వీర్యం చేశారు. తదనంతరం, మే 8వ తేదీ ఉదయం ప్రతీకార చర్యగా, భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాలలో ఉన్న వాయు రక్షణ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. లాహోర్‌లోని ఒక వాయు రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. భారత్ చేపట్టిన దాడులను అత్యంత కచ్చితత్వంతో.. పాకిస్తాన్ కీలక వైమానిక స్థావరాలైన నూర్ ఖాన్, రహీం యార్ ఖాన్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. లోయిటరింగ్ మ్యూనిషన్స్(సూసైడ్ డ్రోన్లు)ను అత్యంత విధ్వంసకర రీతిలో ఉపయోగించారు. ప్రతి యూనిట్ స్వతంత్రంగా శత్రు రాడార్ వ్యవస్థలు, క్షిపణి వ్యవస్థలతో సహా కీలక లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేసింది.

## పహల్గామ్ దాడి నుండి ఆపరేషన్ సిందూర్ వరకు జరిగిన కథ...

ఏప్రిల్ 22న, పహల్గామ్‌పై ఉగ్రవాద దాడి జరిగింది. పాకిస్థాన్ మద్దతు కలిగిన ఉగ్రమూకలు ఒక గ్రామంలోకి చొరబడి, ప్రజలను వారి మతం అడిగి, వారిని హత్య చేశారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. మృతులలో 25 మంది భారతీయులు కాగా ఒక నేపాలీ పౌరుడు ఉన్నాడు. ఈ ఘటన జరిగిన తర్వాత, హోం మంత్రి అమిత్ షా శ్రీనగర్‌కు చేరుకుని, దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. అదే రాత్రి భద్రతా దళాలు, నిఘా సంస్థలతో సమావేశమై, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు దేశం విడిచి పారిపోకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన, ఏప్రిల్ 23, ఏప్రిల్ 30 తేదీలలో భద్రత మంత్రివర్గ సమావేశాలు జరిగాయి. ఏప్రిల్ 23న, సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, పాకిస్థాన్ పౌరుల సార్క్ వీసాలను రద్దు చేయడం వంటి తొలి నిర్ణయాలు తీసుకున్నారు. పాకిస్థాన్ హైకమిషన్‌లో పనిచేస్తున్న రక్షణ, సైనిక, నావికాదళ సలహాదారులను పర్సోనా నాన్ గ్రాటాగా ప్రకటించారు. మే 6-7 తేదీల రాత్రి, భారత సైన్యం ఉగ్రవాదులతో పాటు తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆపరేషన్ సింధూర్‌లో 125 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.భారత్ తన ఆత్మరక్షణ హక్కును ప్రకటిస్తూ, మే 7వ తేదీ రాత్రి 1:22 గంటలకు, పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలపై దాడి చేసినట్లు భారత




> ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదుల వెనుక ఉన్న సూత్రధారులను మట్టుబెట్టారు. అలాగే పహల్గామ్ దాడిలో ప్రమేయం ఉన్న ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా అంతమొందించారు.
>
> *అమిత్ షా, కేంద్ర హోం మంత్రి*

సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ (డీజీఎంఓ) పాకిస్తాన్ డీజీఎంఓకు తెలియజేశారు. తదనంతరం మే 8వ తేదీన, పాకిస్తాన్ భారత నివాస ప్రాంతాలు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు ప్రారంభించింది. ఈ దాడి ఫలితంగా ఒక గురుద్వారా దెబ్బతిన్నది. ఒక ఆలయం ధ్వంసం అయింది. పలువురు పౌరులు మరణించారు. ఆ తర్వాత, మరుసటి రోజే, భారత వైమానిక దళం పాకిస్తాన్‌కు ఘాటైన ప్రతీకారం బదులు ఇచ్చింది. దాని 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. భారతదేశం పాకిస్తాన్ వైమానిక స్థావరాలు, వాయు రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని, వారి దాడి సామర్థ్యాలను సమర్థవంతంగా దెబ్బతీసింది. దీని తర్వాత, పాకిస్తాన్‌కు ఆశ్రయం కోరడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. అందువల్ల, మే 10న, పాకిస్తాన్ డీజీఎంఓ భారత డీజీఎంఓకు ఫోన్ చేయగా, సాయంత్రం 5 గంటలకు భారతదేశం ఘర్షణను నిలిపివేసింది.

## ఆపరేషన్ మహాదేవ్

‘ఆపరేషన్ మహాదేవ్’ మే 22, 2025న ప్రారంభమైంది. ఆ రోజున, దచిగామ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారం ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ)కి అందింది. తీవ్రమైన చలిని, ఎత్తైన ప్రదేశాలలోని కఠిన పరిస్థితులను సైతం లెక్కచేయకుండా, ఐబీ అధికారులు, సైన్యం, సీఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది-ఉగ్రవాద సంకేతాలను పసిగట్టే ప్రయత్నంలో ఆ ప్రాంతమంతటా కాలినడకన గస్తీ నిర్వహించారు. జూలై 22న, సెన్సార్ల వినియోగించడం ద్వారా ఒక కీలక పురోగతి సాధించారు. దీనితో ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికి నిర్ధారణైంది. సీఆర్‌పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసు సిబ్బంది సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని దిగ్బంధించారు. తదనంతరం జరిగిన ఆపరేషన్‌లో, పహల్గామ్ దాడిలో అమాయక పౌరులను పొట్టనపెట్టుకున్న ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

## ‘ఆపరేషన్ సిందూర్’కు ఇస్రో సహకారం

మే 11న జరిగిన ఒక కార్యక్రమంలో, దేశ పౌరుల భద్రతను, రక్షణను నిర్ధారించే వ్యూహాత్మక ఉద్దేశంతో, కనీసం 10 ఉపగ్రహాలు నిరంతరం, అహోరాత్రులు సేవలు చేసినట్లు ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ పేర్కొన్నారు. ఉపగ్రహ, డ్రోన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, 7వేల కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న తీరప్రాంతాన్ని భారతదేశం ప్రస్తుతం పర్యవేక్షిస్తోంది.

## మిషన్ సుదర్శన్ చక్ర

భారత్ తనకున్న గొప్ప సాంస్కృతిక, పౌరాణిక వారసత్వం నుండి స్ఫూర్తి పొంది, దేశంపై జరిగే దాడులను, నిరోధక సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ‘మిషన్ సుదర్శన్ చక్ర’ను ప్రారంభించారు. భారతదేశంపై దాడి చేయడానికి శత్రువులు చేసే ఏ ప్రయత్నాన్నైనా తిప్పికొట్టగల ఒక శక్తివంతమైన ఆయుధ వ్యవస్థను సృష్టించేందుకు మిషన్ సుదర్శన్ చక్రను ప్రారంభించారు. వేగవంతమైన, కచ్చితమైన, శక్తివంతమైన రక్షణ కార్యకలాపాలను మెరుగుపరచడం, తద్వారా భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని బలోపేతం చేయడం ఈ చొరవ ముఖ్య ఉద్దేశ్యం. 2035 సంవత్సరం నాటికి, జాతీయ భద్రతా కవచాన్ని విస్తృతపరిచి, దేశంలోని అన్ని బహిరంగ ప్రదేశాల్లో భద్రత కల్పించనున్నారు.

నవ భారత్
మహిళా
సారథ్యం

ముఖపత్ర కథనం

## మహిళలకు 33 % రిజర్వేషన్

# విస్పష్ట ప్రకటన

## ప్రజాస్వామ్య నిబద్ధతకు ప్రతీక



## 'ఆమె' జన్మకు అంతరార్థం నిర్దిష్ట హద్దులకు లోబడటం కాదు సరికదా... వినూత్న భవితకు బాటలు వేయాలన్నదే- 'ఆమె'కు విధి నిర్దేశించిన కర్తవ్యం...

***నవ భారత్ అద్వితీయ ప్రస్థానానికి దిశను నిర్దేశిస్తున్నది ఈ సంకల్పమే! జనాభాలో సగభాగమైన మహిళా లోకం హక్కులకు సాధికారత దిశగా దశాబ్దాల నుంచీ దేశం నిర్విరామంగా కృషి చేస్తోంది. ప్రస్తుత 21వ శతాబ్ది మూడో దశాబ్దంలో సగం ముగిసిన తరుణంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే నేటి తక్షణావసరం. గడచిన 12 ఏళ్లుగా దేశానికి మార్గనిర్దేశం చేస్తున్న విధాన దృక్కోణం ఇప్పుడు మహిళల అభ్యున్నతి నుంచి నారీశక్తి సారథ్యంలో ప్రగతి వైపు మలుపు తిరిగింది. విద్య, ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సు, నాయకత్వ అవకాశాల కల్పన వంటి రంగాలన్నిటా మహిళా సాధికారత లక్ష్యంగా చేపట్టిన అనేక కార్యక్రమాలు ఈ ప్రయాణంలో కీలక మైలురాళ్లుగా నిలిచాయి. ఈ పురోగమన పథంలో భాగంగా ఏప్రిల్ 16 నుంచి 18 వరకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించింది. ఈ పావన ప్రజాస్వామ్య ఆలయం నుంచి నారీశక్తి సారథ్యాన ప్రగతి యాత్రపై నిబద్ధతను దేశం పునరుద్ఘాటించాలని ఈ సందర్భంగా చట్టసభ ప్రకటించింది. నవ భారత్ నేడొక నవోదయం వైపు మళ్లింది. ప్రతి మహిళ తన సంకల్పం, సాహసం, సృజనాత్మక సామర్థ్యంతో కలలను సాకారం చేసుకుంటూ దేశ ఉజ్వల భవిష్యత్తుకూ భరోసా ఇస్తుంది .***

**"నారీ...నీవు నారాయణివి; సకల శక్తులు వసించే దైవ స్వరూపానివి.. ఈ దేశ సర్వశక్తి రూపిణివి"** అన్నది భారతీయ సంస్కృతిలో మహిళా శక్తిని, దివ్య భావనను ప్రతిబింబించే ప్రాచీన గ్రంథవాచ్యం. దీనికి అనుగుణంగా దేశానికి దిశానిర్దేశం చేసే నారీశక్తి స్ఫూర్తితో భారత చరిత్రలో నూతనాధ్యాయానికి శ్రీకారం చుట్టాలని నవ భారత్ సంకల్పించింది. వికసిత భారత్ స్వప్నాన్ని సాకారం చేసే మంత్రం.. ఇప్పుడు మహిళా సారథ్యంలో విజయగీతమై ప్రతిధ్వనించేందుకు సిద్ధమైంది. ఇది కేవలం ఒక భావనకు పరిమితం కాదు... ఒక వినూత్న రూపాంతరీకరణకు సాక్ష్యమిచ్చే అపురూప ఘట్టం. మహిళలు భాగస్వామ్య పాత్రను అధిగమించి మార్పు వైతాళికులుగా నిలుస్తూ దేశ గమ్యాన్ని, గమనాన్ని శాసించే నవ శకమిది. అయితే, 2026 ఏప్రిల్ 16 నుంచి 18 వరకూ సాగిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అపార జాతీయ ప్రాధాన్యంగల ఈ పరిణామాత్మక నిర్ణయాన్ని దురదృష్టవశాత్తూ పక్షపాత రాజకీయ క్రీనీడ కమ్ముకుంది. కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను గణాంకాలు, రాజకీయ కుతంత్రాలు కుప్పకూల్చాయి. పర్యవసానంగా మహిళా హక్కుల కోసం సంఘర్షణ... మూడు దశాబ్దాలుగా సాగుతున్న సమరం నిర్దేశిత గమ్యానికి ఆమడ దూరంలో అణగారిపోయింది. ఈ నిర్ణయం కేవలం విధానపరమైన సవరణ లేదా జనాభాలో సగభాగమైన మహిళల హక్కుల దఖలుకు పరిమితమైనది కాదు. సామాజిక చైతన్యంలో నవ వసంతానికి నాంది పలకాల్సిన కీలక ఘట్టమిది. అయితే, ఈ రాజకీయ దృఢ సంకల్పం కాస్తా అవకాశవాద రాజకీయం కుతంత్రంతో చరిత్ర సృష్టికి అడుగు దూరంలో ఆవిరైపోయింది. దీంతో 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి లోక్ సభ, రాష్ట్ర శాసనసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వ కృత నిశ్చయం వీగిపోయింది. రాజ్యాంగబద్ధంగా దీనికి అవసరమైన మూడింట రెండు వంతుల ఆధిక్యం... అంటే- పార్లమెంటు సభ్యుల కనీస మద్దతును కూడగట్టడంలో విఫలమైంది. అయితే, అత్యున్నత ప్రజాస్వామ్య ఆలయం సాక్షిగా కేంద్ర ప్రభుత్వం ఒక వాస్తవాన్ని నిర్ద్వంద్వంగా ప్రకటించింది. సంఖ్యాబలం అనుకూలం కానప్పటికీ మహిళా రిజర్వేషన్ల అమలు నిర్ణయంపై 'నవ భారత్' సాంస్కృతిక నిబద్ధత కొనసాగుతుందని పేర్కొంది. ఈ లక్ష్య సాధనకు అంకితభావంతో కృషి చేస్తామని వాగ్దానం చేసింది.

మహిళలకు లోక్ సభ, రాష్ట్ర శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పనపై ప్రతిపాదిత రాజ్యాంగ సవరణ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించి ఉంటే- ఇది 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి అమలులోకి వచ్చేది. తద్వారా 'వికసిత భారత్' ప్రస్థానానికి ఈ చారిత్రక శాసనపరమైన నిర్ణయం సరికొత్త బాటలు పరిచేది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి, 'నారీ శక్తి వందన్ అధినియం-2023'కు సవరణ ప్రతిపాదిస్తూ లోక్ సభలో బిల్లును ప్రవేశపెట్టింది ఈ లక్ష్యంతోనే. హక్కుల కోసం దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న మహిళలను వంటింటికే పరిమితం చేయకుండా దేశ విధాన నిర్ణయాల్లో సముచిత భాగస్వామ్యం కల్పించడమే దీని ప్రధానోద్దేశం.

'నవ భారత్'లో పార్లమెంటు 'నవ్య సౌధం' 2023 సెప్టెంబరు 20, 21 తేదీల్లో ఈ బిల్లుకు ఆమోదముద్ర వేయడం ద్వారా చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. రాజకీయం, అధికార వాంఛ పరమావధిగాగల ధోరణిని అధిగమిస్తూ దశాబ్దాలుగా స్తంభించిన లేదా చర్చల గడప దాటని ఈ బిల్లు- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో ఎట్టకేలకు వాస్తవ రూపందాల్చింది. ఈ చారిత్రక ఘట్టం దిశగా ఏకాభిప్రాయం సాధన కోసం పార్లమెంటు కొత్త భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రత్యేక సమావేశాలను కూడా ఏర్పాటు చేశారు. అయితే, 2023లోనే చట్టంగా మారిన ఈ రిజర్వేషన్ను 2029 లోక్ సభ ఎన్నికల నుంచి క్షేత్రస్థాయిలో అమలు చేయడం కోసం సవరణ అనివార్యమైంది. అలాకాకుండా 2026 జనగణన, తదనంతర

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ పూర్తయ్యేదాకా వేచి చూడాల్సి వస్తే, చట్టం సిద్ధంగా ఉన్నా 2029 ఎన్నికల్లో మహిళలకు ఈ హక్కు దక్కే అవకాశం ఉండదు. అందుకే, పార్లమెంటును మూడు రోజులపాటు ప్రభుత్వం ప్రత్యేకంగా



# వికసిత భారత్ నిర్మాణం 'నారీశక్తి సారథ్యం'

*భారత మహిళలు నేడు ప్రతి రంగంలోనూ రాణిస్తూ తమదైన ముద్ర వేస్తున్నారు. ఈ రూపాంతరీకరణ మహిళా సాధికారతకు మాత్రమే పరిమితం కాదు. ఇది సమాజ ఆలోచన ధోరణిని, సామర్థ్యాన్ని కూడా పునర్నిర్మిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యాన మహిళా సాధికారత దిశగా భారత్ విప్లవాత్మక పరిణామాన్ని చవిచూస్తోంది. వికసిత భారతం రూపకల్పనలో 'నారీ శక్తి' క్రియాశీల పాత్రను ప్రస్ఫుటం చేసే కీలక పథకాలు, కార్యక్రమాలను ఈ సందర్భంగా పరిశీలించవచ్చు.*

## హక్కులు, చట్టబద్ధ రక్షణ

*మహిళలకు హక్కులు, భద్రత సహా అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం అనేక చారిత్రక చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో 'నారీశక్తి వందన్ అధినియమ్' లోక్సభ, రాష్ట్ర శాసనసభలలో వారికి హక్కులు దఖలు పరచగా, మరోవైపు 'నారీశక్తి' ఇప్పటికే పంచాయతీలను బలోపేతం చేస్తోంది.*

- మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ను 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి అమలులోకి తేవడం లక్ష్యంగా ప్రభుత్వం కింది 3 బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టింది:
- రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు-2026.
- కేంద్రపాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు-2026.
- నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లు-2026.



*చట్టసభల్లో స్థానాల సంఖ్య 1971–72 నుంచి స్తంభించిపోయింది. దీంతో ఇప్పుడు 20 లక్షలకుపైగా ఓటర్లు గల నియోజకవర్గాల సంఖ్య 127 కాగా, "ఒక ఓటరు, ఒక ఓటు, ఒకే విలువ" సూత్రం పూర్తిగా ఉల్లంఘనకు గురవుతోంది.*

సమావేశపరిచింది. తద్వారా 'నారీశక్తి'కి న్యాయమైన హక్కుల కల్పనలో తన దృఢ సంకల్పాన్ని, చారిత్రక చొరవను దేశ పౌరుల ముందు ప్రస్ఫుటం చేసింది.

**మహిళా సారథ్యం ప్రతీకాత్మకం కాదు... సంపూర్ణ ప్రాతినిధ్యం**

'నారీశక్తి వందన్ అధినియమ్'కు రాజ్యాంగ సవరణ నేపథ్యంలో లోక్ సభ సీట్ల సంఖ్యను 545 నుంచి 850కి పెంచాలనే ప్రతిపాదన వచ్చింది. అయితే, ఇది రాజ్యాంగాన్ని సవరించే బిల్లు కాబట్టి, పార్లమెంటులో సాధారణ ఆధిక్యం దీని ఆమోదానికి సరిపోదు... అంటే– మూడింట రెండు వంతుల ఆధిక్యం తప్పనిసరి. ఈ నేపథ్యంలో 2029 నుంచి మహిళా రిజర్వేషన్ల అమలుకు వీలు కల్పించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై లోక్ సభలో ఓటింగ్ సందర్భంగా 298 అనుకూల, 230 వ్యతిరేక ఓట్లు వచ్చాయి. అంటే– రాజ్యాంగ నిబంధనల నిర్దేశం మేరకు మూడింట రెండు వంతుల అధిక్యం లభించని కారణంగా బిల్లు ఆమోదం పొందలేదు. దీనివల్ల తమ హక్కుల రక్షణ కోసం 'నారీశక్తి' ఇప్పుడు మళ్లీ పోరాటానికి దిగాల్సినపరిస్థితి ఏర్పడింది. మునుపటిలా కాకుండా రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం ఇకపై ప్రతీకాత్మకం కాదని,

## ‘నారీ శక్తి వందన్ అధినియమ్’

**33%** స్థానాలు 2029 సార్వత్రిక ఎన్నికల నాటి నుంచి లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు కేటాయింపు.

| | |
|---|---|
| కొత్త నిబంధనల ప్రకారం... లోక్‌సభలో మొత్తం స్థానాల సంఖ్య **850** కి చేరుతుంది. | ఈ స్థానాల్లో 815 మంది ఎంపీలు రాష్ట్రాల నుంచి **35** మంది ఎంపీలు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తారు. |



- మహిళలకు 33 % పోగా, మిగిలినవన్నీ ఎలాంటి రిజర్వేషన్ లేని సార్వత్రిక స్థానాలుగా ఉంటాయి. వీటిలో పురుష-మహిళా అభ్యర్థులెవరైనా పోటీచేసే వీలుంటుంది.
- పెరిగిన స్థానాలలో దామాషా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, తెగల రిజర్వేషన్‌ను కూడా సర్దుబాటు చేయడంతో వీటి సంఖ్య 131 నుంచి 205కు పెరుగుతుంది.
- అన్ని రాష్ట్రాల్లో 50 % పెంపు ప్రాతిపదికగా స్థానాల ఏకరీతి పంపిణీ విధానాన్ని అనుసరించారు.
- జనాభా ఆధారంగా ఏ రాష్ట్రంలోనూ స్థానాలు నష్టపోకుండా అదనపు స్థానాల కేటాయింపు నిమిత్తం కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు.
- మహిళల రిజర్వేషన్ అమలయ్యే తేదీ నుంచి 15 ఏళ్లపాటు కొనసాగుతుంది. పార్లమెంటు సముచితమని భావిస్తే ఈ వ్యవధిని పొడిగించవచ్చు. ఇక లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు 2023 సెప్టెంబరు 21, 22 తేదీల్లో ఆమోదం పొందింది. రాష్ట్రపతి సమ్మతితో ఇది సెప్టెంబరు 29న చట్టంగా రూపుదాల్చింది.
- ఈ మేరకు 2023 సెప్టెంబరులో రూపొందిన చట్టంపై కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 16న అధికారికంగా ప్రకటన చేసింది.

## నిర్ణయాత్మకతలో సాధికార భాగస్వామ్యం

**1.45** మిలియన్ల మహిళా ప్రతినిధులు పంచాయతీ రాజ్ సంస్థలలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

- మొత్తం ప్రతినిధులలో ఇది సుమారు 46 శాతం కాగా, ప్రపంచ స్థాయిలో ఇదొక విశిష్ట ఉదాహరణ.
- నిర్ణయాత్మకతలో మహిళల బలమైన భాగస్వామ్యంతోపాటు సాధికార ప్రజాస్వామ్యానికి ఇది నిదర్శనం. నేటి భారత్లో మహిళలు ఇకపై లబ్ధిదారులు మాత్రమే కాదు.. విధాన రూపకల్పనలోనూ చురుకైన భాగస్వాములుగా ఉంటారు.



### రాజకీయాల్లో భాగస్వామ్యంపై మహిళల్లో ఇనుమడిస్తున్న ఉత్సాహం

- 1వ లోక్‌సభ: మహిళా సభ్యులు 22 మంది
- 6వ లోక్‌సభ: మహిళా సభ్యులు 19 మంది
- 8వ లోక్‌సభ: మహిళా సభ్యులు 44 మంది
- 14వ లోక్‌సభ: మహిళా సభ్యులు 51 మంది
- 17వ లోక్‌సభ: మహిళా సభ్యులు 78 మంది
- 18వ లోక్‌సభ: మహిళా సభ్యులు 75 మంది

> **నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కమిషన్ చట్టంలో మేమెలాంటి మార్పులూ చేయలేదు. ఉన్న చట్టాన్నే తూచా తప్పకుండా అక్షరాక్షరం పునరావృతం చేశాం. మునుపటి పాలకులు ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని ఏదైనా అవకతవకలకు పాల్పడ్డారా లేదా అనే దానిపై నేనేమీ వ్యాఖ్యానించలేను. అయితే, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం అలాంటి ప్రయత్నాలేవీ చేయలేదు.”**
>
> *అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

జనాభాలో సగభాగమైన మహిళలకు దక్కాల్సిన న్యాయమైన ప్రాతినిధ్యాన్ని వారికి దఖలు పరచడానికి ప్రభుత్వం దృఢ సంకల్పం పూనిందని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్టుదలే చట్టసభల్లో మహిళలకు కోటాపై దశాబ్దాల కలను నిజం చేసింది. కాబట్టే, రాజకీయ ఏకాభిప్రాయం సాకుతో తరచూ స్తంభిస్తూ, ఏళ్ల తరబడి మూలనపడిన ఈ బిల్లు ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం, తిరుగులేని సంకల్పం, చిత్తశుద్ధి ఫలితంగా 2023 సెప్టెంబరులో పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఏకగ్రీవ ఆమోదంతో చట్టంగా రూపొందింది. తద్వారా లోక్ సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు మార్గం సుగమమైంది. అయితే, సాంకేతిక అవరోధాల వల్ల ఈ చట్టం క్షేత్రస్థాయి అమలు ఆలస్యమైంది. దీంతో చట్టాన్ని సవరించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఏప్రిల్ 16–18 తేదీల్లో

# మూడు దశాబ్దాల ప్రయాణం

## సత్వర అమలుపై సర్కారు నిబద్ధత



- దేశంలో మహిళల స్థితిగతుల పరిశీలనకు 1975లో ఏర్పాటైన కమిటీ చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం క్షీణించడాన్ని గుర్తించి, వ్యాఖ్యానించింది.
- అన్ని పాలక సంస్థలలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని 1981నాటి జాతీయ దృక్పథ ప్రణాళిక కూడా సిఫారసు చేసింది.
- మరోవైపు 73, 74 రాజ్యాంగ సవరణలు ఆమోదం పొందినా, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ దిశగా కృషి ముందుకు సాగలేదు.
- మహిళా రిజర్వేషన్ కోసం తొలిసారి 81వ రాజ్యాంగ సవరణ బిల్లును హెచ్.డి.దేవెగౌడ ప్రభుత్వం 1996 సెప్టెంబరు 12న పార్లమెంటులో ప్రవేశపెట్టింది. అటుపైన దీన్ని సంయుక్త సభా సంఘం పరిశీలనకు పంపగా, ఆ నివేదిక వచ్చేసరికే 11వ లోక్‌సభ రద్దవడంతో బిల్లుకు కాలం చెల్లింది.
- రెండోసారి 1998 డిసెంబరు 14న అటల్ బిహారీ వాజ్‌పేయ్ నేతృత్వంలోని ప్రభుత్వం 84వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. అయితే, ఆ లోగా 12వ లోక్‌సభ రద్దుతో ఇదీ విఫలమైంది.
- మూడోసారి మళ్లీ అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వమే 85వ రాజ్యాంగ సవరణ బిల్లుగా దీన్ని 1999 డిసెంబరు 23న ప్రవేశపెట్టింది. అయితే, పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేక ముందడుగు పడలేదు.
- ఇక నాలుగో ప్రయత్నంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం 108వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద 2008 మే 6న రాజ్యసభలో ప్రవేశపెట్టగా, స్థాయీ సంఘానికి పంపాల్సి వచ్చింది. అనంతరం కమిటీ నివేదిక ఇచ్చాక 2010 మార్చి 9న రాజ్యసభలో తీవ్ర గందరగోళం మధ్య బిల్లు ఆమోదం పొందగా, లోక్‌సభకు పంపారు. కానీ, 2014 మే 18న లోక్‌సభ రద్దవడంతో బిల్లుకు కాలం చెల్లింది.
- సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 2023 సెప్టెంబరు 18న కేంద్ర మంత్రిమండలి 'నారీ శక్తి వందన్ అధినియమ్-2023' (మహిళా రిజర్వేషన్ల బిల్లు)ను ఆమోదించింది.
- అటుపైన 2023 సెప్టెంబరు 19న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 128వ రాజ్యాంగ సవరణ బిల్లుగా దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టగా, సమ్మతి తెలుపుతూ 454 ఓట్లు రాగా కేవలం రెండు ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి.
- అనంతరం 2023 సెప్టెంబరు 20న ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. ఎలాంటి వ్యతిరేకత లేకుండా 214 ఓట్లతో ఆమోదం పొందింది.
- ఆ తర్వాత 2023 సెప్టెంబరు 28న నారీశక్తి వందన అధినియమ్-2023 బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయడంతో... అది చట్టంగా రూపొందింది.
- ఇక 2026 ఏప్రిల్ 16 నుంచి 18వ తేదీ వరకూ నిర్వహించిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 'డీలిమిటేషన్ బిల్లు' (131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026), కేంద్రపాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు-2026లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధంగా నిబద్ధతను ప్రదర్శించినా, రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మూడింట రెండు వంతుల ఆధిక్యానికి అవసరమైన ఓట్లు లభించలేదు. ఫలితంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల లక్ష్యసాధన వేగం మందగించింది.

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, 2023 సెప్టెంబరు నాటి ఆమోదిత చట్టానికి తగిన సవరణలను చేరుస్తూ ప్రతిపాదించింది.

### సంకల్ప నిబద్ధతను ప్రతిబింబించిన ప్రత్యేక సమావేశం

ఈ ప్రత్యేక సమావేశం చరిత్ర సృష్టించడంలో సఫలం కాలేకపోయినా, నారీశక్తికి సాధికారత కల్పన లక్ష్యం వైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని, నిబద్ధతను శక్తిమంతంగా ముందుకు తెచ్చింది. దీని ప్రకారం 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ను సమర్థంగా అమలు చేయాలంటే నారీశక్తి వందన్ అధినియమ్ సవరణ ఒక ముందస్తు అవసరం. ఇదే నిబద్ధత స్ఫూర్తిగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీన్ని ఓ రాజకీయ ఎత్తుగడ రూపంలో కాకుండా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయంగా చట్టసభ ముందుంచారు. దేశంలో లోతుగా పాదుకున్న సాంస్కృతిక స్ఫూర్తితోపాటు భారత నారీశక్తికి దక్కాల్సిన న్యాయమైన హక్కును ఇది ప్రతిబింబిస్తుంది. కానీ, మహిళా రిజర్వేషన్లను 2029 ఎన్నికల్లో అమలు చేయడానికి ఉద్దేశించిన దీన్ని దశాబ్దాలుగా అడ్డుపడుతున్న "అయితే.. కానీ.. ఆక్షేపణ" చక్రం మరోసారి మోకాలడ్డింది. ఈ




*పూరీ బీచ్‌లో ప్రసిద్ధ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ ఆకర్షణీయ సైకత శిల్పాన్ని రూపొందించి నారీ శక్తి వందన్ స్ఫూర్తికి అంకితం చేశారు*

ప్రత్యేక సమావేశాలను ప్రకటించిన నాటినుంచీ మహిళా రిజర్వేషన్ల చట్టానికి ఆమోదంలో ఒక్క రోజు కూడా వృథా కారాదని ప్రధానమంత్రి దేశానికి పదేపదే చెబుతూనే వచ్చారు.

లోగడ 2023 సెప్టెంబరు తరహాలోనే మహిళా రిజర్వేషన్లపై ప్రజాస్వామ్య నిబద్ధతకు మద్దతు ధ్వనులతో 'ప్రజాస్వామ్య ఆలయం' మరోసారి మారుమోగుతుందని కేంద్ర ప్రభుత్వం ఆశాభావంతో కదిలింది. కానీ, ఏకాభిప్రాయం సాధ్యం కాలేదు... ప్రతిపక్షం మద్దతు లేనందున రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి తగిన సంఖ్యాబలాన్ని కూడగట్టడంలో ప్రభుత్వం విఫలమైంది.

ప్రధానమంత్రి మోదీ నిబద్ధత పార్లమెంటులో సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికే పరిమితం కాలేదు. ఈ ప్రత్యేక చర్చలో పాల్గొని సవరణకు మద్దతిస్తే, ఆ ఘనత పూర్తిగా ప్రతిపక్షానికే దక్కుతుందని ఆయన ఏకపక్షంగా ప్రకటించారు. తదనుగుణంగా లోక్ సభలో చర్చకు కేటాయించిన సమయాన్ని పొడిగించడంతో తొలిరోజు చర్చ మరునాటి తెల్లవారుజాము ఒంటిగంట దాకా కొనసాగింది. సవరణ సంబంధిత అపోహల తొలగింపు సహా హేతుబద్ధ సమాధానాలిస్తూ ప్రభుత్వం ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించింది. వ్యతిరేక స్వరాలను, అసమ్మతిని ఉపశమింపజేయడానికి అవసరమైన సమాచారమంతా అందుబాటులో ఉంచింది. మహిళా రిజర్వేషన్ల అంశం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రాజకీయ చర్చనీయాంశంగా ఉందని, జనాభాలో సగమైన మహిళలకు ఇప్పుడు న్యాయమైన ప్రాతినిధ్యం లభించే సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి మోదీ స్పష్టం చేశారు.

అంతేకాకుండా, అన్ని పార్టీలూ సునిశితంగా చర్చించి, అత్యంత అవగాహనతో సవరణకు ఆమోదం ప్రకటిస్తూ ఓటు వేయాలని ఆయన స్వయంగా కోరారు. నారీశక్తి మనోభావాలను దెబ్బతీసే ఆలోచన వద్దని దేశంలోని మహిళల తరపున ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మహిళలు పార్లమెంట్ వైపు, దాని లక్ష్యాల దిశగా, సానుకూల నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా తల్లులు, అక్కచెల్లెళ్లు, కుమార్తెలు, భార్యల రూపంలో తమ ఇళ్లలోగల మహిళలను దృష్టిలో ఉంచుకుని అంతరాత్మ ప్రబోధంతో వ్యవహరించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. దేశంలోని మహిళల సేవకు, వారిని గౌరవించడానికి లభించిన మహత్తర అవకాశంగా ఈ సవరణను పరిగణించాలని వినయపూర్వక విజ్ఞప్తి చేశారు.

**"పార్లమెంట్ సభ్యులందరికీ నేను చెప్పేదొకటే... దేశంలోని తల్లులు, అక్కచెల్లెళ్లు, కుమార్తెలు, భార్యల రూపంలో మీ ఇళ్లలోగల మహిళలను దృష్టిలో ఉంచుకుని అంతరాత్మ ప్రబోధంతో వ్యవహరించండి..."**

**"నారీశక్తి సేవకు, వారిని గౌరవించడానికి దక్కిన అద్భుత అవకాశంగా దీన్ని పరిగణించండి. వారికి దక్కే కొత్త అవకాశాలను దూరం చేయకండి."**

**"ఈ సవరణ ఏకగ్రీవ ఆమోదం పొందితే, మన 'నారీశక్తి' ఎంతో శక్తిమంతమై, ప్రజాస్వామ్యం మరింత బలోపేతం కాగలదు."**

**"రండి... ఇవాళ మనమంతా ఏకమై చరిత్ర సృష్టిద్దాం. దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు వారి న్యాయమైన హక్కులను దఖలు పరుద్దాం."**

మహిళలకు న్యాయమైన వాటా దక్కేలా చూడాలన్న వినతి సహా ఈ నిర్ణయాన్ని రాజకీయ దృష్టితో కాకుండా జాతీయ ప్రయోజనాల రీత్యా బేరీజు వేయాలని కోరారు. ఈ మేరకు "దేశ జనాభాలో సగంగా ఉన్న మహిళలను జాతి పురోగమనంలో చురుకైన భాగస్వాములను చేసే అవకాశం లభించడం మనందరి అదృష్టం. విధానాల రూపకల్పనలో మహిళలు అంతర్భాగం కావడం నేటి ఆవశ్యకత. గడచిన 25-30 ఏళ్లలో లక్షలాది మహిళలు క్షేత్రస్థాయిలో సారథులుగా, అభిప్రాయ రూపకర్తలుగా ఎదిగారు. కాబట్టి, ఇవాళ వారిని వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం

# పుట్టుక నుంచి ప్రతి సందర్భంలోనూ

## జీవితంలోని ప్రతి దశకూ ప్రభుత్వ పథకం



**బేటీ బచావో, బేటీ పఢావో**
*ఆడ శిశువుల భ్రూణ హత్యల నివారణ దిశగా భరోసా*

**మాతృవందన యోజన**
*తద్వారా ప్రతి తల్లికీ సరైన పోషణ*

**సుకన్య సమృద్ధి యోజన**
*ఆడపిల్లకు చదువులో ఎలాంటి ఆటంకాలు రాకుండా ధీమా .*

**మిషన్ ఇంద్రధనుష్**
*ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కోసం సకాలంలో టీకాలు.*

**స్వచ్ఛ భారత్ మిషన్**
*పాఠశాలల్లో ఆడపిల్లలకు మరుగుదొడ్డి సమస్య పరిష్కారం.*

**శానిటరీ ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం**
*రుతుస్రావ సమయంలో అసౌకర్యం నుంచి ఉపశమనానికి హామీ*

**ఖేలో ఇండియా**
*క్రీడలలో రాణించేందుకు అవకాశాలు.. ఏటా ₹1 లక్ష వరకూ ఆర్థిక సహాయం.*

**నైపుణ్య భారత్**
*నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం... వృత్తి శిక్షణ ద్వారా "లక్షాధికారి దీదీ"లుగా "డ్రోన్ దీదీ"ల పురోగమనం*

**ఉజ్వల యోజన**
*వంటింటి పొగనుంచి విముక్తి... ప్రతి ఇంటికీ ఉచిత వంటగ్యాస్ కనెక్షన్.*

**జల్ జీవన్ మిషన్**
*మైళ్ల దూరం వెళ్లి నీళ్లు మోసుకొచ్చే భారం నుంచి ఉపశమనం.*

**ఉచిత రేషన్ పథకం**
*చౌకధరల దుకాణాల్లో ఆహార ధాన్యాల కోసం అవస్థలకు స్వస్తి*

**ఆయుష్మాన్ యోజన**
*₹5 లక్షల వరకు ఉచిత చికిత్స... కుటుంబ ఆరోగ్య సంరక్షణ కోసం విపరీత వ్యయంపై ఆందోళన నుంచి ఉపశమనం.*

**జనౌషధి కేంద్రాలు**
*దాదాపు 80 శాతం తగ్గింపు ధరతో మందులు లభ్యం.*

**ప్రసూతి సెలవు: 26 వారాలు**
*ఉద్యోగ భద్రతకు భరోసా... సంపన్న దేశాలలోనూ మహిళలకు ఈ సదుపాయం లేదు.*

**సైనిక పాఠశాలలు.. ఎన్‌డిఏ:**
*సాయుధ దళాలలో చేరదలచే యువతులకు తెరచుకున్న సైనిక పాఠశాలల ద్వారాలు.*



చెల్లించక తప్పదు. దేశ మహిళలకు రిజర్వేషన్ జాతీయ ప్రయోజనాలు ప్రాతిపదికగా తీసుకున్న నిర్ణయం. దీనిద్వారా మన ఉద్దేశాలేమిటో, చిత్తశుద్ధి ఎలాంటిదో మాతృమూర్తులు, అక్కచెల్లెళ్లు, కుమార్తెలు తప్పక గుర్తిస్తారు. అందుకే, ఈ అంశాన్ని రాజకీయంగా బేరీజు వేయకండి... దేశ నారీశక్తికి మనమేదో 'ఇస్తున్నాం' అనే భ్రమలు వీడాలి... ఇది వారి స్వాభావిక హక్కు. వారికేదో ఇచ్చామన్న కీర్తి పొందడం కాకుండా మరింత సాధికారత కల్పించడమే మన లక్ష్యం" అని స్పష్టం చేశారు." దేశంలో 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏర్పడే లోక్ సభలో కనీసం 33 శాతం మహిళా సభ్యులు ఉండాలన్నది కేంద్ర ప్రభుత్వ దృక్కోణం. కాబట్టే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇలా వ్యాఖ్యానించారు. "ఇది నా జీవితంలోనే అత్యంత చారిత్రక సందర్భాల్లో ఒకటి... 2029 లోక్ సభ ఎన్నికలతోపాటు భవిష్యత్తులో రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలోనూ మహిళా రిజర్వేషన్ చట్ట నిబంధనలు అమలయ్యేలా చూడటమే ఇప్పుడు మన కర్తవ్యం." ఈ బిల్లు ఇంకా చట్ట రూపం దాల్చనప్పటికీ, ప్రభుత్వ నిబద్ధతలో ఎలాంటి సందిగ్ధానికీ తావులేదు. ఎందుకంటే– భారత్ 'అమృత కాలం' దిశగా సాగుతున్న నేపథ్యంలో విధాన రూపకల్పన, నిజాయితీ, నిర్ణయాత్మకత, నాయకత్వాలకు మహిళలు ప్రతీకలుగా నిలిచారు. 'వికసిత భారత్' సంకల్ప సాకారం దిశగా మహిళలు సాధికారత, సామర్థ్యాలతో దేశాన్ని గమ్యం వైపు నడిపించే మార్గదర్శకులు కాగలరని కేంద్ర ప్రభుత్వం ప్రగాఢంగా విశ్వసిస్తోంది.

### మహిళా రిజర్వేషన్.... ఈ ప్రస్థానం కొనసాగుతుంది

బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ ఒకనాడు– "ఏ దేశంలోనైనా మహిళలు పురోగమిస్తేనే ఆ సమాజం, దేశం వాస్తవికంగా ప్రగతి సాధిస్తున్నాయని నేను విశ్వసిస్తాను" అని

## మహిళా లోకం ముందడుగు

- భరతమాత పుత్రికలు ఫైటర్ పైలట్లుగా ఆకాశపుటంచులను అందుకుంటున్నారు.
- ప్రపంచంలోని ఏ దేశంతో పోల్చినా భారత్లోనే మహిళా పైలట్ల సంఖ్య అధికం.
- దేశంలో 2014 గణాంకాలతో పోలిస్తే పీహెచ్డీ కోర్సులలో చేరే మహిళల సంఖ్య దాదాపు రెట్టింపైంది.
- గణితం, సైన్స్... ముఖ్యంగా 'స్టెమ్' కోర్సులలో మహిళల భాగస్వామ్యం 43 శాతానికి చేరింది.
- దేశంలోని 21 రాష్ట్రాల పంచాయతీలలో మహిళల భాగస్వామ్యం దాదాపు 50 శాతానికి పెరిగింది.



వ్యాఖ్యానించారు. ఈ దార్శనికతకు ఓ నిర్దిష్ట రూపమిస్తూ- కేంద్ర ప్రభుత్వం 2023లోనే ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం, లోక్ సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాజ్యాంగ సవరణ ద్వారా నిబంధనలను రూపొందించింది. షెడ్యూల్డ్ కులాలు, తెగలవారికి రిజర్వేషన్ ఇప్పటికే ఉన్నా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ను ఈ చట్టంలోనే ఇమడ్చాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2023 నాటి ఈ చట్టాన్ని 2026 ఏప్రిల్ 16న అధికారికంగా ప్రకటించారు. అంటే- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలైనా, అది వాస్తవ రూపం దాల్చడంలో ప్రక్రియ పరంగా జాప్యం తప్పదు.

పూర్వపరాలను పరిశీలిస్తే- మహిళా రిజర్వేషన్ బిల్లును వాస్తవానికి 1996లో నాటి ప్రధానమంత్రి హెచ్.డి.దేవెగౌడ ప్రభుత్వం 11వ లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత, 1998

> **భారతీయ మహిళలు, మన నారీశక్తి.. తమ కృషి, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో నూతన శిఖరాలను అధిరోహిస్తున్నారు. ఈ తరుణంలో మనమంతా ఏకమై నారీశక్తికి నవ్యోత్తేజమిచ్చి అన్ని అవకాశాలనూ వారికి అందుబాటులో ఉంచాలి. దేశంలోని మాతృమూర్తులు, సోదరీమణులు, కుమార్తెలకు ఇదే నా హామీ.. దేశం వారి ఆకాంక్షలను అర్థం చేసుకుంది.. వారి కలల సాకారం దిశగా చేపట్టాల్సిన అన్నిరకాల చర్యలూ తీసుకుంటోంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

డిసెంబరులో అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలోని ప్రభుత్వం 12వ లోక్ సభలో దీన్ని మళ్లీ ప్రవేశపెట్టింది. అనంతరం, మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో దీన్ని లోక్ సభలో ప్రవేశపెట్టడానికి బదులుగా, 2008 మే నెలలో రాజ్యసభ ముందుంచారు. అప్పుడు దీన్ని పార్లమెంటరీ స్థాయీ సంఘం పరిశీలనకు పంపాల్సి వచ్చింది. అది నివేదిక సమర్పించాక 2010 మార్చి 9న రాజ్యసభ బిల్లును ఆమోదించి లోక్ సభకు పంపింది. అయితే, అప్పటికే 15వ లోక్ సభ రద్దు కావడంతో బిల్లుకు కాలం చెల్లింది. ఇక ప్రస్తుత 17వ లోక్ సభ సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 'నారీ శక్తి వందన్ అధినియమ్' పేరిట కొత్త రూపంలో సభ ముందు పెట్టింది. దీన్ని పార్లమెంటు ఉభయ సభలు దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించాయి. అటుపైన 2023 సెప్టెంబరులోనే ఇది చట్టంగా రూపొందడంతో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం చేరువైంది. అంతేగాక ప్రస్తుతం పంచాయతీ రాజ్ సంస్థలలో 14.5 లక్షల మంది మహిళా ప్రజా ప్రతినిధులు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. దేశంలోని మొత్తం ప్రజా ప్రతినిధుల సంఖ్యలో ఇది సుమారు 46 శాతం. మహిళల నిర్ణయాత్మకతకు, బలమైన భాగస్వామ్యానికి, వాస్తవ సాధికారతగల ప్రజాస్వామ్యానికి ఇదొక ఉజ్వల ఉదాహరణ.

### ప్రభుత్వ పథకాలతో మహిళలకు జీవన సౌలభ్యం

మహిళా సాధికారత ఇకపై సామాజిక న్యాయానికి పరిమితమైన అంశం కాదని, అవగాహన సహిత సామాజిక ధోరణిని ప్రోత్సహించడంతోపాటు ఆర్థికాభివృద్ధి దిశగా దీనికి అత్యంత ప్రాధాన్యం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం విశ్వసిస్తోంది. అందువల్లనే- మహిళలు నేడు విద్య, పరిపాలన, న్యాయవ్యవస్థ, సాయుధ దళాలు, వైద్యం, శాస్త్ర-సాంకేతిక, కళా, వ్యవస్థాపన సహా ప్రతి రంగంలోనూ



# న్యాయం, భద్రత

*సామాజిక దురాచారాలపై పోరాటంలో పని ప్రదేశాల్లో సురక్షిత వాతావరణ కల్పనలో మహిళలకు 'న్యాయం-భద్రత' సహిత రక్షణ కవచాన్ని 'నవ భారత్' సమకూర్చింది.*



## ముమ్మారు తలాఖ్ నిషేధ చట్టం

- ముస్లిం మహిళలకు చట్టపరంగా రక్షణ, సమానత్వం.
- 'ముమ్మారు తలాఖ్'తో విడాకులిచ్చే తిరోగమన సంప్రదాయం అంతం.



## నిర్భయ నిధి

**₹5,846.08**

కోట్ల మేర మహిళల రక్షణ, భద్రత కోసం ఈ నిధి నుంచి వినియోగం.

**ప్రసూతి సెలవు 12 వారాల నుంచి 26 వారాలకు పెంపు**

## సత్వర విచారణ న్యాయస్థానాలు



**774**

సత్వర విచారణ న్యాయస్థానాలు (398 'POCSO' ప్రత్యేక కోర్టులు సహా) 2026 జనవరి 31 నాటికి పనిచేస్తున్నాయి.

- అత్యాచారం, లైంగిక నేరాల కేసులలో సత్వర న్యాయం.
- ఏకగవాక్ష పరిష్కార.. సహాయ కేంద్రాలు.
- ఆపన్నులైన మహిళలకు సత్వర చేయూత.

## భారతీయ న్యాయసంహిత-2023

- లైంగిక నేరాలపై శిక్ష విధించే సముచిత నిబంధనలు.
- కుటుంబ వివాదాల పరిష్కారం కోసం గ్రామీణ 'నారీ అదాలత్'.

## మిషన్ శక్తి

### సంబాల్: మహిళలకు భద్రత.. రక్షణపై నిశిత దృష్టి



**₹15,761** కోట్లదాకా 2025-26కుగాను బడ్జెట్ కేటాయింపులు.

13.37 లక్షల మంది మహిళలకు 926 ఏకగవాక్ష కేంద్రాల ద్వారా సహాయం.

**99.09** లక్షల మందికి మహిళా సహాయ కేంద్రాల ద్వారా తోడ్పాటు.

### శక్తి: సామాజిక-ఆర్థిక సాధికారతకు ప్రోత్సాహం



**4.26** కోట్ల మందికి పీఎం మాతృవందన యోజనతో లబ్ధి.


**2,92,681** మందికి 'శక్తి సదన్' ద్వారా సహాయం.

**5,29,483** మందికి 'శక్తి నివాస్' ద్వారా తోడ్పాటు.

**1,64,730** మందికి 'పాల్నా' ద్వారా చేయూత.

**4,15,174** మందికి 'సంకల్ప్' (నారీశక్తి కేంద్రాల) ద్వారా సహాయం.

**మహిళల వివాహ వయస్సు** 18 నుంచి 21 ఏళ్లకు పెంచే ప్రతిపాదన.



*చట్టసభల్లో స్థానాల సంఖ్యను 2026 వరకు స్తంభింపజేస్తూ 2001లో 84వ రాజ్యాంగ సవరణ చట్టం రూపొందింది. అంటే- 1976 నుంచి 2026 దాకా అర్ధ శతాబ్దం... 50 ఏళ్లపాటు ఈ దేశ పౌరులకు జనాభా నిష్పత్తిలో చట్టసభల ప్రాతినిధ్యం లభించలేదు.*

విశేషంగా రాణించడమేగాక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఇక గ్రామీణ మహిళలు స్వయం సహాయ సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. పంచాయతీల పరిధిలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు వారు సారథ్యం వహిస్తున్నారు. నైపుణ్యం, సామర్థ్యాలే చోదకశక్తిగా అనేకమంది పరిశ్రమలు, అంకుర సంస్థలు స్థాపించడంతోపాటు కార్పొరేట్ ప్రపంచమంతటా అసాధారణ నాయకత్వ పటిమను ప్రదర్శిస్తున్నారు. క్రీడా రంగంలోనూ మహిళలు అద్భుత ప్రతిభ చూపుతున్నారు. సరైన అవకాశాలు, తోడ్పాటు లభిస్తే ఏ రంగంలోనైనా వారు రాణించగలరని చెప్పటానికి ఇలాంటి నిదర్శనాలెన్నో ఉన్నాయి.


ఇదే సూత్రం ప్రాతిపదికగా తల్లులు, అక్కచెల్లెళ్ల ప్రతిభకు ఆటంకం కలిగించే ప్రతి సమస్యనూ తొలగించేందుకు గడచిన 12 ఏళ్లుగా సమష్టి కృషి కొనసాగింది. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వంఅనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా మహిళలు గౌరవం, సౌకర్యం, భద్రత, శ్రేయస్సుతో జీవించేలా చర్యలు చేపట్టింది. మహిళల జీవిత చక్రంలో ఎదురయ్యే ప్రతి సమస్యనూ పరిష్కరించే దిశగా నిశితంగా దృష్టి సారించింది. మహిళలకు జీవన సౌలభ్య కల్పన, ఉపాధి-స్వయం ఉపాధికి కొత్త బాటలు వేయడం, సాధికారత పెంపు వంటి ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం

## పని ప్రదేశాల్లో భద్రత... రక్షణ

- మైనింగ్ సహా అన్ని రంగాల్లోనూ మహిళలకు రాత్రి షిఫ్టులో పని చేసే అనుమతి.
- మైనింగ్, లోహాలు, యంత్రాల వంటి కీలక పారిశ్రామిక రంగాల్లోనూ మహిళలు నేడు పనిచేస్తున్నారు.
- భారీ పరిశ్రమలు, మైనింగ్ కంపెనీలు 2030 నాటికి 30 శాతందాకా లింగ వైవిధ్య సాధనపై లక్ష్యనిర్దేశం చేసుకున్నాయి.
- అంతేకాకుండా మహిళల్లో నిరుద్యోగిత స్థిరంగా తగ్గుతుండటాన్ని బట్టి, వారికి కొత్త అవకాశాలు అంది వస్తున్నాయని, సార్వజనీనత విస్తరిస్తోందని స్పష్టమవుతోంది.

**26.9**

లక్షల మంది మహిళలు 2024–25కుగాను 'ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ' (ఈపీఎఫ్ఓ)లో సభ్యత్వం పొందారు.






*ప్రాదేశిక నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ లేదా విభజన, ఎస్సీ/ఎస్టీ స్థానాల రిజర్వేషన్ కోసం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని నిర్ణయించారు. సవరణ బిల్లు లక్ష్యాలలో ప్రభుత్వం ఈ అంశాన్ని కూడా చేర్చింది.*

ప్రతి సంక్షేమ పథకాన్ని రూపొందించింది. ఈ క్రమంలో 'బేటీ బచావో–బేటీ పఢావో' కార్యక్రమం బాలికా జననం, విద్య, భద్రతలను చురుగ్గా ప్రోత్సహిస్తోంది. 'సుకన్య సమృద్ధి యోజన' కుమార్తెలకు ఉజ్వల భవిష్యత్తునిచ్చే సురక్షిత పొదుపు మార్గాన్ని ఏర్పరుస్తుంది. 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' మహిళలను వంటింటి పొగ ముప్పు నుంచి విముక్తం చేయడం ద్వారా వారి

> **"ఎప్పటికప్పుడు నియోజకవర్గాల పునర్విభజనకు మన రాజ్యాంగం వీలు కల్పిస్తుంది. ఈ నిబంధనల ద్వారానే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించిన స్థానాల సంఖ్య పెరుగుతుంది. ఈ పునర్విభజన ప్రక్రియను వ్యతిరేకిస్తున్న వారు- వాస్తవానికి షెడ్యూల్డ్ కులాలు, తెగల స్థానాలు పెరగడానికి వ్యతిరేకులని ప్రస్తుత పరిస్థితిని బట్టి స్పష్టమవుతోంది."**
>
> *అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

ఆరోగ్యాన్ని కాపాడుతోంది. 'ప్రధానమంత్రి ముద్రా యోజన' మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా సాధికారత కల్పిస్తోంది. అదేవిధంగా 'మిషన్ శక్తి' మహిళల భద్రత, సాధికారతకు కొత్త అంశాలను జోడిస్తోంది. ఇవే కాకుండా 'వికసిత భారత్–రోజ్‌గార్ ఔర్ అజీవికా మిషన్–(గ్రామీణ్)' పథకం ప్రత్యేకించి మహిళల కోసం అనేక నిబంధనలను పొందుపరిచింది. మహిళల పేరిట ఆస్తుల రిజిస్ట్రేషన్ సంప్రదాయం చారిత్రకంగా మన దేశంలో లేదు. అయితే, 'పీఎం ఆవాస్ యోజన' ప్రారంభంతో ఈ గృహాలపై యాజమాన్య హక్కు మహిళలకే దక్కేవిధంగా ప్రభుత్వం నిర్దిష్ట ఆదేశాలిచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ యోజన' కింద మహిళల ఆరోగ్య సమస్యలన్నిటికీ సమర్థ పరిష్కారం చూపింది. లక్షలాది మహిళలు ఇప్పుడు ₹5 లక్షల విలువైన ఉచిత చికిత్స సదుపాయం పొందుతున్నారు. గర్భిణుల కోసం ప్రవేశపెట్టిన 'మాతృ వందన యోజన' కింద నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి. దీనివల్ల గర్భస్థ దశలో 9 నెలల పాటు వారికి పోషక ఆహారం అందుతుంది కాబట్టి, తల్లీబిడ్డా ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారు.

భారత్ నేడు మహిళల సారథ్యాన ప్రగతి పథంలో శరవేగంగా పురోగమిస్తోంది. మహిళలకు ఎదురయ్యే అడ్డంకుల పరిష్కారం కోసం గడచిన దశాబ్ద కాలానికిపైగా ప్రభుత్వం బలమైన పునాదులు వేసింది. పాఠశాల విద్యపరంగా భారత్ లింగ సమానత్వాన్ని సాధించింది. అలాగే, ఉన్నత విద్యలోనూ నిష్పత్తి పరంగా యువతుల సంఖ్య అధికంగా ఉంటోంది. 'సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్' (స్టెమ్) విద్యలో మహిళా భాగస్వామ్యం వేగంగా పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక మహిళా హాస్టల్ ఏర్పాటును కేంద్ర బడ్జెట్ 2026–27 ప్రతిపాదించింది. విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థలో సారథ్య పాత్ర దిశగా బాలికలు

# స్వావలంబన, సాధికారత

*సాధికారత సిద్ధించిన మహిళలు స్వావలంబనతో దేశ ప్రగతికి సారథులుగా నిలుస్తూ.. విధానాలు రూపొందిస్తూ, తరతరాలకూ స్ఫూర్తినిచ్చే భవిష్యత్ వైపు పురోగమించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది.*

## పీఎం ముద్రా యోజన

**₹40.07**

లక్షల కోట్ల మేర 2026 మార్చి 31 నాటికి 57.79 కోట్ల మందికిపైగా లబ్ధిదారులకు అందాయి.

**₹16.33**

లక్షల కోట్ల దాకా రుణాలు 2026 మార్చి 31 నాటికి మహిళలకు పంపిణీ అయ్యాయి.

**67%+**

శాతానికి పైగా రుణాలు మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంజూరయ్యాయి.

## బేటీ బచావో - బేటీ పఢావో



**19,500+** కు పైగా గ్రామాలకు 'సంపూర్ణ సుకన్య గ్రామ్' ధ్రువీకరణ లభించింది.

- బాలికల విద్య, ఆరోగ్య ప్రమాణాలలో ప్రగతి సహా జనన శాతం గణనీయంగా మెరుగుపడింది.
- **బేటీ బచావో-బేటీ పఢావో:** పదేళ్లు పైబడిన బాలికల విద్యలో 15 శాతం పెరుగుదల.. దాదాపు 95 శాతం సంస్థాగత ప్రసవాలు.
- **సుకన్య సమృద్ధి యోజన:** బాలికల కోసం 8.2 శాతం వార్షిక వడ్డీతో 4.61 కోట్ల ఖాతాలలో (2026 ఫిబ్రవరి 28 నాటికి) ₹3.40 లక్షల కోట్లకుపైగా నగదు జమ.

## అంకుర సంస్థలు



**₹3100+**

కోట్లకుపైగా పెట్టుబడులను 'నారీశక్తి' సారథ్యంలోని అంకుర సంస్థలకు ఆరేళ్లుగా ప్రభుత్వం సమకూర్చింది.

- 1.02 లక్షల దాకా... అంటే- సుమారు 48 శాతం అంకుర సంస్థలలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉన్నారు.

**2.12** లక్షల అంకుర సంస్థలు 2026 జనవరి 31 నాటికి గుర్తింపు పొందాయి.

సుమారు **75%** దాకా రుణాలు ఈ పథకం కింద మహిళా పారిశ్రామికవేత్తలకు మంజూరయ్యాయి.

## స్టాండప్ ఇండియా

- దేశంలో 2025 డిసెంబరు నాటికి 2.05 లక్షల రుణ ఖాతాల ద్వారా మహిళా లబ్ధిదారులు ₹48,000 కోట్లకుపైగా అందుకున్నారు. ఈ పథకం కింద మొత్తం 2.75 లక్షల ఖాతాలకు ₹62,790 కోట్ల మేర రుణాలు పంపిణీ అయ్యాయి.
- మహిళా పారిశ్రామికవేత్తలకు ₹10 లక్షల నుంచి ₹1 కోటి వరకు రుణం లభిస్తుంది.

## వ్యవస్థాపనలో ఇనుమడిస్తున్న భాగస్వామ్యం

**7.83** కోట్ల దాకా నమోదిత 'ఎంఎస్ఎంఈ'లలో 2026 ఫిబ్రవరి 28 నాటికి 33.07 కోట్ల దాకా మహిళల సారథ్యంలో నడుస్తున్నాయి.

- 'జీఈఎం' ద్వారా మహిళల సారథ్యంలోని 2 లక్షలకు పైగా 'ఎంఎస్ఈ'లకు ₹80,000 కోట్లకు పైగా విలువైన ఆర్డర్లు లభించాయి.
- స్వయం సహాయ సంఘాలు మహిళల ఆదాయాన్ని పెంచడంతోపాటు వారు వ్యవస్థాపకులుగా మారడంలో సాధికారతనిస్తున్నాయి.






## లక్షాధికారి సోదరి (లఖ్‌పతి దీదీ) పథకం

**51,852** 'బ్యాంకు సఖి' కార్యకర్తల ద్వారా స్వయం సహాయ సంఘాలకు రుణ సదుపాయం.

- దేశంలో 3 కోట్ల మంది మహిళలను 2027 మార్చి నాటికి 'లక్షాధికారి సోదరి'గా మార్చాలన్న చారిత్రక లక్ష్యాన్ని ప్రభుత్వం ఆ గడువుకన్నా ముందే సాధించింది.
- దేశ ఆర్థిక వృద్ధిలో మహిళలు బలమైన భాగస్వాములు కావడంతోపాటు వారి భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించడంలో ఈ పథకం కొత్త శక్తిగా అవతరించింది.
- స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళల స్వావలంబన పెరగడమేగాక వారి ఆదాయం కూడా పెరుగుతోంది.
- దేశంలో మొత్తం 1.2 కోట్ల దాకా స్వయం సహాయ సంఘాలు ఉండగా, వాటిలో 88 శాతం మహిళలతో ఏర్పాటైనవే కావడం విశేషం.
- 'డీఏవై-ఎన్ఆర్ఎల్ఎం' పథకం కింద 2025 డిసెంబరు నాటికి 90.91 లక్షల స్వయం సహాయ సంఘాలలో 10.05 కోట్ల మందికిపైగా మహిళలు సభ్యులయ్యారు.
- ఈ స్వయం సహాయ సంఘాలకు ₹11.86 లక్షల కోట్లదాకా రుణాలు పంపిణీ అయ్యాయి.
- మహిళా స్వయం సహాయ సంఘాలకు పూచీకత్తు రహిత రుణ పరిమితిని ₹10 లక్షల నుంచి ₹20 లక్షలకు పెంచారు.
- ఈ నేపథ్యంలో 2029 మార్చి నాటికి 6 కోట్ల మందిని 'లక్షాధికారి సోదరి' స్థాయికి చేర్చాలనే కొత్త, ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని ప్రభుత్వం తాజాగా నిర్దేశించుకుంది. తద్వారా ఈ కార్యక్రమ పరిధి, లక్ష్యం రెండూ రెట్టింపయ్యాయి.

## పీఎం ఉజ్వల

సుమారు **11** కోట్ల ఉజ్వల వంటగ్యాస్ కనెక్షన్లు వంటింటి పొగ నుంచి మహిళలను విముక్తులను చేసి, వారికి దైనందిన కష్టానష్టాల నుంచి ఉపశమనం కల్పించాయి.



- ఈ పథకంతో మహిళల ఆరోగ్యం మెరుగుపడి రోజుకు 3 గంటలదాకా సమయం ఆదా సహా జీవన సౌలభ్యం కలిగింది... వంటింటి పొగ ఇప్పుడు గతకాలపు జ్ఞాపకంగా మారింది.

## పీఎం ఆవాస్



**3** కోట్లకుపైగా ఇళ్లను 2026 ఏప్రిల్ 9 నాటికి 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ' కింద నిర్మించారు.

- 'పీఎం ఆవాస్ యోజన-గ్రామీణ' పథకం కింద నిర్మించిన ఇళ్లలో 72 శాతాన్ని మహిళ లేదా కుటుంబ ఉమ్మడి యాజమాన్యం కింద రిజిస్ట్రేషన్ చేశారు. తద్వారా సురక్షిత గృహవసతి సహా వారి ఆర్థిక, సామాజిక సాధికారతకు బలమైన పునాది పడింది.
- గృహ యాజమాన్యంలో మహిళలకు బలమైన భాగస్వామ్యం లభించింది.
- 'పీఎం ఆవాస్ యోజన-పట్టణ' పథకం కింద 2026 మార్చి 2 నాటికి అప్పగించిన 97.3 లక్షల ఇళ్లలో, 96 లక్షల దాకా మహిళల పేరిట లేదా కుటుంబంలోని పురుష సభ్యునితో ఉమ్మడిగా రిజిస్ట్రేషన్ అయ్యాయి.

## జన్‌ధన్: ఆర్థిక స్వావలంబన

**57.99** కోట్ల జన్‌ధన్ ఖాతాలు 2026 ఏప్రిల్ 1 నాటికి ప్రారంభమయ్యాయి.




**56%** బ్యాంకు ఖాతాలు మహిళల పేరిట ప్రారంభమైన నేపథ్యంలో ఈ రంగంలో వారు ప్రధాన పాత్రధారులయ్యారు.

**32.33+** కోట్లకుపైగా జన్‌ధన్ ఖాతాలు అధికారిక బ్యాంకింగ్ రంగంతో సంధానితమయ్యాయి.

- బ్యాంకింగ్ రంగం శక్తి నేడు నేరుగా మహిళల చేతిలోకి వచ్చింది.
- ఈ భారతీయ నమూనా ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని, మహిళలు-బాలికల ఆర్థిక సాధికారతకు ఇదొక కొత్త బాట వేస్తున్నదని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించింది.

## స్వచ్ఛభారత్ మిషన్

**12 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణంతో మహిళల భద్రత, పరిశుభ్రత, గౌరవానికి భరోసా లభించింది.**

- మహిళ గౌరవ మర్యాదలకు ఇదొక శుభారంభం... బహిరంగ మలమూత్ర విసర్జన దురవస్థ నేడు పాత జ్ఞాపకంగా మిగిలింది.





# వనితల ఆరోగ్యం: భద్రతకు పునాది

*ఏ దేశమైనా... సమాజమైనా సంపూర్ణ శ్రేయస్సు, సౌభాగ్యాలతో వర్ధిల్లాలంటే మాతృ ఆరోగ్యం అత్యంత ప్రధానం. వనితల ఆరోగ్యం వారి కుటుంబాలతోపాటు యావత్ సమాజ శారీరక, మానసిక, సామాజిక, ఆర్థికాభివృద్ధిపై ప్రత్యక్ష, సానుకూల ప్రభావం చూపుతుంది. ఈ క్రమంలో ఆరోగ్యకర మాతృత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకర దేశ సాకారానికి 'నవ భారత్' చురుగ్గా కృషి చేస్తోంది.*

## పోషణ్

- దేశవ్యాప్తంగా 2026 ఏప్రిల్ 9 నుంచి 23 వరకు 'పోషణ్ పక్షోత్సవం' 8వ విడత కార్యక్రమం నిర్వహించారు.
- పోషణ్ పక్షోత్సవం-2026 ఇతివృత్తం: "తొలి ఆరేళ్లలో గరిష్ఠ స్థాయికి మేధో వికాసం"
- మెరుగైన పోషకాహార ఫలితాల సాధన కోసం 'పోషణ్ 2.0' ప్రారంభం.
- ఈ కార్యక్రమానికి గడచిన నాలుగేళ్లలో ₹11,000 కోట్లకు పైగా నిధుల కేటాయింపు.
- పోషణ్ అభియాన్: ఈ కార్యక్రమం కింద ప్రస్తుతం 10.09 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు. దీనిపై ప్రత్యక్ష పర్యవేక్షణ కోసం 'పోషణ్ ట్రాకర్'ను ప్రారంభించారు. మరోవైపు 100 శాతం బలవర్ధక బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు.

## పీఎం మాతృ వందన యోజన

**4.78** కోట్ల మంది లబ్ధిదారుల నమోదు.

**4.26** కోట్ల మందికి ప్రయోజనం.

**₹20,073** కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ.

- తొలి సంతానం కలిగినపుడు లబ్ధిదారుకు రెండు విడతలుగా ₹5,000 మంజూరు.
- రెండో సంతానం బాలిక అయితే, ఒకేసారి ₹6,000 మంజూరు.

## శానిటరీ ప్యాడ్లు



**15** వేలకుపైగా పీఎంబీజేపీ కేంద్రాల ద్వారా ₹1 వంతున శానిటరీ ప్యాడ్ల విక్రయం

- దేశంలో 2025 జనవరి 31 నాటికి ₹72 కోట్ల విలువైన ప్యాడ్లు అమ్ముడయ్యాయి.

**గర్భస్రావ కాలపరిమితి**

అత్యాచారం, లైంగిక హింసకు గురైన మహిళలకు ఉపశమనం లక్ష్యంగా ఇటీవల ప్రభుత్వం 'వైద్యపరమైన గర్భవిచ్ఛిత్తి చట్టం' (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ) ఆమోదించింది. తద్వారా గర్భస్రావ కాల వ్యవధిని 20 వారాల నుంచి 24 వారాలకు పొడిగించారు.

*దేశ జనాభా 1976లో 54.79 కోట్లు కాగా, నేడు 140 కోట్లు. తదనుగుణంగా చట్టసభల్లో సభ్యుల సంఖ్య పెరుగుదల సహా సభ పనిదినాల సంఖ్య కూడా పెరిగేలా చూడటం ప్రభుత్వ కర్తవ్యం.*

తమను తాము సిద్ధం చేసుకుంటుండగా, శ్రామిక శక్తిలోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. ఇవాళ ఒక గ్రామీణ మహిళ పొలాలపై డ్రోన్ నియంత్రిస్తోంది.. అంటే– పంటలపై పురుగుమందు చల్లడానికి మాత్రమే ఆమె పరిమితం కాదు... వాస్తవానికి సాంకేతికత సాయంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చేస్తోంది. ఒక మహిళ పారిశ్రామిక స్ఫూర్తితో 'లక్షాధికారి సోదరి'గా ఎదిగినప్పుడు, తన సమాజంలోని అనేకమంది ఇతర మహిళలకు స్ఫూర్తినిస్తుంది. ఈ సానుకూల మార్పులలో విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపన సహా నిర్మాణాత్మక సంస్కరణలు కీలక పాత్ర పోషించాయి. సంప్రదాయేతర రంగాల్లో నైపుణ్య కల్పన ద్వారా 'నైపుణ్య భారత్ పథకం' (స్కిల్ ఇండియా మిషన్) మహిళలకు సాధికారత కల్పిస్తోంది. మహిళలు నేడు ఉద్యోగ సృష్టికర్తల పాత్రలోనూ ప్రవేశిస్తున్నారు. దేశంలోని గుర్తింపు పొందిన సగానికి పైగా అంకుర సంస్థలలో కనీసం ఒక మహిళా డైరెక్టరు పనిచేస్తుండగా, ప్రస్తుతం మహిళల యాజమాన్యంలోని 2 లక్షలకు పైగా 'ఎంఎస్ఎంఈ'లు ప్రభుత్వ విపణి వేదిక (జీఈఎం పోర్టల్)లో చురుగ్గా ఉన్నాయి. స్వయం సహాయ సంఘాలు, గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సౌలభ్యం లక్ష్యంగా 2026–27 కేంద్ర బడ్జెట్లో 'షీ-మార్ట్' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికింద ప్రతి జిల్లాలో సామాజిక నిర్వహణలో

## గర్భిణుల సంరక్షణ – సురక్షిత మాతృత్వం వైపు తొలి అడుగు

- గర్భిణులకు ఉచిత, విశ్వసనీయ, నాణ్యమైన, సమగ్ర ప్రసవపూర్వ సంరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ)ను ప్రారంభించింది.
- ఈ కార్యక్రమం కింద 2025 జూన్ నాటికి 7 కోట్ల మందికిపైగా మహిళలు లబ్ధి పొందారు.
- ప్రస్తుతం 22,000కు పైగా ఆరోగ్య కేంద్రాలలో 'పీఎంఎస్ఎంఏ' కింద సేవలు లభిస్తున్నాయి.

## జల్ జీవన్ మిషన్

**15.84** కోట్ల (81.71 శాతం) కుటుంబాలకు (2026 మార్చి 3 నాటికి) కొళాయి నీరు సరఫరా అవుతోంది.



- ప్రతి గ్రామీణ కుటుంబానికి కొళాయి నీటి సరఫరా వల్ల గతంలో నీరు తెచ్చుకునేందుకు వెచ్చించిన సమయం (రోజుకు 5.5 కోట్ల గంటలు) నేడు గణనీయంగా ఆదా అవుతున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం తేల్చింది. దీనివల్ల ముఖ్యంగా మహిళలకు ఎంతో ప్రయోజనం లభిస్తుంది... ఎలాగంటే- ఈ పనిలో నాలుగింట మూడు వంతులు శ్రమించేది వారే.
- దూర ప్రాంతంలోని వనరుల నుంచి నీరు తెచ్చుకోవాల్సిన కుటుంబాల సంఖ్య ఇప్పుడు 8.3 శాతం తగ్గిందని 'ఎస్బీఐ' అధ్యయనం పేర్కొంది. అంటే- దాదాపు 9 కోట్ల మంది మహిళలకు నీరు మోసుకొచ్చే భారం లేదు. దీనివల్ల వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలలో వారి భాగస్వామ్యం 7.4 శాతం పెరిగింది.

### జననాల లైంగిక నిష్పత్తి

(ప్రతి 1,000 మంది బాలురకు)



**918** 2014-15

**929** 2024-25

### టీకాలు: నవజాత శిశువులు.. తల్లులకు రక్షణ

- మిషన్ ఇంద్రధనుష్ 2014లో ప్రారంభం.
- గర్భిణులు సహా ప్రతి ఒక్కరికీ సార్వత్రిక రోగనిరోధక టీకాలు వేయడం ఈ కార్యక్రమ లక్ష్యం.

**1.15** కోట్ల మంది 14 ఏళ్లలోపు బాలికలు లక్ష్యంగా రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో 2026 ఫిబ్రవరి 28 నుంచి దేశవ్యాప్త ఉచిత 'హెచ్‌పీవీ' టీకాల కార్యక్రమం ప్రారంభమైంది.

- మహిళల్లో అత్యధికంగా కనిపించే రెండో వ్యాధి గర్భాశయ ముఖద్వార కేన్సర్ నివారణ దీని లక్ష్యం.




చిల్లర విక్రయ కేంద్రాలు ఏర్పాటవుతాయి. ఇక నిరుడు అమలులోకి తెచ్చిన కార్మిక చట్టాల్లో మహిళలకు సమ్మిళిత, సురక్షిత, సాధికారత లక్ష్యంగా పని వాతావరణానికి భరోసా ఇస్తూ నిబంధనలు రూపొందాయి.

## సామాజిక న్యాయం, సురక్షిత వాతావరణం

మహిళల శ్రేయస్సు, భద్రతతోనే ప్రపంచం కూడా సుసంపన్నంగా ఉంటుంది. అభివృద్ధిని మరింతగా ప్రోత్సహించేది వారి ఆర్థిక సాధికారతే. మహిళలకు విద్యా సౌలభ్యం ప్రపంచ పురోగతికి స్ఫూర్తినిస్తుంది. వారి సామర్థ్యం సార్వజనీనతను ఇనుమడింపజేస్తుంది. వారి ఆలోచనలు సానుకూల మార్పు తెచ్చే వైతాళికులు. మహిళలకు సాధికారత కల్పనలో అత్యంత ప్రభావశీల విధానంగా వారి సామర్థ్యంలో అభివృద్ధి నమూనా రూపకల్పనకు భారత్ నిర్ణయాత్మక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తానే ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తున్నారు. ఓ నిరాడంబర గిరిజన నేపథ్యం నుంచి వచ్చిన ఆమె, నేడు ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్నారు. అలాగే, ప్రపంచంలో రెండో అతిపెద్ద రక్షణ దళాల ప్రధానాధిపతిగా (కమాండర్-ఇన్-చీఫ్) ఉన్నారు. మహిళలకు సురక్షిత వాతావరణ కల్పన, దేశాభివృద్ధిలో వారి సమాన భాగస్వామ్యానికి భరోసా నిర్దిష్ట లక్ష్యాలుగా జాతీయ స్థాయిలో మహిళా భద్రత సంబంధిత కార్యక్రమాలెన్నిటినో ప్రభుత్వం అమలు చేసింది. మహిళల జీవితాల మెరుగుదల, భారత ప్రగతి ప్రస్థానంలో వారి సంపూర్ణ భాగస్వామ్యానికి హామీ నేటి జాతీయ ప్రాథమ్యాలు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కొడుకులను, కూతుళ్లను సమానంగా పరిగణిస్తూ– ఆడపిల్లల చట్టబద్ధ వివాహ వయసు పరిమితిని 21

నవ భారత్
మహిళా
సామర్థ్యం
ముఖపత్ర కథనం

# నాయకత్వం, గౌరవం

*'ఆపరేషన్ సిందూర్' గురించి మహిళా అధికారులు కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ దేశానికి వివరించిన సందర్భం– కేవలం ఓ సైనిక చర్యపై తాజా సమాచారం ఇవ్వడానికి పరిమితం కాలేదు. అది పరిణామాత్మక భారత్ స్ఫూర్తిని ప్రతిబింబించిన ఘట్టం... ఈ యావత్తు దేశాన్ని ఉత్తేజితం చేసి, ఇనుమడిస్తున్న 'నారీశక్తి' ప్రభావాన్ని ప్రస్ఫుటం చేసింది.*

## సాయుధ దళాలు — సైనిక పాఠశాలల్లో నేడు బాలికలకు ప్రవేశం

- జాతీయ రక్షణ అకాడమీలో 2022 నుంచి మహిళా కేడెట్లకు ప్రవేశం లభిస్తోంది.
- భారత సైన్యంతోపాటు నావికా-వైమానిక దళాల్లో మహిళలు ఇప్పుడు శాశ్వత కమిషన్‌కు అర్హులు.
- సైన్యంలో మహిళా అధికారుల సంఖ్య గత 10 సంవత్సరాల్లో 4 రెట్లు పెరిగింది.
- లెఫ్టినెంట్ జనరల్, ఫైటర్ పైలట్, యూనిట్ కమాండర్ వంటి కీలక నాయకత్వ బాధ్యతలను మహిళా అధికారులు నేడు నిర్వర్తిస్తున్నారు.
- మొత్తం 12 విభాగాలు, సర్వీసులలో మహిళలకు శాశ్వత కమిషన్ లభిస్తోంది.
- జాతీయ రక్షణ అకాడమీలో మహిళల ఉత్తీర్ణతకు సంబంధించి గణనీయ ప్రగతి నమోదవుతోంది. ఈ మేరకు 2025 మే నెలలో 17 మంది కేడెట్లు పట్టభద్రులు కాగా, నవంబరులో 15 మంది ఉత్తీర్ణులయ్యారు.
- మన 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తొలిసారి త్రివిధ దళాల మహిళా సిబ్బంది బృందం కర్తవ్యపథ్లో కవాతు చేసింది. అలాగే, లైబీరియాలో ఐకరాజ్య సమితి శాంతి పరిరక్షక కార్యక్రమం కోసం 2007 నుంచి 2016 వరకూ మహిళా పోలీసు దళాన్ని నియోగించిన తొలి దేశంగా భారత్ గర్విస్తోంది.
- సైనిక దళాల్లో 15 శాతం, స్టాఫ్ ఆఫీసర్ లేదా అబ్జర్వర్ పాత్రలలో 25 శాతం వంతున 2028 నాటికి మహిళా ప్రాతినిధ్యాన్ని ఐక్యరాజ్య సమితి లింగ సమానత్వ వ్యూహం లక్షిస్తోంది. ఆ మేరకు భారత్ ఇప్పటికే స్టాఫ్ ఆఫీసర్, అబ్జర్వర్ విభాగాల్లో 22 శాతం దాకా మహిళా ప్రాతినిధ్యాన్ని నమోదు చేసింది.

### భారత సైన్యంలో మహిళలు



| సంవత్సరం | సంఖ్య |
|---|---|
| 2026 | 11,000 |
| 2014 | 3,000 |

*'నారీశక్తితో భారత సైన్యం మరింత బలోపేతం అవుతోంది.*




**154+** **మందికి పైగా భారత మహిళలు 2025 మధ్య కాలం దాకా ఐక్యరాజ్యసమితి 6 శాంతి పరిరక్షక కార్యక్రమాల్లో నియమితులయ్యారు.**

### మహిళా పైలట్లు

| | |
|---|---|
| భారత్ | 15% |
| ప్రపంచ సగటు | 5% |


**ఈ రంగంలో ఐర్లాండ్ (9.9%), అమెరికా (5.5%)లతో పోలిస్తే భారత్ ముందుంది.**





*అసిస్టెంట్ కమాండెంట్ సిమ్రాన్ బాలా 2026 జనవరి 26 నాటి గణతంత్ర దినోత్సవ కవాతులో పురుషుల సీఆర్పీఎఫ్ దళం 26కు నాయకత్వంతో చరిత్ర సృష్టించారు. ఈ విధంగా ఒక మహిళా అధికారి తొలిసారి పురుష దళానికి నేతృత్వం వహించారు.*

## శాస్త్ర-సాంకేతిక విజ్ఞానం



**12.5** లక్షల మంది మహిళలు ఏటా శాస్త్ర, సాంకేతిక రంగాల ఉద్యోగాల్లో చేరుతున్నారు.

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహించిన ఆదిత్య-ఎల్1, చంద్రయాన్-3 వంటి కీలక ప్రయోగాల్లో మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు కీలక పాత్ర పోషిస్తున్నారు.
- దేశవ్యాప్తంగా 'స్టెమ్' కోర్సుల పట్టభద్రులలో 43 శాతం మహిళలే... అంతర్జాతీయ స్థాయిలో అత్యధికంగా నమోదయ్యే ఉత్తీర్ణత శాతాల్లో ఇదొకటి.
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 'స్టెమ్' సంబంధిత విభాగాల్లో పనిచేసే ఉద్యోగులలో సుమారు 18.6 శాతం మహిళలే. పరిశోధన, ఆవిష్కరణ, ఉన్నత సాంకేతికత సంబంధిత పాత్రల్లో మహిళల వాటా క్రమేణా పెరుగుతోంది.
- అఖిలభారత ఉన్నత విద్యా సర్వే 2021-22 (ఏఐఎస్‌హెచ్‌ఈ) నివేదిక ప్రకారం- సైన్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ విభాగాల్లో పీహెచ్‌డి నమోదుకు సంబంధించి మహిళలు 41 శాతం కాగా, శాస్త్ర-సాంకేతిక రంగాల్లో వారి ఆసక్తి, భాగస్వామ్యం పెరగడాన్ని ఇది సూచిస్తోంది.
- 'ఏఐఎస్‌హెచ్‌ఈ' సర్వే 2021-22 ప్రకారం... దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా స్థాయిలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం కోర్సుల విద్యార్థుల నమోదులో మహిళలు 43 శాతంగా ఉన్నారు.
- పరిశోధన-అభివృద్ధి గణాంకాల నివేదిక-2023 ప్రకారం... దేశవ్యాప్త పరిశోధన-అభివృద్ధి కార్యకలాపాలలో పాలుపంచుకుంటున్న 'స్టెమ్' నిపుణులలో 18.6 శాతం మహిళలే.
- భారత ఆదిత్య-ఎల్1 మిషన్ ఒక మహిళ నాయకత్వంలో కొనసాగుతుండగా, శాస్త్ర-పారిశ్రామిక పరిశోధన మండలి (సీఎస్ఐఆర్) సహా దాని పరిధిలోని 6 ప్రయోగశాలలకు మహిళలే నేతృత్వం వహిస్తున్నారు. ఇక చంద్రయాన్-3 మిషన్లో ఒక మహిళ నాయకత్వ పాత్ర పోషించారు.
- పరిశోధన-ఆవిష్కరణల రంగంలో మహిళా పరిశోధకులు ఏటా 5,000కు పైగా పేటెంట్లు దాఖలు చేస్తున్న నేపథ్యంలో కొంత కాలం కిందట ఈ సంఖ్య 100కన్నా తక్కువగా ఉండేది.

**25%**
**సెమీకండక్టర్ రంగ కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం**



> **"నిర్ణయ ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం పెరిగితే వ్యవస్థలో అది మరింత అవగాహనను తెస్తుందని అనేక అధ్యయనాలు నిరూపించాయి. అంటే- అపార సామర్థ్యం సంతరించుకోవడమే... తద్వారా నీరు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి వివిధ రంగాల్లో మరింత అంకితభావం, అవగాహనతో ప్రభావశీల విజయాలు సాధ్యమయ్యాయి."**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

ఏళ్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. మహిళలపై నేరాల నిరోధం లక్ష్యంగా దేశం నేడు కఠిన చట్టాలను రూపొందించింది. ఈ మేరకు అత్యాచారం వంటి హేయమైన నేరాల్లో దోషులకు మరణశిక్ష విధించే నిబంధనను చేర్చింది. ఈ చట్టాల పటిష్ఠ అమలు కోసం దేశమంతటా పెద్ద సంఖ్యలో సత్వర విచారణ న్యాయస్థానాల (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) ఏర్పాటుతోపాటు పాలన యంత్రాంగాలను క్రమబద్ధీకరిస్తోంది. పోలీస్ స్టేషన్లలో మహిళా సహాయ కేంద్రాల సంఖ్య పెంచడం నుంచి 24 గంటల సహాయం అందే ఏర్పాటు సహా సైబర్ నేరాల నిరోధానికి పోర్టల్ల ప్రారంభం దాకా అనేక కార్యక్రమాలు మహిళలకు రక్షణ కవచంగా నిలుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నేడు మహిళలపై నేరాల విషయంలో 'రాజీలేని' (జీరో టాలరెన్స్) విధానాన్ని అమలు చేస్తోంది.

చట్టపరమైన రక్షణతో సరిపెట్టకుండా మహిళల మర్యాద, ఆత్మగౌరవ పరిరక్షణ దిశగానూ కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను ప్రారంభించింది. తదనుగుణంగా ప్రభుత్వ పథకాలలో అధిక ప్రాధాన్యంతో పాటు, అధికారిక పత్రాల జారీ-హక్కుల కల్పనలోనూ కుటుంబాల్లోని మహిళా లబ్ధిదారులకు వ్యవస్థలో కీలక స్థానం కల్పిస్తోంది. ఇటీవలి సంస్కరణలకు ముందు జమ్ముకాశ్మీర్ మహిళలు స్థానికేతరులను వివాహమాడితే వారితోపాటు సంతానానికీ పూర్వీకుల ఆస్తిపై హక్కును కోల్పోయేవారు. అయితే, రాజ్యాంగంలోని '370, 35ఎ' నిబంధనల రద్దుతో ఎట్టకేలకు మహిళల న్యాయమైన హక్కులు వారికి దక్కాయి. అలాగే, స్వదేశీ మహిళను వివాహం చేసుకుని, ఆ తర్వాత వదిలివేసే ప్రవాస భారతీయుల కేసులలో విచారణ దిశగానూ ప్రభుత్వం చట్టాలను బలోపేతం చేసింది. సమాజ స్థాయిలో చారిత్రకంగా,



# ఉన్నత విద్యా సౌలభ్యం

*మహిళలకు ఉన్నత విద్యా సౌలభ్యంతో ప్రపంచ పురోగమనానికి సారథ్య శక్తి లభిస్తుంది. వారి నాయకత్వంతో సార్వజనీనతకు ప్రోత్సాహం, వారి ఆలోచనలతో సానుకూల మార్పులకు స్ఫూర్తి లభిస్తాయి. కాబట్టే, గత 12 సంవత్సరాలుగా సమగ్ర దృక్పథంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది...*

**ఉన్నత విద్యలో మహిళల స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్)**

**22.9%** 2014-15

**30.2%** 2022-23



**పీహెచ్‌డి ప్రోగ్రామ్‌లో మహిళా పరిశోధకులు**

**64,724**

దేశంలో 2014 నుంచి మహిళా పరిశోధకుల సంఖ్యలో పెరుగుదల.

- నమోదులో (2014–15 నుంచి 2022–23 దాకా) 135.6 శాతం మేర అసాధారణ పెరుగుదల.


**ఏఐసీటీఈ**

**35,998**

మంది యువతులకు 2024-25లో 'ఏఐసీటీఈ ప్రగతి స్కాలర్‌షిప్ పథకం' ద్వారా ప్రయోజనం లభించింది.

**పీజీ చదువు కోసం జాతీయ స్కాలర్‌షిప్**

- కేంద్ర ప్రభుత్వం 2023–24లో ప్రారంభించిన పథకం.
- దీనికింద 30% సీట్లు బాలికలకు కేటాయింపు.



**మహిళలకు ఒక వరం!**

- ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) కింద ఇప్పటిదాకా 72 లక్షల మందికిపైగా మహిళలకు శిక్షణ పూర్తి.

**45%** *దేశవ్యాప్తంగా శిక్షణ పొందిన మహిళా అభ్యర్థులు.*

**విజ్ఞాన జ్యోతి పథకం**

**300** జిల్లాల్లో 80,000 మందికిపైగా ప్రతిభావంతులైన బాలికలకు ఈ పథకం కింద చేయూత లభిస్తోంది.

సామాజికంగా మహిళలను వేధించి, అణచివేతకు గురిచేసిన 'ముమ్మారు తలాఖ్' వంటి దుస్సంప్రదాయాల నిరోధానికీ శాసనపరమైన చర్యలు తీసుకుంది. ఈ అమానుష పద్ధతి నుంచి నేడు లక్షలాది ముస్లిం మహిళలకు రక్షణ లభించింది. ఈ చట్టం అమల్లోకి వచ్చిన అనతి కాలంలోనే ముమ్మారు తలాఖ్ కేసులు 80 నుంచి 82 శాతం దాకా తగ్గాయి. భారత మహిళలు ఇవాళ ఎంతో స్వతంత్రంగా, ఆర్థిక సాధికారతతో, దృఢ సంకల్పంతో, ప్రగాఢ భద్రత భావనతో మనగలుగుతున్నారు. కలలు కనడమే కాదు... వాటిని సాకారం చేసుకోవడం కోసం చురుగ్గా కృషి చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో చేసిన సమష్టి కృషి వారికి ప్రధాన పరిణామాత్మక ప్రేరణ శక్తిగా నిలిచింది. తత్ఫలితంగా దశాబ్దాల నుంచీ బాలికలను, మహిళలను చిన్నచూపు చూసే సామాజిక ధోరణిలో విప్లవాత్మక మార్పు ఈ కృషి వల్లనే సాధ్యమైంది.

నారీశక్తికి కేంద్ర స్థానం కల్పించే సమగ్ర దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషి ఫలితంగానే నేడు రాజ్‌పథ్ గణతంత్ర దినోత్సవ కవాతుకు ఓ మహిళ నాయకత్వం వహించగలిగింది. అలాగే, అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు నడపడంలో, యుద్ధ క్షేత్రంలో శత్రువును దునుమాడటంలో, క్రీడా రంగాన దేశ కీర్తి పతాకను సమున్నతంగా ఎగురవేయడంలో, దేశ ఆర్థిక ప్రగతికి దోహదం చేసే స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో... ఎందులోనైనా పురుషులకు దీటుగా మహిళలు పోటీ పడటమేగాక మరింత ముందుకెళ్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. మహిళల అసాధారణ సామర్థ్యానికి తోడు సమాన అవకాశాలు లభిస్తే ఓ కుటుంబాన్నే కాకుండా సుసంపన్న, వైభవోపేత దేశంగా భారత్ను నిస్సందేహంగా


# వ్యవసాయ రంగంలో నారీశక్తి

*భారత్ వంటి వ్యవసాయాధారిత దేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అధిక శాతంమహిళల శ్రమ, నైపుణ్యం, అంకితభావంపై ఆధారపడి ఉంటుంది. విత్తడం, కలుపుతీత, పంటకోత, పశుపోషణ, విత్తన సంరక్షణ, ఆహార పదార్థాల శుద్ధి తదితర అనేక వ్యవసాయ పనుల్లో మహిళలదే చురుకైన పాత్ర. అందుకే, సాంకేతిక శిక్షణ ద్వారా ప్రత్యేక మహిళా బృందానికి సాధికారత కల్పిస్తుండగా, వారి ఆదాయార్జనకు కొత్త అవకాశాలు అందివస్తున్నాయి.*



### అపార అవకాశాలు

- పంటల సాగు లేదా పశుపోషణ... వంటి ప్రతి రంగంలోనూ గ్రామీణ మహిళలకు నేడు అపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
- ఈ క్రమంలో గ్రామీణ మహిళలు... అంటే- 'నమో డ్రోన్ దీదీ'లు ఎరువులు వేయడం, పురుగుమందులు చల్లడం వంటి పనులను ఆధునిక పద్ధతుల్లో ముందుండి నడిపిస్తున్నారు.
- ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు శిక్షణ ఇవ్వడం కోసం 70,000 'వ్యవసాయ మిత్ర' (కృషి సఖి) కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు.



**1,094**

డ్రోన్లను గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయ సంఘాలకు పంపిణీ చేశారు. వీటిలో 500 డ్రోన్లను 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమం కింద అందజేశారు.

### వ్యవసాయంలో మహిళా శక్తి

**11.61** లక్షల+

మందికిపైగా మహిళా రైతులకు ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 'వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ పథకం కింద శిక్షణ ఇచ్చారు.

**₹2,377** కోట్ల

మేర వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఏఐఎఫ్) కింద 2025 ఫిబ్రవరి 28 నాటికి 8,190 మహిళా సారథ్య ప్రాజెక్టులకు సహాయం అందింది.

### 'ఎఫ్‌పీఓ' పథకం

- దేశంలో 10,000 'ఎఫ్‌పిఓ'ల పథకం కింద (2026 ఫిబ్రవరి నాటికి) ప్రతి సంస్థ డైరెక్టర్ల బోర్డులో కనీసం ఒక మహిళకు సభ్యత్వం తప్పనిసరి.
- ప్రస్తుతం 1,175 'ఎఫ్‌పిఓ' లలో 100 శాతం మహిళా వాటాదారులు ఉండగా, 1,084 సంస్థలలో 50 నుంచి 99 శాతందాకా మహిళా సభ్యులున్నారు.

**₹1.01+** లక్షల కోట్లకు

పైగా నిధులను 'పీఎం కిసాన్' పథకం ప్రారంభమైన నాటినుంచీ రైతులకు పంపిణీ చేశారు.

**15,000**

డ్రోన్లను 'నమో డ్రోన్ దీదీ' పథకం కింద మహిళా స్వయం సహాయ సంఘాలకు పంపిణీ చేయనున్నారు.

తీర్చిదిద్దగలమని నిరూపిస్తున్నారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నివేదిక ప్రకారం... శ్రామికశక్తి భాగస్వామ్యంలో లింగ సమానత్వ సాధన ద్వారా భారత్ జీడీపీ 27 శాతం దాకా పెరగవచ్చు. అంతేకాకుండా, నిపుణులైన మహిళల్లో 50 శాతం శ్రామికశక్తిలో భాగమైతే, వృద్ధి రేటు 1.5 శాతం పెరిగి, వార్షికంగా 9 శాతానికి చేరగలదు. ఈ 'నవ భారత్'లో, మహిళలను శ్రామికశక్తిలో చేర్చాల్సిన తక్షణావసరాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నవ సంకల్పంతో వారికి సమాన అవకాశాలతోపాటు సురక్షిత పని వాతావరణం కల్పించేందుకు నిరంతరం కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. అంకితభావం, పట్టుదలకు దృఢ సంకల్పం తోడై... సానుభూతి, సార్వజనీన స్ఫూర్తి యావత్ మానవాళిని మమేకం చేసుకుంటే ఓ నవశకం ఆవిర్భవిస్తుంది.. ఒక నవోదయం సాక్షాత్కరిస్తుంది. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్"– అనే తారకమంత్రం నవ భారత్ 'అమృత కాలం'లో సామూహిక చైతన్య స్ఫూర్తిని రగిలిస్తోంది.

భారత అంతరిక్ష శాస్త్రవేత్తలలో మహిళలు సుమారు నాలుగో వంతుగా ఉండటానికి కారణమిదే. చంద్రయాన్, గగన్‌యాన్, అంగారక మిషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రయోగాల విజయంలో వారి కృషి, అపార ప్రతిభ కూడా ఉన్నాయి. పౌర విమానయాన రంగంలో అత్యధిక శాతం మహిళా పైలట్లుగల దేశాలలో భారత్ ఒకటి. అంతేగాక మన వైమానిక దళంలో మహిళా పైలట్లు ఇప్పుడు యుద్ధ విమానాలతో విన్యాసాలు చేస్తున్నారు. సాయుధ దళాల్లోని అన్ని విభాగాల్లో మహిళా అధికారులు ప్రత్యేక కార్యనిర్వాహక పాత్ర పోషించడమే కాకుండా యుద్ధ క్షేత్రంలోనూ విధుల్లో నియమితులవుతున్నారు. గడచిన 10 సంవత్సరాల్లో భారత


నవ భారత్
మహిళా
సారథ్యం
ముఖపత్ర కథనం

# క్రీడా ప్రపంచంలో మెరుపులు

*మహిళల క్రికెట్ ప్రపంచ కప్ చరిత్రలో తొలిసారి భారత జట్టు టైటిల్ కైవసం చేసుకున్న సందర్భంలో ప్రధానమంత్రి మోదీ ఆ విశ్వ విజేతలను సముచితంగా సత్కరించి వారితో విజయోత్సవ ఆనందాన్ని పంచుకున్నారు. నారీశక్తి అన్ని రంగాల్లో ముందంజ వేసేందుకు 'నవ భారత్' సదా ప్రోత్సహిస్తున్న కారణంగానే భారత క్రీడా చరిత్రలో వారు నూతనాధ్యాయం రచిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం...*



### ఒలింపిక్స్‌లో మహిళా క్రీడాకారుల ప్రతిభ




- ఒలింపిక్స్-2008లో మన మహిళా క్రీడాకారుల సంఖ్య 25 కాగా, 2012లో 23కు తగ్గింది.
- అయితే పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్కు 47 మంది మహిళలు ప్రాతినిధ్యం వహించారు.

### ఖేలో ఇండియా



**₹9.5** కోట్ల మేర నిధులను కేవలం ఒక్క 'ఖేలో ఇండియా-మహిళల కోసం క్రీడలు' కార్యక్రమానికి ప్రభుత్వం మంజూరు చేసింది.

- ఈ పథకం కింద 21 విభిన్న క్రీడా విభాగాల్లో 575 క్రీడా పోటీలు నిర్వహించారు.
- ఈ క్రీడల్లో 2024 ఫిబ్రవరి నాటికి 60,000 మందికి పైగా మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.

**ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్-2025 టైటిల్ గెలవడం ద్వారా భారత జట్టు చరిత్ర సృష్టించింది.**

### మహిళా క్రీడాకారులు సాధించిన పతకాలు

**23** 

2022 కామన్వెల్త్ క్రీడల్లో మన మహిళలు సాధించిన పతకాల సంఖ్య. మొత్తం మీద మన దేశానికి 61 పతకాలు వచ్చాయి.

- ఆసియా పారా గేమ్స్-2023లో భారత్ మొత్తం 111 పతకాలు సాధించగా, వాటిలో 40 పతకాలను కైవసం చేసుకుని, మహిళా క్రీడాకారులు చరిత్ర సృష్టించారు.

- పారిస్ ఒలింపిక్స్-2024, పారాలింపిక్స్‌లో భారత మహిళలు అద్భుతంగా రాణించారు. ఈ మేరకు దేశానికి లభించిన 6 పతకాల్లో 2, పారాలింపిక్స్‌లో 29కిగాను 11 వంతున వారు సాధించారు.

### కొత్త చరిత్ర

- పారాలింపిక్ గేమ్స్ చరిత్రలో 2 స్వర్ణ పతకాలు గెలుచుకున్న తొలి భారత మహిళగా అవనీ లేఖరా రికార్డు సృష్టించారు.
- భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు 2025లో తొలి మహిళల టీ20 ప్రపంచ కప్ కైవసం చేసుకుని కొత్త చరిత్ర సృష్టించింది.
- భారత షట్లర్ పీవీ సింధు టోక్యో ఒలింపిక్స్-2020లో చరిత్ర సృష్టించారు.
- అలాగే పారిస్ ఒలింపిక్స్-2024లో రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్న తొలి భారత మహిళా షూటర్గా మను భాకర్ చరిత్ర సృష్టించారు.

సాయుధ దళాల్లోని మహిళా అధికారుల సంఖ్య 3,000 నుంచి 11,000 దాటింది... అంటే– దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఆ మేరకు ఫైటర్ పైలట్లు, లెఫ్టినెంట్ జనరళ్లు, యూనిట్ కమాండర్ల వంటి కీలక సారథ్య స్థానాల్లో వారు దేశమాత సేవలో ఉన్నారు. సైనిక పాఠశాలలతోపాటు జాతీయ రక్షణ అకాడమీలో మహిళల ప్రవేశానికి తలుపులు తెరవడంతో మార్పు వెల్లువెత్తింది. తద్వారా అనేకమంది యువతులకు రక్షణ రంగంలో ప్రవేశించే అవకాశం లభిస్తోంది.

### మహిళా సాధికారత ఒక ప్రతిజ్ఞగా మారితే...

దేశ పురోగమనంలో నారీశక్తి పాత్రను 'నారీశక్తి వందన్ అధినియమ్' నిర్వచిస్తుంది. ఇది 2047 దాకా కొనసాగే అమృత కాలంలో 'వికసిత భారత్' సంకల్ప సాకారానికి ఓ కీలక మలుపుగా నిరూపితం కావడం ఖాయం. మహిళా సాధికారతకు కొత్త దిశను నిర్దేశించేందుకు ఇది సిద్ధంగా ఉంది. 'నవ భారత్'ను రూపుదిద్దడంలో చారిత్రక మహిళా సారథ్యానికి ఇది గుర్తింపునిస్తుంది. అంతిమంగా యావత్ ప్రపంచానికీ ఇదొక స్ఫూర్తిగా నిలుస్తుంది.. వాస్తవికార్థంలో 140 కోట్ల దేశ జనాభాలోని 50 శాతం 'మాతృశక్తి'కి ఇదొక నివాళి. ఆ మేరకు "మహిళా సారథ్యాన ప్రగతి" భావనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ సమాజానికి బహూకరించారు. జి-20కి భారత్ అధ్యక్షత సమయంలో మన 'మాతృశక్తి', కుమార్తెలు దేశ విధివిధానాలలో పాలుపంచుకోవడమే కాకుండా, వాటి వాస్తవ రూపకల్పనలో తమదైన సముచిత స్థానం పొందగలరని భారత్ ప్రపంచానికి రుజువు చేసింది. మహిళా సాధికారత కేంద్ర ప్రభుత్వానికి కేవలం రాజకీయ అంశం కాదు... అదొక గంభీర ప్రతిన. ప్రధానమంత్రి మోదీ లోగడ గుజరాత్

## 'వుమనియా' కార్యక్రమం...
## మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెట్ సౌలభ్య కల్పన

- వుమనియా అనేది సార్వజనీనత కేంద్రక కార్యక్రమం. దీనికింద మహిళల సారథ్యంలోని సూక్ష్మ-చిన్నతరహా సంస్థల (ఎంఎస్ఈ) ధ్రువీకరణ సహా తగు పత్రాల సమర్పణ సహిత డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ వేదికలో చేరుస్తారు.
- ఈ వేదిక ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయ సంఘాలు (ఎస్‌హెచ్‌జిల) తమ ఉత్పత్తులను 'జీఈఎం' పోర్టల్ ద్వారా నేరుగా ప్రభుత్వ కొనుగోలు సంస్థలకు విక్రయించవచ్చు.
- హస్తకళలు, చేనేత, జనపనార, కొబ్బరి పీచు, గృహ-కార్యాలయ అలంకరణ వస్తు సామగ్రి వంటి నిర్దిష్ట కేటగిరీల కిందకు వచ్చే ఉత్పత్తులను ఈ కార్యక్రమం కింద కొనుగోలు చేస్తారు.
- ఇది మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెట్లో మెరుగైన గుర్తింపునిచ్చే ఈ కార్యక్రమం. క్రయవిక్రేతల నడుమ పారదర్శక సమాచార ఆదానప్రదానం ద్వారా దళారుల బెడదను నిరోధిస్తుంది.
- దేశవ్యాప్తంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2,10,000 మందికి పైగా మహిళా సూక్ష్మ పారిశ్రామికవేత్తలు 'జీఈఎం' పోర్టల్లో నమోదు చేసుకుని, 13.7 లక్షల ఆర్డర్లను అందుకున్నారు.



ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి ఉదాహరణ ఒకటి ఆయన నిబద్ధతకు గీటురాయిగా నిలుస్తుంది. ఎలాగంటే– ఆ రాష్ట్ర సచివాలయ సిబ్బంది కుమార్తెల విద్య కోసంఆయన తన పూర్తి జీతాన్ని విరాళంగా అందజేశారు. అలాగే, తనకు లభించిన వివిధ బహుమతులు, జ్ఞాపికల వేలం ద్వారా వచ్చిన సొమ్మును కూడా ఇచ్చేశారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు నాయకుడిగా... సామాజిక మాధ్యమ వేదికలన్నింటిలోనూ భారీ సంఖ్యలో అభిమానులు కలిగిన వ్యక్తిగా... వ్యక్తిగత సామాజిక మాధ్యమ ఖాతాలను ఒక రోజంతా ఏడుగురు మహిళలకు పూర్తి స్థాయిలో అప్పగించడం ఎలాంటి అనుభవమో ఒకసారి ఊహించుకోండి! అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 2019, 2025 సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ట్విట్టర్ ఖాతా నియంత్రణను ఏడుగురు మహిళలకు అప్పగించారు. ఆ విధంగా తన సామాజిక మాధ్యమ ఉనికిని నారీశక్తి స్ఫూర్తి చేతిలో పెట్టారు. మాటకు, చేతకు మధ్యగల ఈ అద్భుత పొంతనే నేటి 'నవ భారత్'లోని మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తోంది.

మహిళా సాధికారతే నేడు దేశానికి నిస్సందేహంగా అత్యంత ప్రాధాన్యాంశం. భారత మహిళల ప్రతిభ, సామర్థ్యాలను దేశంలో ప్రతి ఒక్కరూ గుర్తించి, గౌరవిస్తున్నారు. మన పురోగామి ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక లబ్ధిదారులుగానే కాకుండా వృద్ధి వేగం పెంపులో అపార కృషి ద్వారా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. అంకుర సంస్థల ప్రపంచం నుంచి అంతరిక్ష రంగం దాకా ప్రతిచోటా తమదైన ముద్ర వేస్తున్నారు. క్రీడా రంగంలో తమ ఆధిపత్యం చాటుకోవడమే కాకుండా సాయుధ దళాల్లోనూ విశేషంగా రాణిస్తున్నారు. దేశ ప్రగతి ప్రస్థానంలో సగర్వంగా భుజం కలిపి ముందడుగు వేస్తున్నారు. దేశాన్ని 2047 నాటికి 'వికసిత భారత్'గా తీర్చిదిద్దాలంటే శరవేగంగా పురోగమించడం, పౌరుల సంపూర్ణ సామర్థ్యాన్ని జాతీయ ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకోవడం అత్యావశ్యకం. ఈ లక్ష్య సాధనలో భారీ సంకల్పాలతో, వాటిని సాకారం చేసుకునేలా మన కుమార్తెలను ఉత్తేజితులను చేయాలి. ఆ క్రమంలో అడుగడుగునా వారికి అండగా నిలవడం చాలా ముఖ్యం. భయానికి, వివక్షకు తావులేని వాతావరణంలో దేశ పురోగమనం కోసం మహిళలు అత్యుత్తమ రీతిలో సహకరించగలరు.

ప్రస్తుత అమృత కాలం నేపథ్యంలో చారిత్రక చొరవ ద్వారా ప్రభుత్వం తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. నారీశక్తికి సముచిత గౌరవమిస్తూ కొత్త పార్లమెంట్ భవనంలో తొలి బిల్లుగా మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రవేశపెట్టింది. శాసనపరంగా చేపట్టిన ఈ చర్యను వాస్తవ రూపంలోకి తెస్తామని ప్రతినబూనింది. భారత 'ప్రధాన సేవకుడు'.. నిజమైన కర్మయోగి, అంకితభావంగల కార్యసాధకుడుగా నరేంద్ర మోదీ సారథ్యాన ప్రజాస్వామ్య ప్రస్థానంలో నూతనాధ్యాయం లిఖించడానికి దేశం కట్టుబడి ఉంది. ఎందుకంటే– భారత ఇతిహాసాల ప్రబోధం, మన సంస్కృతి సారాంశం ఇదే...

"यत्र नार्यस्तु पूज्यन्ते रमन्ते तत्र देवताः
यत्रैतास्तु न पूज्यन्ते सर्वास्तत्राफलाः क्रियाः




# మహిళా రిజర్వేషన్

## మీ సందేహాలన్నిటికీ సమాధానాలివే

**కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 16న ఏయే బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది?**

- రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు-2026.
- డీలిమిటేషన్ బిల్లు-2026.
- కేంద్రపాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు-2026.

**ప్ర ఈ మూడు బిల్లులను సరిగ్గా ఈ సమయంలోనే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ప్రవేశపెట్టింది?**

జ ఈ ఏడాది (2026) తర్వాత నిర్వహించే జనగణన అనంతరం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రాతిపదికగా మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాలన్నది 'నారీశక్తి వందన్ అధినియమ్' నిర్దేశం. కానీ, అప్పటిదాకా ఆగితే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రయోజనం దక్కే అవకాశం ఉండదు. అందుకే, దేశ జనాభాలో సగభాగమైన నారీశక్తికి ఈ హక్కును వీలైనంత త్వరగా దఖలుపరచడం లక్ష్యంగా 2026 జనగణన అనంతర పునర్విభజన ప్రక్రియ నుంచి దీన్ని వేరుచేయాలని ప్రభుత్వం భావించింది.

**ప్ర నారీ శక్తి వందన్ అధినియమ్‌తో పునర్విభజన అంశాన్ని ఎందుకు ముడిపెట్టారు? సీట్ల సంఖ్యలో ఇంత గణనీయ పెరుగుదలను ప్రభుత్వం ఎందుకు ప్రతిపాదిస్తోంది?**

జ పునర్విభజన అంటే ఎన్నికల నియోజకవర్గాల సరిహద్దుల మార్పు. నారీశక్తి వందన్ అధినియమ్ సమర్థంగా అమలు కావాలంటే పునర్విభజన అవశ్యం. లోక్‌సభలోని స్థానాల సంఖ్యను 1976లో 550గా నిర్ణయించారు. అంతకుముందు 1971లో దేశ జనాభా సుమారు 54 కోట్లు కాగా, నేడు 140 కోట్లకు చేరింది. అందుకే లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కి పెంచడం అత్యంత కీలకం. తద్వారా పార్లమెంటులో ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం లభిస్తుంది.

**ప్ర ఈ మూడు బిల్లులు సభలో ఆమోదం పొంది ఉంటే దేశానికి చేకూరే ప్రయోజనాలేమిటి?**

జ ఈ మూడు బిల్లులూ ఆమోదం పొంది ఉంటే- రాష్ట్రపతి సమ్మతితో అవి చట్టాలుగా రూపొందేవి. అటుపైన దేశంలోని మహిళలు 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి 33 శాతం రిజర్వేషన్ పొందడం ద్వారా తమ చిరకాల హక్కును సాకారం చేసుకోగలిగేవారు.

**ప్ర డీలిమిటేషన్ కమిషన్ చట్ట సవరణ ద్వారా ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందాలని చూసిందా.. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తుండగా ఈ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టింది.. తమిళనాడు లేదా పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభ ఎన్నికలపై దీని ప్రభావం ఏమైనా ఉంటుందా?**

జ డీలిమిటేషన్ కమిషన్ చట్టానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సవరణలూ చేయలేదు.. దాన్ని యథాతథంగా ఉంచింది. పార్లమెంటరీ ఆమోదం, రాష్ట్రపతి అంగీకారంతోనే డీలిమిటేషన్ కమిషన్ సిఫారసులు అమల్లోకి వచ్చి ఉండేవి. దేశంలో 2029 నాటికి ప్రస్తుత చట్టం, సరిహద్దుల ప్రాతిపదికగానే అన్ని ఎన్నికలనూ నిర్వహిస్తారు కాబట్టి, తమిళనాడు లేదా పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ప్రస్తుత ఎన్నికలపై ఈ ప్రక్రియ ప్రభావం ఏమీ ఉండదు.

**ప్ర లోక్‌సభ సీట్ల సంఖ్యను 850కి పెంచాలన్న ప్రతిపాదన వెనుక ప్రధాన కారణాలు, హేతుబద్ధత ఏమిటి?**

**జ** జనాభా దామాషాలో నియోజకవర్గాల సంఖ్య పెంపు సూత్రమే దీనికి ప్రాతిపదిక. తద్వారా ఏకరీతిలో 50 శాతం పెంపు ద్వారా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల దామాషా ప్రాతినిధ్యం ప్రస్తుత స్థాయిలో.. యథాతథంగానే కొనసాగేది. ఈ సూత్రం ఆధారంగా లోక్‌సభ స్థానాలు 543 నుంచి సుమారు 815కు పెరుగుతాయి. అందుకే, ఈ గరిష్ఠ పరిమితిని 550 నుంచి 850 వరకు పెంచుతూ ప్రతిపాదించింది.



**ప్ర జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన రాష్ట్రాలకు కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదన నష్టం కలిగించి ఉండేదా?**


**జ** లేదు... జనాభా పెరుగుదలను సమర్థంగా నియంత్రించిన రాష్ట్రాలకు కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదన ఎలాంటి నష్టాన్ని కలిగించదు. ఎందుకంటే- అన్ని రాష్ట్రాలకూ దామాషా సీట్ల పెంపు (50 శాతం)ను నిర్దేశించే నిబంధన ఒకటుంది. అందువల్ల వారి ప్రాతినిధ్య శాతంలో తగ్గుదలకు బదులు ప్రతి రాష్ట్రం వాటా స్థిరంగా ఉండేది లేదా స్వల్పంగా పెరిగేది.


**ప్ర కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదన షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రాతినిధ్యానికి.. హక్కులకు హాని కలిగించి ఉండేదా?**


**జ** మన రాజ్యాంగం కాలానుగుణంగా నియోజకవర్గ పునర్విభజనకు వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియ ద్వారానే షెడ్యూల్డ్ కులాలు, తెగలు సహా సమాజంలోని వివిధ వర్గాలకు స్థానాల పునఃకేటాయింపు, పెంపు ఉంటాయి. ఈ మూడు బిల్లులకూ ఆమోదం లభించి ఉంటే- సుమారు 850 మంది సభ్యులతో కూడిన సభలో రిజర్వేషన్ సీట్ల సంఖ్య 131 నుంచి దాదాపు 205కి పెరిగి ఉండేది. దీనివల్ల షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రాతినిధ్యంతోపాటు హక్కులు ఏమాత్రం తగ్గవు సరికదా... పెరిగి ఉండేవి.

**ప్ర కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదన దక్షిణ భారతం లేదా చిన్న రాష్ట్రాలకు నష్టం కలిగించి ఉండేదా?**

**జ** లేదు... అన్ని రాష్ట్రాలకూ ఒకేరకంగా 50 శాతం మేర నియోజకవర్గాల సంఖ్య పెరిగి ఉండేది. దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యంలో ఎలాంటి తగ్గుదల ఉండదు. కింది పట్టికలో చూపినట్లుగా, దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 23.76 శాతం సీట్లున్నాయి. బిల్లుకు ఆమోదం లభించి ఉంటే- ఈ వాటా సుమారు 23.87 శాతానికి పెరిగేది. ఉదాహరణకు॥ తమిళనాడుకు కేటాయించిన సీట్లు కూడా ఇదే నిష్పత్తిలో పెరుగుతాయి కాబట్టి, ఆ రాష్ట్రానికి ఏ నష్టమూ వాటిల్లదు.





**ప్ర** **ప్రతిపక్షం పదేపదే డిమాండ్ చేస్తున్నా, మహిళా రిజర్వేషన్ పరిధిలో ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటాను ఎందుకు చేర్చలేదు?**

**జ** మన రాజ్యాంగంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు వీలు కల్పించే నిబంధనేదీ లేదు. రాజ్యాంగ నిర్దేశం మేరకు సామాజిక, ఆర్థిక వెనుకబాటు ప్రమాణాలపైనే రిజర్వేషన్ విధానాలు ఆధారపడి ఉంటాయి.

**ప్ర** **మహిళా రిజర్వేషన్ చట్టం 2023లోనే వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం 2029 వరకూ వాయిదా వేయకుండా వెంటనే... 2024 సార్వత్రిక ఎన్నికలలో... అంతేగాక 2011 జనగణన ప్రకారం ఎందుకు అమలు చేయలేదు?**



**జ** రిజర్వేషన్ల అమలుకు డీలిమిటేషన్ ఒక ముందస్తు అవసరం. ఇదొక విస్తృత సంప్రదింపుల సహిత సమగ్ర ప్రక్రియ. ఇది పూర్తి కావాలంటే సుమారు రెండేళ్లు పడుతుంది. కాబట్టి, మహిళా రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమం చేసే లక్ష్యంతో డీలిమిటేషన్ బిల్లు సహా ఈ మూడు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

**ప్ర** **మహిళా రిజర్వేషన్‌ను 2024 సార్వత్రిక ఎన్నికలలో అమలు చేయరాదని నిర్ణయించినప్పుడు, 2023లోనే ఆ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టారు?**

**జ** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన 2023లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టింది. ఇది కొత్త పార్లమెంట్ భవనంలో తొలి బిల్లుగా ఉభయసభల్లో ఏకగ్రీవ ఆమోదం పొందింది. దీనికి అన్ని వర్గాల మద్దతు లభించిన నేపథ్యంలో 'నారీశక్తి వందన్ అధినియమ్' పార్లమెంటు ఆమోదం, రాష్ట్రపతి సమ్మతితో చట్టంగా రూపుదాల్చింది.

**ప్ర** **కుల గణనను వాయిదా వేయడం కోసమే ప్రభుత్వం ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టిందా?**

**జ** కులగణన కోసం ప్రభుత్వం మూడు నెలల కిందటే నిర్దిష్ట వ్యవధితో ఆ ప్రక్రియను ప్రారంభించింది. అందువల్ల, దాన్ని వాయిదా వేసే అంశమే తలెత్తదు. ప్రస్తుత గణతంత్ర గణన విధానం ప్రకారం- తొలుత కుటుంబాల గణన, ఆ తర్వాత వ్యక్తుల గణన సమయంలో కుల సంబంధిత సమాచారం కూడా సమగ్రంగా సేకరించి, నమోదు చేస్తారు.

**ప్ర** **మహిళా రిజర్వేషన్‌ను జమ్మూకాశ్మీర్, ఢిల్లీ, పుదుచ్చేరి వంటి కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపజేసే దిశగా ప్రత్యేక 'కేంద్రపాలిత ప్రాంతాల బిల్లు'ను ఎందుకు ప్రవేశపెట్టారు?**

**జ** జమ్మూకాశ్మీర్, ఢిల్లీ, పుదుచ్చేరి శాసనసభలు వేర్వేరు 'కేంద్రపాలిత ప్రాంత చట్టాల' పరిధిలోకి వస్తాయి. కాబట్టి, వాటి శాసనసభలలో మహిళలకు 38, 23, 10 వంతున నియోజకవర్గాల కేటాయింపు దిశగా ఈ సాంకేతిక సవరణ అవసరమని ప్రభుత్వం భావించింది. అందుకే, 'కేంద్రపాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లు'ను ప్రవేశపెట్టింది.



దేశ ప్రజలనుద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం

# “దేశంలోని ప్రతి మహిళకూ ఇదే నా వాగ్దానం...

## మహిళా రిజర్వేషన్ల మార్గంలో ప్రతి అవరోధాన్నీ మేం తొలగిస్తాం”

*నారీశక్తి వందన్ సవరణ ఎవరి నుంచీ.. ఏదీ లాగేసుకోవడానికి ఉద్దేశించినది కాదు.. దేశంలోని మహిళలకు వారి హక్కులు దఖలు పరిచే అవిరళ కృషికి ఇదొక నిదర్శనం. ఇది తక్షణావసరం మాత్రమే కాదు... వికసిత భారత్ దిశగా దేశాన్ని సమున్నత శిఖరాలకు చేర్చే మహిళా సామర్థ్యానికి బలమైన పునాది. అలాగే, ఇది రాజకీయ ఎత్తుగడ కూడా కాదు.. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయం. కానీ, లోక్‌సభలో సంఖ్యాబలం లేనందున ఈ ప్రయత్నం స్తంభించింది. జాతీయ విధానంపై రాజకీయ క్రీనీడ కమ్ముకోవడంతో ఆవేదనకు గురైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ- ఏప్రిల్ 18న దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజానీకంతోపాటు మహిళలందరితో తన భావోద్వేగాన్ని ఈ సందర్భంగా ఆయన పంచుకున్నారు. అదే సమయంలో మహిళా రిజర్వేషన్ల మార్గంలో ఎదురయ్యే ప్రతి అవరోధాన్నీ తొలగిస్తామని వారికి వాగ్దానం చేశారు. ఈ ప్రసంగంలోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి:*

**పార్టీ ప్రయోజనాల కన్నా జాతీయ ప్రయోజనాలే మాకు మిన్న:** జాతీయ ప్రయోజనాలకే మేం అత్యధిక ప్రాధాన్యమిస్తాం. కానీ, కొందరికి పార్టీ ప్రయోజనాలే సర్వమైనపుడు.. దాని పర్యవసానాలను నారీశక్తి, జాతీయ ప్రయోజనాలు భరించాల్సి వస్తుంది. ఈసారి కూడా అదే పరిణామం పునరావృతమైంది. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, సమాజ్‌వాదీ వంటి పార్టీల స్వార్థ రాజకీయాలు దేశ మహిళా శక్తికి హానిచేశాయి.

**మహిళలు అవమానాన్ని ఎంతమాత్రం ఉపేక్షించరు:** మహిళల ప్రయోజనాలకు పెద్దపీట వేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రతిపాదన ఓడిపోతే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ వంటి అనువంశిక పార్టీలు బల్లలు చరచి వికృతానందం పొందాయి. వారు చరుపులు బల్లలమీద కాదు... మహిళల మర్యాద, ఆత్మగౌరవాలపైనే! మహిళలు దేన్నయినా మరచిపోతారు గానీ, అవమానాన్ని ఎంతమాత్రం ఉపేక్షించరు. పార్లమెంటులో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల దుష్ప్రవర్తన ప్రతి మహిళ హృదయాన్ని చిరకాలం చీకాకు పెడుతూనే ఉంటుంది.

**రాజ్యాంగ రూపకర్తలను అవమానించిన ప్రతిపక్షం:** పార్లమెంటులో నారీశక్తి వందన్ సవరణను వ్యతిరేకించిన పార్టీలకు నేనివాళ స్పష్టంగా చెబుతున్నాను.. మీరంతా మహిళా శక్తిని తక్కువగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత 21వ శతాబ్దపు మహిళలు దేశంలో చోటుచేసుకునే ప్రతి సంఘటనను గమనిస్తూ... అందుకు కారకులైన వారి ఉద్దేశాలను గ్రహిస్తూ.. వాస్తవాలను పూర్తిగా అర్థం చేసుకున్నారనే సత్యాన్ని విస్మరిస్తున్నారు. మహిళా రిజర్వేషన్‌ను వ్యతిరేకించడం ద్వారా చేసిన పాపానికి ప్రతిపక్షం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. చివరకు రాజ్యాంగ రూపకర్తల మనోభావాలను కూడా ఈ పార్టీలు అవమానించాయి. కాబట్టి, ప్రజలు విధించే శిక్ష నుంచి వారెంతమాత్రం తప్పించుకోలేరు.

**ఈ బిల్లు ఇచ్చేదే తప్ప లాగేసుకునేది కాదు:** నారీశక్తి వందన్ సవరణ ఎవరి నుంచీ... ఏదీ లాగేసుకోవడానికి ఉద్దేశించినది కాదు.. ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఇవ్వడమే దాని లక్ష్యం. అందరికీ మేలు చేయడమే ఈ సవరణ ధ్యేయం. నాలుగు దశాబ్దాలుగా స్తంభించిన మహిళల హక్కును 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి ఇవ్వడానికే ఈ సవరణ తెచ్చాం. ఇదొక మహత్తర ప్రయత్నం.. 21వ శతాబ్దపు భారత మహిళలకు కొత్త అవకాశాలు కల్పించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే దిశగా ఎదురయ్యే అవరోధాలను తొలగించడానికి అంకితమైన మహా యజ్ఞమిది!



**‘నారీశక్తి వందన్’ సవరణ నేటి తక్షణావసరం:** దేశంలో ఉత్తరం, దక్షిణం, తూర్పు, పశ్చిమం అనే తేడాలేవీ లేకుండా ప్రతి రాష్ట్రం బలాన్ని సమానంగా పెంచడంలో భాగమే ఈ సవరణ. పార్లమెంటులో ప్రతి రాష్ట్రం గళానికి మరింత బలం చేకూర్చే ప్రయత్నమిది. చిన్నదైనా-పెద్దదైనా, జనాభా తక్కువైనా-ఎక్కువైనా.. ప్రతి రాష్ట్రం బలాన్ని దామాషా నిష్పత్తిలో పెంచే కృషి ఇది. అయితే, నిజాయితీగా చేసిన ఈ కృషిని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పార్లమెంటులో భ్రూణహత్య చేశాయి. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు ఈ పాతకానికి ఒడిగట్టాయి. ఇది దేశ రాజ్యాంగంపై నేరానికి పాల్పడటమే... దేశంలోని మహిళా శక్తి వ్యతిరేక నేరమే!

**ఒక అవకాశం వృథా... మహిళలకు చేయూతలో వైఫల్యం:** కాంగ్రెస్ దశాబ్దాల నాటి తన తప్పును తానే సరిదిద్దుకుంటుందని ఆశించాను. కాంగ్రెస్ తన పాపాలకు పశ్చాత్తాపం చెందుతుదని భావించాను. అయితే, మహిళలకు అండగా నిలిచి చరిత్ర సృష్టించే అవకాశాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. దేశంలోని చాలా

ప్రాంతాల్లో కాంగ్రెస్ తన ఉనికిని ఇప్పటికే కోల్పోయింది. ప్రాంతీయ పార్టీల ఉత్కర్షతో కాంగ్రెస్ ఒక పరాన్నజీవిలా మనుగడ సాగిస్తోంది. వాస్తవానికి ప్రాంతీయ పార్టీలు బలపడటం కాంగ్రెస్‌కు ఎంతమాత్రం ఇష్టం ఉండదు. కాబట్టే, ఈ సవరణను వ్యతిరేకించేలా చేసి, అనేక ప్రాంతీయ పార్టీల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడానికి కాంగ్రెస్ రాజకీయంగా కుట్రచేసింది.

**కుటుంబ పార్టీలలో భయం:** నారీశక్తి వందన్ చట్టానికి వ్యతిరేకత వెనుక అసలైన కారణం ఈ కుటుంబ ప్రాధాన్య పార్టీల భయమే. మహిళలకు సాధికారత సిద్ధిస్తే తమ నాయకత్వం ప్రమాదంలో పడుతుందని అవి ఆందోళన చెందుతున్నాయి. తమ కుటుంబాలకు చెందని మహిళలు ముందడుగు వేయడాన్ని అవి ఎన్నటికీ సహించలేవు. వాటిలో అభద్రత భావన అంతగా పేరుకుపోయింది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మహిళలకు మరిన్ని సీట్లు లభించి, వారి హోదా పెరుగుతుంది. అందుకే, అవి నారీశక్తి వందన్ సవరణను వ్యతిరేకించాయి. ఈ పాపానికిగాను కాంగ్రెస్‌ను, దాని మిత్రపక్షాలను దేశంలోని మహిళా శక్తి ఏనాటికీ మన్నించదు.

**నియోజకవర్గాల పునర్విభజనపై తప్పుదోవ పట్టించే సమాచార వ్యాప్తి:** నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు నిరంతరం.. పదేపదే అవాస్తవాలు వల్లిస్తున్నాయి. ఈ సాకుతో వారు చీలిక జ్వాలను రగిలించేందుకు యత్నిస్తున్నారు. ఎందుకంటే– "విభజించి పాలించు" రాజకీయం కాంగ్రెస్‌కు బ్రిటిష్ హయాం నుంచి వారసత్వంగా సంక్రమించింది. ఇప్పటికే 70 ఏళ్లు దాటినా కాంగ్రెస్ నేటికీ ఆ మార్గంలోనే నడుస్తోంది. దేశంలో విభజన భావజాలాన్ని కాంగ్రెస్ సదా రెచ్చగొడుతూనే ఉంది. తదనుగుణంగానే నియోజకవర్గాల పునర్విభజన కొన్ని రాష్ట్రాలకు హాని చేస్తుందనే అబద్ధాన్ని మాటిమాటికీ వల్లెవేస్తోంది! అయితే, ఏ రాష్ట్రానికీ భాగస్వామ్య నిష్పత్తిలో మార్పు ఉండదని, ఎవరి ప్రాతినిధ్యమూ తగ్గదని తొలి రోజు నుంచే ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి, అన్ని రాష్ట్రాల నియోజకవర్గాలు సమాన నిష్పత్తిలో పెరుగుతాయని వివరించింది.

**ప్రతికూల రాజకీయాలు:** మహిళా రిజర్వేషన్‌ను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ మరోసారి ఒక వాస్తవాన్ని నిరూపించుకుంది. కాంగ్రెస్ సంస్కరణల వ్యతిరేక పార్టీ... 21వ శతాబ్దపు వికసిత భారత్ దిశగా సముచిత నిర్ణయాలు లేదా సంస్కరణలు అవసరమైనా.. దేశం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా– కాంగ్రెస్ వాటిని వ్యతిరేకిస్తుంది.. తిరస్కరిస్తుంది.. అడ్డుకుంటుంది. ఇదీ కాంగ్రెస్ చరిత్ర.. ఇవీ కాంగ్రెస్ ప్రతికూల రాజకీయాలు.

**ప్రతి సంస్కరణనూ వ్యతిరేకించడమే ప్రతిపక్షాల ఏకైక విధానం:** జన్‌ధన్–ఆధార్–మొబైల్ త్రయాన్ని వ్యతిరేకించింది ఈ కాంగ్రెస్ పార్టీయే. ఇదే కాంగ్రెస్ డిజిటల్ చెల్లింపులను వ్యతిరేకించింది. ఈ కాంగ్రెస్ పార్టీయే జీఎస్టీని వ్యతిరేకించింది. సాధారణ కేటగిరీలో పేదలకు రిజర్వేషన్లను కాంగ్రెస్ వ్యతిరేకించింది. ముమ్మారు తలాఖ్ నిషేధ చట్టాన్నీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. జమ్మూకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దునూ కాంగ్రెస్ వ్యతిరేకించింది. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని మన రాజ్యాంగం, న్యాయస్థానాలు నిర్దేశించినా కాంగ్రెస్ దాన్నీ వ్యతిరేకించింది. సంస్కరణల ప్రస్తావన వచ్చినపుడల్లా– కాంగ్రెస్ ప్లకార్డులతో నిరసనలకు తయారవుతుంది. దేశాన్ని బలోపేతం చేసే ఏ పనికైనా అడ్డంకులు సృష్టించడానికి కాంగ్రెస్ తన పూర్తి శక్తిని ప్రయోగిస్తుంది. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక'నూ కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమివేయాలన్నా కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక ప్రక్షాళనను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. వక్ఫ్ బోర్డులో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. శరణార్థులకు భద్రత కల్పించే 'సీఏఏ' చట్టాన్ని కూడా కాంగ్రెస్ వ్యతిరేకించింది. అవాస్తవాలు చెబుతూ, వదంతులు వ్యాపింపజేస్తూ దేశంలో అల్లకల్లోలం సృష్టించింది. మావోయిస్టు–నక్సలైట్ హింసను అంతం చేయడంలో దేశం కృషికి కాంగ్రెస్ అడ్డుపడుతోంది. కాంగ్రెస్ పార్టీది ఎప్పుడూ ఒకేఒక పద్ధతి... అదేమిటంటే– సంస్కరణలు తెచ్చినప్పుడల్లా అవాస్తవాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించడమే. కాంగ్రెస్ సదా ఇలాంటి ప్రతికూల మార్గంలోనే పయనిస్తుంది... చరిత్రే ఇందుకు ప్రత్యక్ష సాక్షి!



**నారీశక్తి ఆశీస్సులు నూటికి నూరు శాతం మాకే!**
ఈ బిల్లును ఆమోదించడానికి అవసరమైన 66 శాతం ఓట్లు నేడు మాకు లభించకపోయినా... దేశంలోని మహిళల ఆశీర్వాదాలు నూటికి నూరు శాతం మాకే దక్కాయని నాకు తెలుసు. దేశంలోని ప్రతి మహిళకు నేనిదే హామీ ఇస్తున్నాను... మహిళా రిజర్వేషన్ల మార్గంలో ఎదురయ్యే ప్రతి అడ్డంకినీ మేం తొలగిస్తాం. మా ధైర్యం అపారం... మా సంకల్పం అకుంఠితం... మా నిశ్చయం అచంచలం...

**ఆలస్యం చేయడం.. అడ్డుపడటం.. తప్పుదోవ పట్టించడమే' వారి ధోరణి:** దేశానికి అవసరమయ్యే ఏ నిర్ణయాన్నయినా కాంగ్రెస్ మరుగున పడేలా చేస్తుంది. కాంగ్రెస్ వైఖరి కారణంగా భారత్ సామర్థ్యానికి తగిన ప్రగతి శిఖరాలను అందుకోలేకపోయింది. భారత్ సహా ప్రపంచంలోని అనేక దేశాలకు ఒకేసారి స్వాతంత్ర్యం రాగా, ఆ దేశాలలో అధికశాతం ఇవాళ మనకన్నా ముందున్నాయి. మన దేశం వెనుకబాటుకు కారణం– కాంగ్రెస్ ప్రతి సంస్కరణనూ అడ్డుకోవడమే. "ఆలస్యం చేయడం.. అడ్డుపడటం.. తప్పుదోవ పట్టించడమే కాంగ్రెస్ సూత్రం. ఇదే ఆ పార్టీ పని సంస్కృతి! పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాల పరిష్కారాన్ని కాంగ్రెస్ ఆలస్యం చేసింది. పాకిస్థాన్‌తో జల పంపిణీ వివాదాలను కాంగ్రెస్ ఆలస్యం చేసింది. ఓబీసీ రిజర్వేషన్‌పై నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్లపాటు ఆలస్యం చేసింది. సైనికులకు 'ఒకే ర్యాంకు–ఒకే పెన్షన్' పథకాన్ని కాంగ్రెస్ 40 ఏళ్లపాటు ఆలస్యం చేసింది.

**మహిళా రిజర్వేషన్‌పై మా ప్రతిజ్ఞను నెరవేరుస్తాం:** మహిళా రిజర్వేషన్‌ను వ్యతిరేకించే పార్టీలేవైనా, పార్లమెంటులో.. శాసనసభల్లో నారీశక్తి భాగస్వామ్యాన్ని ఎన్నటికీ అడ్డుకోలేవు. ఇది కేవలం కాలయాపన చేసే ప్రయత్నం. మహిళా శక్తి సాధికారతపై మా సంకల్పం చెక్కుచెదరలేదు. నిన్న మాకు సంఖ్యాబలం చాలకపోయి ఉండవచ్చు... దానర్థం మేం ఓడిపోయామని కాదు. మా మనోబలం అజేయం.. మా కృషి ఎన్నటికీ ఆగదు.. మా ప్రయత్నానికి విరామం ఉండదు.. ముందుముందు మాకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి. జనాభాలో సగభాగమైన మహిళా లోకం కోసం... దేశ భవిష్యత్తు కోసం ఈ సంకల్పాన్ని మేం సాకారం చేసి తీరుతాం.

*ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం పూర్తిగా చూడటం కోసం 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి.*

# 2026 ఖరీఫ్ పంట కాలానికి ఎరువుల రాయితీ
# జైపూర్ మెట్రో విస్తరణకు ఆమోదం

***రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 2026 ఖరీఫ్ పంట కాలానికి గాను ఫాస్ఫటిక్, పొటాషిక్ (పీ అండ్ కే) ఎరువులపై పోషకాధారిత రాయితీ ధరలకు సంబంధించిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రైతులకు అందుబాటు ధరల్లో ఎరువులను అందించడం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని మెట్రో ప్రాజెక్టు రెండో దశకు కూడా ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వల్ల నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పట్టడమే కాకుండా పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టుతో స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు కూడా లభించనున్నాయి. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన -III (పీఎంజీఎస్ వై-III) పథకాన్ని మార్చి 2028 వరకు పొడిగించడంతోపాటు అనేక ఇతర కీలక ప్రతిపాదనలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.***



“ప్రపంచ సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, మన రైతు సోదరసోదరీల సంక్షేమానికి మన ప్రభుత్వం ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఈ దిశగా 2026 ఖరీఫ్ పంట కాలానికి పోషకాధారిత సబ్సిడీల పెంపునకు ఆమోదం లభించింది. మన అన్నదాతలకు మునుపటిలాగే తక్కువ ధరలకు ఎరువులు అందేలా ఈ నిర్ణయం భరోసానిస్తుంది” - *ప్రధానమంత్రి నరేంద్ర మోదీ*

**నిర్ణయం: 2026 ఖరీఫ్ కాలానికి సంబంధించి ఫాస్ఫటిక్, పోటాషిక్ ఎరువులపై పోషకాధారిత రాయితీ (ఎన్ బీఎస్) ధరలకు ఆమోదం లభించింది.**

**ప్రయోజనం:** రైతులకు ఎరువులు రాయితీతో కూడిన, అందుబాటు ధరలకు లభించేలా ప్రభుత్వం భరోసా ఇస్తోంది.

- డీఏపీ, ఎన్ పీకేఎస్ తో సహా ఫాస్ఫేటిక్, పొటాషిక్ ఎరువులు రైతులకు మునుపటిలాగే తక్కువ ధరలకే లభిస్తాయి.

- 2026 ఖరీఫ్ కాలానికి సంబంధించి తాత్కాలిక బడ్జెట్ అవసరం. దీనికోసం ప్రభుత్వం సుమారు రూ. 41,533.81 కోట్లు ఖర్చు చేయనుంది. ఇది 2025 ఖరీఫ్ నాటి బడ్జెట్ కంటే సుమారు రూ. 4,317 కోట్లు ఎక్కువ.

**నిర్ణయం: జైపూర్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం. 41 కిలోమీటర్ల పొడవైన ఉత్తర-దక్షిణ మార్గంలోని ఈ కారిడార్ అంచనా వ్యయం రూ. 13,037.66 కోట్లు.**

**ప్రయోజనం:** రెండో దశ అందుబాటులోకి రావడం ద్వారా మెట్రోలో ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు. దీనివల్ల జైపూర్ నగరంలో సొంత వాహనాల వాడకం తగ్గి, ప్రజా రవాణాపై ఆధారపడటం పెరుగుతుంది.

- ఈ ప్రాజెక్టు వల్ల నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా వాహనాల వల్ల కలిగే కాలుష్యం కూడా తగ్గుముఖం పడుతుంది. స్థానిక నివాసితులు, ఉద్యోగులు, పర్యాటకుల ప్రయాణం సులభతరమవుతుంది. ఇది జైపూర్‌ను ఒక ఆధునిక, భవిష్యత్తు అవసరాలను తగిన నగరంగా మరింత బలోపేతం చేస్తుంది. అలాగే వికసిత్ భారత్, వికసిత్ రాజస్థాన్ లక్ష్యాలను

సాధించడంలో కీలకంగా వ్యవహరిస్తుంది.

- ప్రహ్లాద్‌పుర నుంచి తోడి మోడ్ వరకు విస్తరించి ఉన్న ఈ మార్గంలో మొత్తం 36 స్టేషన్లు ఉన్నాయి. ప్రస్తుతం జైపూర్ మెట్రో మొదటి దశలో సగటున రోజుకు సుమారు 60,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.

**నిర్ణయం: హెచ్‌పీసీఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ (హెచ్‌ఆర్ఆర్ఎల్) ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ. 43,129 కోట్ల నుంచి రూ. 79,459 కోట్లకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) అదనంగా రూ. 8,962 కోట్ల ఈక్విటీ పెట్టుబడి పెట్టేందుకు అనుమతి లభించింది.**

**ప్రయోజనం:** దేశంలో పెరుగుతున్న ఇంధనం, పెట్రోకెమికల్ అవసరాలు, ప్రత్యేక ఉత్పత్తుల తయారీ దృష్ట్యా హెచ్‌ఆర్ఆర్ఎల్ ఒక ముఖ్యమైన ప్రాజెక్టు. దీనివల్ల ఇతర దేశాల నుంచి దిగుమతులపై ఆధారపడటం తగ్గి.. విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. అంతేగాకుండా వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికీకరణకు ఇది దోహదపడుతుంది. స్థానికంగా లభించే మంగళ ముడి చమురును వినియోగానికి ఉపయోగపడుతుంది. భారత్‌ను ప్రపంచంలోనే గొప్ప చమురు శుద్ధి కేంద్రంగా మార్చడంలో సహాయపడుతుంది.

- ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్న సమయంలోనే రిఫైనరీ యూనిట్ల నిర్మాణంలో పాల్గొన్న వివిధ సంస్థల ద్వారా సుమారు 25,000 మంది కార్మికులకు హెచ్‌ఆర్ఆర్ఎల్ ఉపాధి కల్పించింది.



**నిర్ణయం: అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాడి కురుంగ్ కుమే జిల్లాల్లో కమలా జల విద్యుత్ ప్రాజెక్టు (హెచ్ఈపీ) నిర్మాణానికి రూ. 26,069.50 కోట్ల భారీ పెట్టుబడికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.**

**ప్రయోజనం:** ఈ ప్రాజెక్టు ద్వారా 1720 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఏటా సుమారు 6870 మిలియన్ యూనిట్ల విద్యుత్తును అందిస్తుందని అంచనా. అరుణాచల్ ప్రదేశ్‌లో విద్యుత్ కొరత తీరడంతో పాటు, గరిష్ట డిమాండు ఉన్న సమయంలో జాతీయ గ్రిడ్‌కు సమతుల్యతను చేకూరుస్తుంది. అలాగే బ్రహ్మపుత్ర లోయలో వరద ఉధృతిని తగ్గించడానికి ఈ ప్రాజెక్టు సహాయపడుతుంది. ఈ ప్రాజెక్టును 96 నెలల్లో (8 ఏళ్లు) పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

- ఈ ప్రాజెక్టు ద్వారా అరుణాచల్ ప్రదేశ్‌లోని కామ్లే, క్రా దాడి, కురుంగ్ కుమే జిల్లాల్లో మౌలిక సదుపాయాలలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకుంటుంది. ఇందులో భాగంగా సుమారు 196 కిలోమీటర్ల మేర రోడ్లు, వంతెనల అభివృద్ధి నిర్మాణం జరుగుతుంది.
- ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్లు వంటి అత్యవసర మౌలిక సదుపాయాల నిర్మాణం ద్వారా కూడా ఈ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుంది.
- నష్టపరిహారం, ఉపాధి అవకాశాలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలు మరింత లబ్ధి పొందుతారు.

**నిర్ణయం: అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజా జిల్లాలో 1200 మెగావాట్ల కలాయ్-II జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడి ప్రతిపాదనకు ఆమోదం లభించింది.**

**ప్రయోజనం:** ఈ ప్రాజెక్టు ద్వారా ఏటా 4,852.95 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అంచనా. లోహిత్ బేసిన్‌లో నిర్మిస్తున్న మొదటి జలవిద్యుత్ ప్రాజెక్టుగా ఇది రాష్ట్రంలోని విద్యుత్ సరఫరాను బలోపేతం చేస్తుంది. గరిష్ట డిమాండు సమయాల్లో విద్యుత్ అవసరాలను నిర్వహించడానికి, జాతీయ గ్రిడ్‌ను సమతుల్యం చేయడానికి ఇది దోహదపడుతుంది.

- ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం సుమారు రూ. 14,105.83 కోట్లు. దీనిని 78 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
- రాష్ట్రంలోని నమ్సాయి, అంజా జిల్లాల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా సుమారు 29 కిలోమీటర్ల మేర రోడ్లు, వంతెనలను నిర్మించనున్నారు.
- నష్టపరిహారం, ఉపాధి అవకాశాలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలు అనేక రకాలుగా ప్రయోజనం పొందుతారు.

*మంత్రివర్గ నిర్ణయాలపై జరిగిన విలేకరుల సమావేశాన్ని వీక్షించడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.*

**నిర్ణయం: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ), పెన్షనర్లకు కరువు ఉపశమనం (డీఆర్) పెంపునకు ఆమోదం.**

**ప్రయోజనం:** ఇది జనవరి 1, 2026 నుంచి అమలులోకి వస్తుంది. ప్రస్తుతం ఉన్న 58 శాతం ప్రాథమిక వేతనం/పెన్షన్‌పై అదనంగా రెండు శాతం పెంచనున్నారు. కరువు భత్యం, కరువు ఉపశమనం రెండింటీ పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏడాదికి రూ. 6,791.24 కోట్ల అదనపు భారం పడనుంది. దీనివల్ల సుమారు 50.46 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68.27 లక్షల పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు.

**నిర్ణయం: 'భారత్ మెరైన్ ఇన్సూరెన్స్ పూల్' (బీఎంఐ పూల్) ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం.**

**ప్రయోజనం:** నౌకాయాన రంగంలో నిరంతరాయంగా బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం రూ. 12,980 కోట్ల సార్వభౌమ హామీని ప్రకటించింది. ప్రపంచ సంక్షోభాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల తలెత్తే సమస్యలను ఈ దేశీయ బీమా పూల్ పరిష్కరిస్తుంది. దీనివల్ల భారతీయ నౌకలు విదేశీ బీమా సంస్థలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ఓడ యంత్రాలు, సరుకు రవాణా, రక్షణ, నష్టపరిహారం, యుద్ధం వల్ల కలిగే నష్టాలు వంటి సముద్ర రవాణాలో ఎదురయ్యే అన్ని రకాల నష్టాలకు ఈ బీమా వర్తిస్తుంది. భారతీయ ఓడరేవుల నుంచి సరుకును రవాణా చేసే నౌకలకు, లేదా ఇతర దేశాల నుంచి మన దేశానికి సరుకును తెచ్చే నౌకలకు ఇది వర్తిస్తుంది. ప్రయాణ మార్గంలో ఉద్రిక్త పరిస్థితులు ఉన్న సముద్ర ప్రాంతాల గుండా ప్రయాణించినా ఈ బీమా రక్షణ వర్తిస్తుంది.

**నిర్ణయం: ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని 15 జిల్లాల్లో చేపట్టనున్న రెండు బహుళ రైలు మార్గాల ప్రాజెక్టులకు ఆమోదం.**

**ప్రయోజనం:** ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుత భారతీయ రైల్వే వ్యవస్థకు సుమారు 601 కిలోమీటర్ల మేర కొత్త లైన్లు చేరేతాయి. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం సుమారు 24,815 కోట్లు. వీటిని 2030-31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని, రైళ్ల రాకపోకల్లో విశ్వసనీయతను గణనీయంగా మెరుగుపరుస్తుంది. సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలు స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించడం వల్ల వారికి ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపడతాయి. ప్రజలు, వస్తువులు, సేవల రవాణా ఎటువంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగేలా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయి.





**నిర్ణయం: ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన-III (పీఎంజీఎస్‌వై-III) పథకాన్ని మార్చి 2025 తర్వాత కూడా కొనసాగిస్తూ.. మార్చి 2028 వరకు పొడగించడానికి ఆమోదం**

**ప్రయోజం:** పీఎంజీఎస్‌వై-III పొడిగింపు వల్ల గ్రామీణ రోడ్ల అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి వీలవుతుంది. దీనివల్ల వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడం సులభతరమై, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యాపారాలు పుంజుకుంటాయి. రవాణా సమయం, ఖర్చులు తగ్గడం వల్ల గ్రామీణ ప్రజల ఆదాయాలు మెరుగవుతాయి. మెరుగైన రవాణా అనుసంధానం వల్ల సౌకర్యాల వల్ల విద్యా సంస్థలు, ఆరోగ్య కేంద్రాలకు వెళ్లడం సులభమవుతుంది. ఈ పథకాన్నినిరంతరాయంగా అమలు చేయడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నారు.

**మంత్రివర్గం ఆమోదించిన ఇతర ముఖ్య అంశాలు:**

- మైదాన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనల నిర్మాణం, కొండ ప్రాంతాల్లో మిగిలిపోయిన రోడ్డు పనులను పూర్తి చేసే గడువును మార్చి 2028 వరకు పొడిగించారు.
- కొండ ప్రాంతాల్లోని క్లిష్టమైన భౌగోళిక సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, అక్కడ వంతెనల నిర్మాణ పనులను పూర్తి చేసే గడువును మార్చి 2029 వరకు పొడిగించారు.
- మార్చి 31, 2025 లోపు మంజూరై, నిధుల కేటాయింపులు ఇంకా ఖరారు కాని పనులన్నింటికీ ఇప్పుడు టెండర్లు పిలిచేందుకు, పనులు కేటాయించేందుకు ఆమోదం తెలిపారు.
- గతంలో మంజూరైన మార్గాల్లో రూ. 961 కోట్ల అంచనా వ్యయంతో 161కొత్త పొడవైన వంతెనలను నిర్మించడానికి కూడా ఆమోదం లభించింది.ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి, మొత్తం ఆర్థిక వ్యయాన్ని మొదట కేటాయించిన రూ. 80,250 కోట్ల నుంచి రూ.83,977 కోట్లకు పెంచారు. ●

*మంత్రివర్గ నిర్ణయాలపై జరిగిన విలేకరుల సమావేశాన్ని వీక్షించడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.*

బీమా, పెన్షన్ల
సామాజిక భద్రతా
కవచం

పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, ఏపీవై పథకాలకు 11 ఏళ్లు

# కుటుంబాలకు రక్షణ భవిష్యత్తుకు భరోసా

***సామాన్యుల కలలను నిజం చేస్తూ, వారి ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించడమే కాకుండా, అందరికీ సామాజిక భద్రత కల్పించడమే ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్ స్ఫూర్తితో ప్రతి పౌరుడికి ఆర్థిక అండగా నిలవడమే ప్రాధాన్యతగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ ఆశయంతోనే సరిగ్గా 11 ఏళ్ల క్రితం 2015 మే 9వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మూడు కీలకమైన సామాజిక భద్రతా పథకాలను ప్రారంభించారు. అవి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన. ఈ పథకాలు విజయవంతంగా 11 సంవత్సరాలను పూర్తి చేసుకున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ మూడు ప్రజా సామాజిక భద్రతా పథకాలు ఎంత భారీ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లాయో, ఇప్పటివరకు నమోదైన 92 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్ల గణాంకాలే నిదర్శనం.***

2014 సంవత్సరం వరకు దేశ జనాభాలో సుమారు 80 నుంచి 90 శాతం మందికి ఎటువంటి బీమా సౌకర్యం గానీ, భవిష్యత్తులో పెన్షన్ వస్తుందన్న నమ్మకం గానీ ఉండేది కాదు. సులభంగా చెప్పాలంటే 100 కోట్లకు పైగా ప్రజలు ఎటువంటి ఆర్థిక రక్షణ కవచం లేకుండానే జీవనం సాగించేవారు. ఈ నేపథ్యాన్ని మార్చివేస్తూ పేదలు, నిస్సహాయుల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను, సున్నితత్వాన్ని చాటిచెబుతూ 2015 మే 9వ తేదీన పశ్చిమ బెంగాల్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒకేసారి రెండు బీమా పథకాలను, ఒక పెన్షన్ పథకాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంలో ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ ఇలా వ్యాఖ్యానించారు. పేదలు కేవలం ఉచిత పథకాలను కోరుకోవడం లేదని, వారు ఆశిస్తున్నది కేవలం సాధికార మాత్రమేనని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పేద ప్రజలకు సరైన సాధికారత కల్పిస్తే, పేదరికానికి వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించడానికి పూర్తిగా

**ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన**

**57.11** కోట్ల రిజిస్ట్రేషన్లు నమోదు

అమెరికా జనాభా కంటే అధికం

**ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన**

**26.31** కోట్ల రిజిస్ట్రేషన్లు నమోదు

పాకిస్థాన్ జనాభా కంటే అధికం

**అటల్ పెన్షన్ యోజన**

**8.71** కోట్ల రిజిస్ట్రేషన్లు నమోదు

జర్మనీ జనాభా కంటే అధికం



## ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన

# కేవలం రూ. ౨౦ తోనే ఏడాది పాటు ప్రమాద బీమా


*మధ్యప్రదేశ్ రాష్ట్రం హర్దా జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన 27 ఏళ్ల జ్యోతి నిహాల్ జీవితం ఒక్కసారిగా తలకిందులైంది. ఒక ఊహించని ప్రమాదంలో ఆమె భర్త మురళీధర్ నిహాల్ మరణించారు. ఆ కుటుంబానికి మురళీధర్ ఒక్కడే సంపాదించే వ్యక్తి. భర్త మరణంతో జ్యోతి, ఆమె ఇద్దరు చిన్న పిల్లలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఆ క్లిష్ట కాలంలో మురళీధర్ గతంలో తీసుకున్న ఒక చిన్న నిర్ణయం ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. ఏడాదికి కేవలం రూ. 12 (ప్రస్తుతం 20) నామమాత్రపు రుసుము చెల్లించి మురళీధర్ 'ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన'లో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఇది ప్రభుత్వం అందిస్తున్న వార్షిక వ్యక్తిగత ప్రమాద బీమా పథకం. మురళీధర్ మరణానంతరం ఈ పథకం ద్వారా జ్యోతికి రూ.2 లక్షల బీమా పరిహారం లభించింది. ఆపత్కాలంలో అందిన ఈ మొత్తం ఆ కుటుంబానికి భారీ ఊరటనిచ్చింది.*

పీఎంఎస్ బీవై పథకం ద్వారా ఇలాంటి ఎన్నో కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఈ పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక సినిమా సంభాషణను గుర్తుచేస్తూ.. "రూ.12తో కనీసం ఒక శవాన్ని కప్పే వస్త్రాన్ని కూడా కొనలేమమని.. కానీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బీమా పథకం అట్టడుగు వర్గాలకు, ఆర్థికంగా వెనుకబడిన వారి జీవితాల్లో గొప్ప మార్పును తీసుకొచ్చిందని చెప్పారు.




## ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన గురించి మరిన్ని వివరాలు..

- ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఒక వార్షిక వ్యక్తిగత ప్రమాద బీమా పథకం. దీనిని ప్రతి సంవత్సరం పునరుద్ధరించుకోవచ్చు
- ఒకవేళ ప్రమాదవశాత్తు మరణించినా లేదా పూర్తిగా శాశ్వత అంగవైకల్యం సంభవించినా రూ.2 లక్షల పరిహారం అందిస్తుంది. అలాగే పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగితే రూ.1 లక్ష పరిహారం అందిస్తుంది.
- ఈ పథకానికి అయ్యే వార్షిక రుసుము కేవలం రూ. 20 మాత్రమే.
- 18 ఏళ్ల నుంచి 70 ఏళ్ల లోపు వయస్సు ఉన్న వారందరూ ఈ పథకానికి అర్హులు.
- ఈ పథకంలో చేరాలనుకునే దరఖాస్తుదారునికి తప్పనిసరిగా ఏదైనా బ్యాంకులో ఖాతా ఉండాలి.




*గమనిక: పీఎంఎస్‌బీవై లబ్ధిదారులు*

**50%** మహిళలు | **72%** మంది గ్రామీణ ప్రాంతాలు చెందిన వారు




*గమనిక : గణాంకాలు కోట్లల్లో ఉన్నాయి. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలు ఫిబ్రవరి 25, 2026 వరకు నాటివి.*

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన

# సంవత్సరానికి కేవలం రూ.436 తో (రోజుకు రూ.1.20) జీవన్ జ్యోతి బీమా

*కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషించే భర్త అకాల మరణంతో భార్య రాధ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి.. ఆర్థికంగానూ ఆదుకునే వారు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న రాధ జీవితంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కొత్త ఆశలను చిగురింపజేసింది. భర్త మరణించిన కొద్ది రోజులకే బీమా ప్రతినిధి ఆమెను కలిసి, ఆమె భర్త ఈ పథకం కింద నమోదు చేసుకున్నట్లు సమాచారం అందించారు. ఆ పథకం ద్వారా అందిన రూ. 2 లక్షల పరిహారం తిరిగి రాధను తన కాళ్లపై తాను నిలబడేలా చేసి కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు కొండంత ఆశను కల్పించింది.*

ఈ ప్రతిష్టాత్మక పథకానికి మే 9, 2015న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. 2015 కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన సమయంలో దేశ జనాభాలో కేవలం 20 శాతం మందికి మాత్రమే ఏదో ఒక రూపంలో బీమా రక్షణ ఉండేది. ఈ పథకాన్ని ప్రారంభిస్తూ.. ప్రధానమంత్రి మోదీ ఒక విషయాన్ని గుర్తు చేశారు. బీమా రంగంలో ఉన్న క్లిష్టతలను ప్రస్తావిస్తూ ఈ పథకంలోని ప్రత్యేకతలను వివరించారు. సాధారణంగా బీమా పాలసీలు తీసుకోవాలంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆ నివేదికల ఆధారంగానే బీమా ఇవ్వాలో వద్దో కంపెనీలు నిర్ణయిస్తాయని చెప్పారు.. కానీ ఈ పథకం కింద కేవలం ఒక దరఖాస్తు పత్రాన్ని నింపితే సరిపోతుందన్నారు. ఒకవేళ వ్యక్తి అనారోగ్యంతో ఉన్నప్పటికీ, ఈ బీమా రక్షణను పొందవచ్చని తెలిపారు.



## పీఎంజేజేబీవై గురించి సమగ్ర వివరాలు


- ఈ పథకంలో చేరడానికి కనీస వయస్సు 18 ఏళ్లు కాగా, గరిష్ట వయస్సు 50 ఏళ్లు.
- ఆసక్తి గల వారు తమ సమీపంలోని బ్యాంకు శాఖలు, తపాలా కార్యాలయాలు, లేదా ఆన్ లైన్ లో నేరుగా నమోదు చేసుకోవచ్చు.
- సంవత్సరానికి కేవలం రూ. 436 చెల్లిస్తే సరిపోతుంది.
- బీమా వర్తించే కాలంలో పాలసీదారుడు ఏ కారణంతోనైనా మరణిస్తే, వారి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం అందుతుంది. మరణానికి గల కారణంతో సంబంధం లేకుండా ఈ పరిహారం చెల్లిస్తారు.
- ఈ పథకంలో చేరడానికి అభ్యర్థికి ఏదైనా బ్యాంకు లేదా పోస్టాఫీసులో ఖాతా ఉండటం తప్పనిసరి. ప్రీమియం మొత్తాన్ని ఖాతా నుంచి నేరుగా మినహాయించుకునేలా 'ఆటో-డెబిట్' సదుపాయానికి అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది.




*గమనిక: పీఎంజేజేబీవై లబ్ధిదారులు*

**53%** మహిళలు

**74%** మంది గ్రామీణ ప్రాంతాలు చెందిన వారు.




*గమనిక: గణాంకాలు కోట్లలో ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలు జనవరి 31, 2026 వరకు నాటివి.*


సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రతిష్టాత్మక పథకాలు నేడు కోట్లాది మంది జీవితాల్లో భరోసాను నింపుతున్నాయని చెప్పారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ఇప్పటివరకు 57 కోట్లకు పైగా ప్రజలకు రక్షణ లభించిందని, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా 26 కోట్లకు పైగా మంది ఈ బీమా పథకం పరిధిలోకి వచ్చారన్నారు. అలాగే అటల్ పెన్షన్ యోజన ద్వారా8 .71 కోట్ల మందికి పైగా ఈ పథకంలో భాగస్వాములయ్యారని తెలిపారు. కేవలం రెండు బీమా పథకాల ద్వారా సుమారు 11 లక్షల కుటుంబాలకు ఇప్పటివరకు రూ. 21,500 కోట్లకు పైగా క్లెయిమ్ మొత్తాన్ని చెల్లించినట్లు వెల్లడించారు. ఈ బీమా, పెన్షన్ పథకాలను ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ

## అటల్ పెన్షన్ యోజన

### 60 ఏళ్లు నిండిన తర్వాత రూ. 1,000 నుంచి రూ.5,000 వరకు పెన్షన్ పొందే అవకాశం

2014 కంటే ముందు దేశ జనాభాలో కేవలం 10 నుంచి 15 శాతం మందికి మాత్రమే పెన్షన్ సదుపాయం అందుబాటులో ఉండేది. ఈ అంతరాన్ని తొలగించేందుకు సామాజిక భద్రతను ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మే 9, 2015న అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ప్రారంభించింది. పథకం ప్రారంభోత్సవ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. ఈ పథకాన్ని ప్రత్యేకంగా యువతను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు పేర్కొన్నారు. యువత తమ సంపాదన కాలంలోనే క్రమశిక్షణతో కూడిన పొదుపు చేయడం ద్వారా 60 ఏళ్లు నిండిన తర్వాత తమ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల అటల్ పెన్షన్ యోజన పథకాన్ని 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు కొనసాగించేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.






లబ్ధిదారులలో **48.76%** మంది మహిళలు.. జనవరి 31, 2026 నాటికి 4.25 కోట్ల మంది మహిళలు ఈ పథకంలో నమోదు చేసుకున్నారు.

### అటల్ పెన్షన్ యోజన గురించి పూర్తి వివరాలు

- ప్రభుత్వం హామీని కల్పించే మొట్టమొదటి పెన్షన్ పథకం ఇదే.
- ఒకవేళ పథకంలో జమ అయ్యే నిధుల్లో మీ వాటాలు తక్కువగా ఉన్నట్లయితే.. ఆ లోటును కేంద్ర ప్రభుత్వమే భరించి చందాదారులకు భరోసా కల్పిస్తుంది.
- ఈ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతో అక్టోబర్ 1, 2022 నుంచి ఆదాయపు పన్ను చెల్లింపుదారులను పథకంలో చేరకుండా కేంద్రం నిరోధించింది.
- చందాదారులు తమ ఎంపికను బట్టి 60 ఏళ్ల తర్వాత నెలకు రూ. 1,000 నుంచి రూ. 5,000 వరకు ఖచ్చితమైన పెన్షన్ పొందుతారు.
- పెన్షన్ పొందుతున్న వ్యక్తి మరణిస్తే, అదే పెన్షన్ మొత్తాన్ని వారి జీవిత భాగస్వామి పొందుతారు.
- దురదృష్టవశాత్తు భార్యాభర్తలు ఇద్దరూ మరణించిన సందర్భంలో అప్పటివరకు జమ అయిన మొత్తంపెన్షన్ నిధిని నామినీకి తిరిగి చెల్లిస్తారు.
- ఈ పథకంలో చేరే వయసు, ఎంచుకున్న పెన్షన్ మొత్తాన్ని బట్టి నెలవారీ చెల్లించాల్సిన మొత్తం కనిష్టంగా రూ. 42 నుంచి గరిష్టంగా రూ.1,454 వరకు ఉంటుంది.



**మా సామాజిక భద్రతా పథకాలు రెండు ప్రధాన ఆశయాలపై ఆధారపడి ఉన్నాయి. ఒకటి- దేశంలోని ప్రతి ఒక్కరికీ బీమా రక్షణ కల్పించడం.. రెండోది ఆ రక్షణను సామాన్యుడికి అందుబాటులో ఉండే అత్యంత తక్కువ ధరకే అందించడం.**

*–ప్రధానమంత్రి నరేంద్ర మోదీ*

మోదీ తన దృఢ నిశ్చయాన్ని చాటిచెప్పారు. ఈ భద్రతా వ్యవస్థ ప్రాథమికంగా పేదలు, సామాన్య పౌరుల కోసం రూపొందించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలు సమాజంలోని సంపన్న వర్గాలు సైతం పేదలకు సేవ చేయడంలో భాగస్వాములు కావడానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం ఒక దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొంటూ.. ఈ పథకాల ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. వీటిని ప్రజా సంక్షేమం కోసం ఉద్దేశించిన ఒక నిజమైన సామాజిక ఉద్యమంగా తీర్చిదిద్దడంలో సహకరించాలని అందరికీ పిలుపునిచ్చారు.




# ప్రగతి, ప్రకృతి, సంస్కృతుల వారధి
# ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే

***మెరుగైన మౌలిక సదుపాయాలు, పటిష్టమైన అనుసంధానత కేవలం వాణిజ్యాన్ని పెంపొందించడమే కాకుండా.. సామాన్యుల ప్రయాణాన్ని కూడా సులభతరం చేస్తాయి. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా ఇంధన వినియోగం తగ్గుతుంది. కాలుష్యం కూడా అదుపులోకి వస్తుంది. ఏప్రిల్ 14న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రగతి, ప్రకృతి, సంస్కృతుల సమ్మేళనాన్ని ప్రతిబింబించే ప్రాజెక్టు అయిన ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రజలకు ఈ ప్రాజెక్టు ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా ఆధ్యాత్మిక,ప్రకృతి పర్యాటకానికి ఇది ఒక గొప్ప వారధిలా మారుతుంది. ఉత్తరాఖండ్ ఏర్పడిన 26వ సంవత్సరాలకు ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభోత్సవం జరగడం రాష్ట్ర ప్రగతిలో చరిత్రాత్మక మైలురాయిగా నిలిచిపోనుంది***

ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్ వే కేవలం ఒక ఆర్థిక కారిడార్ మాత్రమే కాదు.. ఉత్తరాఖండ్ ఆర్థిక స్థితిగతులను మార్చే ఒక శక్తిమంతమైన సాధనం. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయాణం వేగవంతం కావడమే కాకుండా, సామాన్యులకు మరింత అందుబాటులోకి రానుంది. ప్రయాణ సమయం తగ్గడం వల్ల పెట్రోలు, డీజిల్ ఖర్చులు ఆదా అవుతాయి. దీనివల్ల ప్రయాణీకుల ఛార్జీలు, సరుకు రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయి. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. దేవభూమి అయిన ఉత్తరాఖండ్‌ను పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచుకోవడం అందరి బాధ్యత. ఈ అందమైన పుణ్యక్షేత్రాలను ప్లాస్టిక్, వ్యర్థాల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత పర్యాటకులు, స్థానిక నివాసితులపై ఉంది. అప్పుడే మన పవిత్ర స్థలాల అందాన్ని, స్వచ్ఛతను కాపాడుకోగలం. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడి 26వ ఏట అడుగుపెడుతున్న తరుణంలో ఈ శతాబ్దపు మూడవ దశాబ్దం ఉత్తరాఖండ్ దశాబ్దం అవుతుందని తాను గతంలో చెప్పిన మాటను ప్రధానమంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వ విధానాలు, ప్రజల కృషితో ఈ యువ రాష్ట్రం అభివృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన ప్రశంసించారు. ''ఈ ఎక్స్‌ప్రెస్‌వే ఉత్తరాఖండ్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తుంది'' అని ప్రధానమంత్రి తెలిపారు. ఒక దేశ భవిష్యత్తు ఆ దేశ రోడ్లు, రహదారులు,

*శీతాకాలపు చార్ ధామ్ యాత్రకు హాజరయ్యేవారి సంఖ్య 2024లో 80,000 ఉండగా.. 2025 నాటికి 150,000 కు పైగా పెరిగింది*

రైల్వేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, వాయుమార్గాలు, జలమార్గాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా సాగుతోందని చెబుతూ.. 2014కు ముందు దేశంలో మౌలిక సదుపాయాల రంగంపై ఖర్చు ఏడాదికి రూ. 2 లక్షల కోట్ల కంటే తక్కువగా ఉండేదని ప్రధానమంత్రి గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆ వ్యయం ఆరు రెట్లు పెరిగి ఏటా రూ. 12 లక్షల కోట్లకు పైగా చేరుకుందని వెల్లడించారు. '' ఒక్క ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనే ప్రస్తుతం రూ. 2.25 లక్షల కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి'' అని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఢిల్లీ-పశ్చిమ యూపీ-ఉత్తరాఖండ్ ప్రాంతంలో చోటుచేసుకున్న ఇటీవలి అభివృద్ధి పనులను ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఢిల్లీ మెట్రో విస్తరణ, మీరట్‌లో మెట్రో సేవల ప్రారంభం, ఢిల్లీ-మీరట్ నమో భారత్'రైలు ప్రారంభోత్సవం, నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం,

## ప్రాజెక్టు విశేషాలు

213 కిలోమీటర్ల పొడవైన, ఆరు వరుసల నియంత్రిత ప్రవేశం కలిగిన ఢిల్లీ-డెహ్రాడూన్ ఆర్థిక కారిడార్ అభివృద్ధి కోసం

రూ. **12,000**

కోట్లకు పైగా ఖర్చు చేశారు.

డెహ్రాడూన్ చేరుకోవడానికి ఇప్పుడు **2.5** గంటలే పడుతోంది. గతంలో 6 గంటలు పట్టేది.

- ఈ కారిడార్‌లో జంతువుల కోసం ఎనిమిది చోట్ల ప్రత్యేక క్రాసింగ్లను ఏర్పాటు చేశారు. ఏనుగుల సంచారానికి ఆటంకం కలగకుండా 200 మీటర్ల పొడవున్న రెండు అండర్‌పాసులను నిర్మించారు. కాళీ మాత ఆలయ సమీపంలో 370 మీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించారు.
- నిరంతరాయంగా, అత్యంత వేగవంతమైన అనుసంధానాన్ని కల్పించేందుకుగానూ 10 ఇంటర్చేంజ్‌ల నిర్మాణం, మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, 4 ప్రధాన వంతెనలు, రహదారి వెంట 12 చోట్ల ప్రజా సౌకర్యాలు నిర్మించారు.

*ప్రధానమంత్రి పూర్తి ప్రసంగాన్ని చూసేందుకు ఈ క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయండి*




## మాజీ సైనికుల సంక్షేమ పథకాల విశేషాలు

వన్ ర్యాంకు, వన్ పెన్షన్ పథకం ద్వారా సుమారు **₹1.25** కోట్ల పంపిణీ

మాజీ సైనికుల ఆరోగ్య సంరక్షణ పథకం బడ్జెట్లో **36%** పెరుగుదల

**70** ఏళ్లు పైబడిన మాజీ సైనికుల కోసం ఇంటివద్దకే మందులను సరఫరా చేసే సౌకర్యం అందుబాటులో ఉంది.

**పిల్లల చదువు కోసం ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేసిన ప్రభుత్వం**



- కుమార్తెల వివాహ సాయాన్ని రూ. 50,000 నుంచి రూ. 1,00,000 కు పెంపు

**మన పర్వతాలు... ఈ అటవీ ప్రాంతాలు... ఈ 'దేవభూమి' సంపదలు... ఇవన్నీ నిజంగా అత్యంత పవిత్రమైన స్థలాలు. ఇలాంటి ప్రదేశాలను పరిశుభ్రంగా, సుందరంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత. ప్లాస్టిక్ సీసాలు, చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోవడం వల్ల దేవభూమి పవిత్రత దెబ్బ తింటోంది. కాబట్టి మన దేవభూమిలోని ప్రతి ప్రాంతాన్ని, మన పుణ్యక్షేత్రాలను అత్యంత శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దుకోవడం ఎంతో కీలకం''**

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ*

ఎంఆర్ఓ సౌకర్యాల ఏర్పాటును ప్రత్యేకంగా గుర్తుచేశారు. రవాణా వ్యవస్థలో వస్తున్న ఈ మార్పుల వల్ల రైతులు, పశుపోషకులు తమ ఉత్పత్తులను వేగంగా పెద్ద మార్కెట్లకు తరలించవచ్చని, తద్వారా వారు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం పొందుతారని ప్రధానమంత్రి చెప్పారు. ఘజియాబాద్, బాగ్‌పత్, బరౌత్, షామ్లీ, సహారన్‌పూర్ మీదుగా వెళ్లే ఈ కారిడార్, ఉత్తరప్రదేశ్‌లోని ఈ నగరాలకు కూడా నూతన ఉత్తేజాన్నిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ''ఇది కేవలం ఒక రహదారి మాత్రమే కాదు.. మొత్తం ప్రాంతంలో వాణిజ్యం, పరిశ్రమలు, గిడ్డంగులు, సరకు రావాణా కోసం కొత్త మార్గాలను తెరుస్తుంది'' అని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ నూతన కారిడార్‌తో డెహ్రాడూన్, హరిద్వార్, రిషికేశ్, ముస్సోరీ, చార్ ధామ్ యాత్రలకు వెళ్లే భక్తులకు, పర్యాటకులకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం ప్రస్తుతం శీతాకాల పర్యాటకం, శీతాకాల క్రీడలు, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం ప్రముఖ కేంద్రంగా మారుతోందని తెలిపారు. పర్యాటక రంగం వృద్ధి చెందినప్పుడు హోటళ్లు, దాబాలు, టాక్సీలు హోం స్టేలు (స్థానిక గృహ వసతి) వంటి రంగాలకు చెందిన ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందుతారని.. దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పేదలు కేవలం ఉచిత పథకాలను కోరుకోవడం లేదని, వారు ఆశిస్తున్నది కేవలం సాధికార మాత్రమేనని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పేద ప్రజలకు సరైన సాధికారత కల్పిస్తే, పేదరికానికి వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించడానికి పూర్తిగా సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రతిష్ఠాత్మక పథకాలు నేడు కోట్లాది మంది జీవితాల్లో భరోసాను నింపుతున్నాయని చెప్పారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ఇప్పటివరకు 57 కోట్లకు పైగా ప్రజలకు రక్షణ లభించిందని, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా 26 కోట్లకు పైగా మంది ఈ బీమా పథకం పరిధిలోకి వచ్చారన్నారు. అలాగే అటల్ పెన్షన్ యోజన ద్వారా 8.71 కోట్ల మందికి పైగా ఈ పథకంలో భాగస్వాములయ్యారని తెలిపారు. కేవలం రెండు బీమా పథకాల ద్వారా సుమారు 11 లక్షల కుటుంబాలకు ఇప్పటివరకు రూ. 21,500 కోట్లకు పైగా క్లెయిమ్ మొత్తాన్ని చెల్లించినట్లు వెల్లడించారు. ●

మే 1న కార్మిక దినోత్సవం ప్రత్యేకత

# శ్రమయేవ జయతే

సత్యమేవ జయతే వలే శ్రమయేవ జయతే కూడా దేశాభివృద్ధికి కీలకమైనది. శ్రమయేవ జయతే స్ఫూర్తితో కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. కార్మిక వర్గాల సంక్షేమాన్ని పెంపొందించే క్రమంలో సామాజిక భద్రత కల్పించేందుకు నాలుగు సమగ్ర కార్మిక చట్టాలను అమలు చేయటంతో పాటు పలు పటిష్ఠమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది. మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికుల సాధికారత కోసం జరుగుతున్న నిరంతర కృషిని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక నివేదిక ఇది...



కార్మికులు, పరిశ్రమల పురోగతి మధ్య విడదీయలేని సంబంధం ఉంది. ఒకటి లేకుండా మరొక దాని అభివృద్ధి సాధ్యం కాదు. పరిశ్రమలు వృద్ధి చెందినప్పుడు కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలు, గౌరవ వేతనం, సామాజిక భద్రత లభిస్తాయి. ఉత్సాహవంతులైన, సురక్షితమైన శ్రామిక శక్తి ఉత్పాదకతను, ఆవిష్కరణలను పెంపొందించి తద్వారా పరిశ్రమల దీర్ఘకాలిక మనుగడను పరిశ్రమల వృద్ధి ప్రోత్సహిస్తుంది. సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులందరికీ "శ్రమకు తగిన గౌరవం, సమాన హక్కులు" లభించేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. ప్రభుత్వ చర్యల ద్వారా కూడా ఈ నిబద్ధత ప్రతిబింబిస్తోంది. విశ్వనాథ్ ధామ్ ప్రారంభోత్సవంలో కార్మికులపై పూలవర్షం కురిపించటం, ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో పారిశుద్ధ్య కార్మికుల పాదాలను కడగటం, నూతన పార్లమెంటు భవనంలో కార్మికుల కోసం ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేయటం వంటివి.. దేశాభివృద్ధి ప్రస్థానంలో శ్రమయేవ జయతే పరివర్తనాత్మక శక్తిని గౌరవించేందుకు ఉద్దేశించినవి.

## ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలు

ప్రస్తుతం అమల్లో ఉన్న 29 కేంద్ర కార్మిక చట్టాలను ఏకీకృతం చేస్తూ, సరళీకరిస్తూ, హేతుబద్ధీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు సమగ్ర కార్మిక చట్టాలు: వేతనాల కోడ్- 2019; పారిశ్రామిక సంబంధాల కోడ్-2020; సామాజిక భద్రత కోడ్-2020; వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం - పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్-2020. ఇవి నవంబర్ 21, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి. కార్మిక నిబంధనలను ఆధునీకరించటం, కార్మికుల సంక్షేమాన్ని పెంపొందించటం, మారుతున్న పని పరిస్థితులకు అనుగుణంగా కార్మిక వ్యవస్థను తీర్చిదిద్దటం ద్వారా భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే శ్రామిక శక్తికి, పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ చరిత్రాత్మక ముందడుగు కీలకంగా నిలుస్తుంది. దేశంలోని ఎన్నో కార్మిక చట్టాలు స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో (1930–1950) రూపొందించినవి. ప్రస్తుత పరిస్థితులతో పోల్చితే అప్పటి ఆర్థిక వ్యవస్థ, కార్మిక మార్కెట్ పూర్తిగా భిన్నమైనది.

## ఈ-శ్రమ్ పోర్టల్: అన్ని పరిష్కారాలు ఒకేచోట

అసంఘటిత రంగ కార్మికుల వివరాలను ఆధార్‌తో అనుసంధానిస్తూ, జాతీయ డేటాబేస్‌ను(ఎన్‌డీయూడబ్ల్యూ) రూపొందించే లక్ష్యంతో ఆగస్టు 26, 2021న కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీన్ని మరింత విస్తరిస్తూ.. వివిధ సామాజిక భద్రత, సంక్షేమ పథకాలను ఒకే వేదిక ద్వారా అందించేలా అక్టోబర్ 21, 2024న ఈ-శ్రమ్ 'వన్-స్టాప్ సొల్యూషన్'ను ప్రారంభించారు. ఇప్పటివరకు దాదాపు 14 రకాల సామాజిక పథకాలను ఈ పోర్టల్‌తో అనుసంధానించారు. దీనివల్ల ఈ-శ్రమ్ కార్డులున్న కార్మికులు ప్రభుత్వ పథకాలను సులభంగా పొందవచ్చు.

## నూతన పార్లమెంటు భవన నిర్మాణ కార్మికులకు గౌరవం

**నూతన పార్లమెంటు భవనాన్ని మే 28, 2023న దేశానికి అంకితం చేసిన సందర్భంగా ఆ భవన నిర్మాణంలో పాల్గొన్న కార్మికుల బృందాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కలిశారు. ఈ పార్లమెంటు భవన నిర్మాణం సుమారు 60,000 మంది కార్మికులకు ఉపాధిని కల్పించింది. ఈ సందర్భంగా పీఎం మోదీ మాట్లాడుతూ " కార్మికుల శ్రమకు గుర్తింపుగా పార్లమెంటులో డిజిటల్ గ్యాలరీని ఏర్పాటు చేసి వారికి అంకితమివ్వటం ఎంతో సంతోషాన్ని కలిగించింది. బహుశా ప్రపంచంలో ఇలా జరగటం ఇదే తొలిసారి అయ్యుండొచ్చు" అని పేర్కొన్నారు. పార్లమెంటు నిర్మాణంలో కార్మికుల కృషి శాశ్వతంగా నిలిచిపోయింది.**



"మన కార్మికులు 'శ్రమయోగులు'. మనకు ఎదురయ్యే ఎన్నో సమస్యలను పరిష్కరించటం, అవసరాలను తీర్చటం 'శ్రమయోగి' వల్లే సాధ్యమవుతుంది. కాబట్టి మనం వారిని చూసే విధానం మారనంత వరకు, వారి పట్ల మన వైఖరిలో మార్పు రానంత వరకు సమాజంలో వారికి దక్కాల్సిన గౌరవాన్ని మనం అందించలేం"

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ*

### విశ్వనాథ ధామ్ వద్ద కార్మికులపై పూలవర్షం

డిసెంబర్ 13, 2021న వారణాసిలో శ్రీ కాశీ విశ్వనాథ ధామ్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్మాణ రంగ కార్మికులపై పీఎం మోదీ పూలవర్షం కురిపించారు. వారితో కలిసి భోజనం కూడా చేశారు. ఈ సందర్భంగా పీఎం మోదీ ప్రసంగిస్తూ.. “ఈ అద్భుత సముదాయ నిర్మాణంలో చెమటను చిందించిన ప్రతీ కార్మికుడికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. కొవిడ్-19 మహమ్మారి సమయంలోనూ పనులు నిలిచిపోకుండా కార్మికులు నిరంతరం శ్రమించారు. ఈ కార్మికులను కలిసే అవకాశం రావటం, వారి ఆశీస్సులు పొందే భాగ్యం కలగటం నా అదృష్టం” అని అన్నారు.



### కార్మికులకు కృతజ్ఞతలు

ఫిబ్రవరి 13, 2026న సేవా తీర్థ, కర్తవ్య భవన్-1, 2 ప్రారంభోత్సవం సందర్భంగా కార్మికులకు పీఎం మోదీ కృతజ్ఞతలు తెలిపారు. “ఈ భవనాల నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజనీర్లకు, కార్మికులందరికీ నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నా” అని ఆయన పేర్కొన్నారు.






### కుంభమేళాలో పాద పూజ

కుంభమేళా-2019లో పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ, వారి పట్ల గౌరవాన్ని చాటుకునేందుకు పారిశుద్ధ్య సిబ్బందిని, ‘స్వచ్ఛాగ్రహి’లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సన్మానించారు. ఈ సందర్భంగా ఐదుగురు పారిశుద్ధ్య కార్మికుల పాదాలను కడిగి గౌరవించారు. అనంతరం వారితో ప్రత్యేకంగా మాట్లాడారు.

### భవన నిర్మాణ కార్మికులతో ప్రధాని మోదీ ముఖాముఖి

**సెప్టెంబర్ 26, 2021న సాయంత్రం నూతన పార్లమెంటు భవన నిర్మాణ స్థలాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను సమీక్షించి, పురోగతి గురించి తెలుసుకోవటమే కాక, నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన ప్రాధాన్యతను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు నిర్మాణంలో భాగమైన కార్మికులతో ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న సిబ్బంది అందరికీ కొవిడ్-19 వ్యాక్సినేషన్ పూర్తయ్యేలా చూడాలని ప్రధానమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కార్మికులందరికీ ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్టులో పాలుపంచుకున్న కార్మికులందరినీ గౌరవిస్తూ డిజిటల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ మ్యూజియంలో కార్మికుల పేర్లు, వారి స్వస్థలాలు, ఫొటోలు, వ్యక్తిగత వివరాలను పొందుపరచాలని, ఈ భవన నిర్మాణంలో వారి కృషికి తగిన గుర్తింపు లభించాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములైన కార్మికులందరికీ ప్రశంసా పత్రాలను అందజేయాలని నిర్ణయించారు.**





### కార్మికులకు 125 రోజుల ఉపాధి హామీ

వికసిత భారత్-రోజ్‌గార్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం-2025.. ప్రస్తుత ఉపాధి హామీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, విస్తరిస్తుంది. ఈ చట్టం ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రతి గ్రామీణ కుటుంబానికి కనీసం 125 రోజుల వేతన ఉపాధికి చట్టబద్ధమైన హామీ లభిస్తుంది. గతంలో ఉన్న 100 రోజుల పరిమితిని పెంచారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రజల ఆదాయం పెరగటమే కాక, వారి జీవనోపాధి భద్రత మెరుగుపడుతుంది. నిర్ణీత గడువులోగా పని కల్పించలేకపోతే, చట్టబద్ధంగా నిరుద్యోగ భృతి చెల్లించే నిబంధన కూడా ఇందులో ఉంది. ప్రకటించిన వేతనాలకు అనుగుణంగా నిరుద్యోగ భృతి ఉంటుంది. ఈ చట్టం గ్రామీణ కుటుంబాల ఆదాయ స్థిరత్వాన్ని పెంచుతుంది. తద్వారా వారికి ఆహార భద్రతను, రోజువారీ వినియోగ అవసరాల్లో స్థిరత్వాన్ని కల్పిస్తుంది.

# వలస కార్మికులకు సంక్షేమ పథకాలు

*కార్మికులకు నైపుణ్య శిక్షణ, ఆర్థిక సహాయం, సామాజిక భద్రతనందిస్తూ జీవన ప్రమాణాలను పెంచేందుకు ఉపాధి పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కార్మికులకు అండగా ఉంటూ వృత్తిపరమైన ఎదుగుదలకు సహకరించటం, భవిష్యత్తుకు భరోసా కల్పించడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యం. అలాంటి కొన్ని పథకాలు:*

### పీఎం స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వనిధి) పథకం

జూన్ 1, 2020న ప్రారంభమైన ఈ పథకం.. పూచీకత్తు లేకుండా వీధి వ్యాపారులకు పెట్టుబడి కోసం రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా తీవ్రంగా ప్రభావితమైన వీధి వ్యాపారులు తిరిగి వ్యాపారాలను ప్రారంభించుకునేందుకు సహాయం అందించాలని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

### ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన

ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం-జేఏవై)ను సెప్టెంబర్ 23, 2018న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. భారతదేశంలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు ఆరోగ్య రక్షణ కల్పించటం ద్వారా సార్వత్రిక ఆరోగ్య కవరేజీని (యూహెచ్‌సీ) సాధించడమే ఈ పథకం లక్ష్యం.

### ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ (పీఎంఎస్‌వైఎం)

ఫిబ్రవరి 15, 2019న కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. వలస కార్మికులతో సహా అసంఘటిత రంగంలోని కార్మికులకు భరోసా కల్పించాలన్న లక్ష్యంతో దీన్ని రూపొందించారు. ఈ పథకం ద్వారా 60 ఏళ్ల వయసు నిండిన తర్వాత కనీస పెన్షన్‌ను అందిస్తారు.

### ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై)

కరోనా సమయంలో ప్రారంభించిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకాన్ని జనవరి 1, 2024 నుంచి మరో ఐదేళ్ల పాటు పొడగిస్తూ, ఆహార భద్రత పట్ల నిబద్ధతను ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. దీనిద్వారా వలస కార్మికులతో సహా దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు ఉచితంగా ఆహార ధాన్యాలను అందిస్తారు. ●

### కార్మిక దినోత్సవ ప్రాముఖ్యత

ప్రపంచవ్యాప్తంగా అంకితభావంతో పనిచేసే కష్టజీవులను గౌరవించటానికి, కార్మికుల హక్కుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏటా మే 1వ తేదీన కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. కార్మిక దినోత్సవం కేవలం ఒక సెలవు రోజు మాత్రమే కాదు.. శ్రామిక వర్గం అందించిన సేవలకు నివాళులర్పించే ప్రత్యేకమైన రోజు. ఈ రోజును జరుపుకోవటం ద్వారా కార్మికుల పోరాటాలను మనం స్మరించుకోవడమే కాక ప్రజల్లో, కార్మికుల్లోనూ వారి హక్కుల పట్ల అవగాహనను పెంపొందిస్తాం.






# లోక్‌సభ 93%, రాజ్యసభ 110% ఉత్పాదకత నమోదు

***ప్రత్యేక పార్లమెంటు సమావేశాల చివరి రోజు ఏప్రిల్ 18న లోక్‌సభ, రాజ్యసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. లోక్‌సభ కార్యకలాపాలను వాయిదా వేస్తూ స్పీకర్ ఓం బిర్లా బడ్జెట్ సమావేశాలను ముగిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.. ఎగువ సభ కార్యకలాపాలను కూడా నిరవధికంగా వాయిదా వేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలు పలు కీలక బిల్లులను ఆమోదించాయి. ఈ సమావేశాల్లో రాజ్యసభ సుమారు 110% ఉత్పాదకతను, లోక్‌సభ 93% ఉత్పాదకతను నమోదు చేశాయి.***

**18వ లోక్‌సభ 7వ సమావేశం నిరవధిక వాయిదా**

జనవరి 28, 2026న ప్రారంభమైన లోక్‌సభ ఏడో సమావేశాల్లో భాగంగా మొత్తం 31 సార్లు సమావేశాలు జరగ్గా.. సుమారు 151 గంటల 42 నిమిషాల పాటు చర్చలు కొనసాగాయి. జనవరి 28, 2026న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1, 2026న ఆర్థిక మంత్రి సభలో ప్రవేశపెట్టారు. 2026-2027 కేంద్ర బడ్జెట్‌పై సుమారు 13 గంటల పాటు చర్చ జరిగింది. ఇందులో 63 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ చర్చకు ఫిబ్రవరి 11, 2026న ఆర్థిక మంత్రి సమాధానమిచ్చారు. మార్చి 25, 2026న ఆర్థిక బిల్లును సభ ఆమోదించింది.


- సభ్యులందరి సహకారంతో ఈ సమావేశాల్లో లోక్‌సభ ఉత్పాదకత సుమారు 93 శాతంగా నమోదైంది. ప్రభుత్వం 12 బిల్లులను ప్రవేశపెట్టగా.. మొత్తం 9 బిల్లులకు ఆమోదం లభించింది..
- 2026 ఏప్రిల్ 16, 17వ తేదీల్లో సభలో రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు-2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026, డీలిమిటేషన్ బిల్లు-2026పై చర్చలు జరిగాయి. ఈ చర్చ 21 గంటల 27 నిమిషాల పాటు సాగగా.. 131 మంది సభ్యులు అభిప్రాయాలను వెల్లడించారు.
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలు, భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లపై మార్చి 23, 2026న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు.
- "వామపక్ష తీవ్రవాదం నుంచి దేశానికి విముక్తి కలిగించే ప్రయత్నాలు" అంశంపై మార్చి 30, 2026న నిబంధన 193 ద్వారా స్వల్పకాలిక చర్చ జరిగింది.





## రాజ్యసభ 270వ సమావేశంతో ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

రాజ్యసభ 270వ సమావేశం ముగింపుతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు అధికారికంగా ముగిశాయి. ఈ సమావేశాల్లో ఆమోదించిన బడ్జెట్ కేటాయింపులు, ఆమోదం పొందిన విధానాలు, నిర్దేశించిన ప్రాధాన్యతలు ప్రతి భారత పౌరుడి జీవితంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాలుగు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చలో 79 మంది సభ్యులు పాల్గొన్నారు. ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు పీఎం మోదీ సమాధానమిస్తూ.. ఎంపీలు లేవనెత్తిన కీలక అంశాలపై స్పష్టతనిచ్చారు.

- నాలుగు రోజులపాటు కొనసాగిన చర్చలో మొత్తం 97 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వంలోని రెండు కీలక మంత్రిత్వ శాఖల పనితీరుపై కూడా సభ సుదీర్ఘ చర్చలు జరిపింది.
- భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి, పశ్చిమాసియా పరిస్థితులపై విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సభలో స్వచ్ఛంద ప్రకటనలు చేశారు.
- పశ్చిమాసియాలో జరుగుతున్న సంఘర్షణ, దాని ప్రభావంతో భారతదేశ ఇంధన అవసరాలను తీర్చుకోవటంలో ఎదురవుతున్న సవాళ్లపై పీఎం మోదీ ప్రకటన చేశారు.
- ఈ సమావేశాల్లో సభ్యులు మొత్తం 50 ప్రైవేట్ వ్యక్తుల బిల్లులను ప్రవేశపెట్టారు.
- మొత్తం 157 గంటల 40 నిమిషాల పాటు సభ కార్యకాలాపాలు జరగ్గా, 109.87% ఉత్పాదకతను సాధించింది.



## విశ్వాస ఆధారిత వ్యవస్థను బలోపేతం చేసే బిల్లు

*జన విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2026ను లోక్‌సభ, రాజ్యసభ ఆమోదించాయి. ఈ బిల్లు 23 మంత్రిత్వ శాఖల పరిధిలోని 79 కేంద్ర చట్టాల్లోని 784 నిబంధనలను సవరిస్తుంది. ఈ చట్టం ద్వారా 717 నిబంధనలను నేరరహితం చేయటంతో 'సులభతర వ్యాపార నిర్వహణ', 67 నిబంధనలను సవరించటం ద్వారా 'జీవన సౌలభ్యం' మెరుగుపరిచే ప్రయత్నం చేశారు. ఈ చట్టం సమతుల్య, విశ్వాస ఆధారిత నియంత్రణ వ్యవస్థను పెంపొందిస్తుంది. ప్రస్తుత చట్టపరమైన నిబంధనలను హేతుబద్ధీకరించటానికి చేసిన ప్రయత్నాన్ని సూచిస్తుంది.*

### బిల్లులోని 4 ప్రధానాంశాలు

నిబంధనలను పాటించటాన్ని ప్రోత్సహించేందుకు, పౌరులు, వ్యాపార సంస్థల రోజువారీ చట్ట వ్యవహారాలను సరళీకృతం చేసి, అవాంతరాలు లేకుండా ఒక నియంత్రణ వాతావరణాన్ని సృష్టించేందుకు నాలుగు ప్రధానాంశాల ఆధారంగా ఈ బిల్లును రూపొందించారు.

- జరిమానాకు ముందు హెచ్చరిక.
- నేరానికి తగిన శిక్షలు.
- వేగవంతమైన, న్యాయమైన తీర్పు.
- మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జరిమానాల వ్యవస్థ.



### చిన్నపాటి తప్పులు, విధానపరమైన ఉల్లంఘనలకు క్రిమినల్ శిక్షలు రద్దు

జన విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2026.. నేర నిబంధనలను తొలగించి, వాటిని మరింత అర్థవంతమైన, పౌరులకు అనువైన, పాటించేందుకు సులభమైన వ్యవస్థను ఏర్పాటు చేసింది. తద్వారా ప్రజలకు అనవసరమైన చట్టపరమైన ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పిస్తుంది.

- 317 నిబంధనలు: జరిమానాను సివిల్ పరిహారంగా మార్పు
- 158 నిబంధనలు: జరిమానా పూర్తిగా తొలగింపు
- 113 నిబంధనలు: జైలు, జరిమానాను సివిల్ పరిహారంగా మార్పు
- 57 నిబంధనలు: జైలు, జరిమానా తొలగింపు
- 63 నిబంధనలు: మొదటిసారి తప్పు చేసినందుకు హెచ్చరిక, నోటీసు
- 17 నిబంధనలు: జైలు శిక్ష తగ్గింపు
- 17 నిబంధనలు: నేరాలను రాజీ చేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- 29 నిబంధనలు: కారాగార శిక్ష తొలగింపు
- 2 నిబంధనలు: కారాగార శిక్షను సివిల్ పరిహారంగా మార్పు
- 1 నిబంధన: కారాగార శిక్ష స్వభావం హేతుబద్ధీకరణ
- 6 నిబంధనలు: నేరాల పరిధి పరిమితం

### లోక్‌సభలో ఆమోదం పొందిన కీలక బిల్లులు

ఈ సమావేశాల్లో ప్రభుత్వం మొత్తం 12 బిల్లులను ప్రవేశపెట్టగా, అందులో 9 బిల్లులు ఆమోదం పొందాయి.

ఆమోదం పొందిన వాటిలో కొన్ని ముఖ్యమైన బిల్లుల వివరాలు:

1. పారిశ్రామిక సంబంధాల కోడ్ (సవరణ) బిల్లు-2026
2. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లు-2026
3. ఆర్థిక బిల్లు (ఫైనాన్స్ బిల్లు)-2026
4. దివాలా, దివాలా కోడ్ (సవరణ) బిల్లు-2026
5. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026
6. జన విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2026
7. కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సాధారణ పరిపాలన) బిల్లు- 2026

### రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ ఎన్నిక

ఈ సమావేశాల్లో హరివంశ్ వరుసగా మూడోసారి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 17న పీఎం మోదీ రాజ్యసభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా వరుసగా మూడోసారి ఈ పదవికి ఎన్నికైన హరివంశ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ చరిత్రాత్మక విజయం గురించి పీఎం మాట్లాడుతూ.. ఇది హరివంశ్‌పై సభకున్న విశ్వాసానికి, ఈ వ్యవస్థలో ఆయనకున్న అపారమైన అనుభవానికి నిదర్శనమన్నారు. ఆయన అనుభవం, అందరినీ కలుపుకునిపోయే విధానం, గౌరవప్రదమైన పనితీరుకు నిదర్శనంగానే సభ ఆయన్ని మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకుందని పీఎం తెలిపారు.

### మూజువాణి ఓటు ద్వారా సీఏపీఎఫ్ (సాధారణ పరిపాలన) బిల్లు-2026కు పార్లమెంటు ఆమోదం

కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సాధారణ పరిపాలన) బిల్లు-2026ను ఏప్రిల్ 2న మూజువాణి ఓటు ద్వారా లోక్‌సభ ఆమోదించింది. లోక్‌సభ కంటే ముందుగానే రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించింది. సీఏపీఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్ జనరల్ హోదాలోని పోస్టుల్లో 50 శాతాన్ని, అదనపు డైరెక్టర్ జనరల్ హోదాలోని పోస్టుల్లో కనీసం 67 శాతాన్ని డిప్యుటేషన్ ద్వారా భర్తీ చేయాలని ఈ బిల్లు నిర్దేశిస్తుంది. స్పెషల్ డైరెక్టర్ జనరల్, డైరెక్టర్ జనరల్ హోదాల్లోని అన్ని పోస్టులను కేవలం డిప్యుటేషన్ ద్వారా మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. కేంద్ర సాయుధ పోలీసు బలగాల పరిధిలోని గ్రూప్ 'ఏ' జనరల్ డ్యూటీ అధికారులు, ఇతర అధికారుల నియామకాలు, సేవా నిబంధనలకు సంబంధించిన సాధారణ నియమాలను క్రమబద్ధీకరించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం.

# కర్ణాటక: తత్వశాస్త్రానికి సాంకేతికతకు నిలయం

***తత్వశాస్త్రానికి, సాంకేతికతకు ప్రపంచవ్యాప్తంగా కర్ణాటక ప్రసిద్ధి చెందింది. ఇక్కడ లోతైన తాత్విక చింతన, ఆధునిక సాంకేతిక శక్తి పరస్పరం ఇమిడి ఉన్నాయి. ఇటువంటి సుసంపన్నమైన వారసత్వంలో కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం వైభవోపేతమైన ఆధ్యాత్మిక సంప్రదాయాలకు సజీవ చిహ్నంగా నిలుస్తోంది. ఈ మఠం అందిస్తున్న సామాజిక సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం. మాండ్య జిల్లాలోని ఈ మఠం ఆవరణలో శ్రీ గురు భైరవైక్య మందిరాన్ని ఏప్రిల్ 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రారంభానికి ముందు జ్వాలా పీఠం వద్ద భక్తులను ఉద్దేశించి పీఎం ప్రసంగించారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.***

"గురువుల గౌరవార్థం 'శ్రీ గురు భైరవైక్య మందిరాన్ని' నిర్మించటం కేవలం ఒక కట్టడాన్ని నిర్మించటం మాత్రమే కాదు.. గురువుల పట్ల మనకున్న భక్తి భావానికి సజీవ రూపాన్ని ఇవ్వటం. భవిష్యత్తులో ఈ పుణ్యక్షేత్రం సేవకు, ఆధ్యాత్మిక సాధనకు, స్ఫూర్తికి నిలయమైన చైతన్య కేంద్రంగా విరాజిల్లుతుంది"

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ*




భారతదేశం వేల ఏళ్లుగా కొనసాగుతున్న జీవన నాగరికత. ప్రపంచవ్యాప్తంగా ఇంత సుదీర్ఘ కాలం పాటు సంప్రదాయాలు పరిణామం చెందుతూ, వర్ధిల్లుతుండటం చాలా అరుదు. శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం.. ఈ నిరంతర సంస్కృతికి సజీవ రూపంగా మనకు కనిపిస్తుంది. సమాజంలో ఎప్పటికప్పుడు గొప్ప వ్యక్తులు ఉద్భవిస్తూనే ఉంటారు. వీరి ప్రభావం కేవలం ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికి మాత్రమే పరిమితం కాదు. జగద్గురు శ్రీ శ్రీ శ్రీ డాక్టర్ బాలగంగాధరనాథ మహాస్వామీజీ అటువంటి దివ్య తేజోమూర్తుల్లో ఒకరు.

### అభివృద్ధి చెందిన కర్ణాటక, అభివృద్ధి చెందిన భారత్ కోసం పీఎం మోదీ తొమ్మిది తీర్మానాలు

1. **జల సంరక్షణ:** నీటి పొదుపునకు, మెరుగైన నిర్వహణకు ప్రాధాన్యతనివ్వటం.
2. **మొక్కలు నాటడం:** భూమిని రక్షించటానికి 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచారంలో పాల్గొనటం.
3. **పరిశుభ్రత:** బహిరంగ ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలు, గ్రామాలు, నగరాల్లో పరిశుభ్రతను పాటించటం.
4. **స్వదేశీ:** భారతీయ ఉత్పత్తుల వినియోగం; 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని పాటించటం.
5. **దేశీయ పర్యాటకం:** భారతదేశంలోని పర్యాటక ప్రదేశాలను అన్వేషించి, ప్రోత్సహించటం.
6. **సహజ వ్యవసాయం:** నేల ఆరోగ్యానికి రసాయన రహిత వ్యవసాయాన్ని అవలంబించటం.
7. **పౌష్టికాహారం:** చిరుధాన్యాలు, రాగితో సహా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించటం. ఊబకాయం సవాలును ఎదుర్కొనేందుకు ఆహారంలో నూనె శాతాన్ని 10% తగ్గించేందుకు ప్రయత్నించటం.
8. **క్రీడలు, ఫిట్‌నెస్:** వాటిని దైనందిన జీవితంలో భాగం చేసుకోవటం.
9. **సమాజ సేవ:** సమాజాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన వారికి సేవ చేయటం, ఒకరి జీవితానికి ప్రయోజనాన్ని చేకూర్చటం.

### జాతీయ పక్షి నెమలితో ప్రధాని మోదీ అనుబంధం

జగద్గురు శ్రీ శ్రీ శ్రీ డాక్టర్ బాలగంగాధరనాథ మహాస్వామీజీ కరుణ మానవులకే కాక, సమస్త జీవరాశులకు విస్తరించిందని పీఎం మోదీ పేర్కొన్నారు. నెమళ్ల రక్షణకు ఆయన సామాజిక ఉద్యమాన్నే నడిపించారని కొనియాడారు. నెమలి మన జాతీయ పక్షి మాత్రమే కాక, సుబ్రహ్మణ్య స్వామి దివ్య వాహనమని గుర్తు చేశారు. ఆయన అధికారిక నివాసంలోనూ పెద్ద సంఖ్యలో నెమళ్లు ఉన్నాయని, వాటిలో కొన్నింటితో ఎంతో సన్నిహితమైన స్నేహబంధం ఏర్పడినట్లు తెలిపారు. నెమలి ఎంతో అందమైన, సాత్విక స్వభావం గల పక్షి అని అన్నారు. ●

*ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించేందుకు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.*



# పాకిస్థాన్ సైన్యం గుండెల్లో వణుకు పుట్టించి, పరుగులు పెట్టించిన వీరుడు

***1971 భారత్-పాక్ యుద్ధంలో మేజర్ హోషియార్ సింగ్ ప్రదర్శించిన అసాధారణ పరాక్రమం శత్రువులను భయభ్రాంతులకు గురిచేసింది. అన్ని వైపుల నుంచి ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ, తీవ్రమైన కాల్పులు, ట్యాంకుల గర్జనల మధ్య కూడా ఆయన స్థావరాన్ని వదల్లేదు. తీవ్రంగా గాయాలైనప్పటికీ వెనకడుగు వేయకుండా ఆయన దళానికి మనోధైర్యాన్ని అందించారు. ఆయన చూపిన సాహసానికి శత్రువులు యుద్ధభూమి నుంచి పారిపోయారు. శత్రువులకు ఘోర పరాజయాన్ని అందించి, పరమ వీర చక్ర అవార్డును అందుకున్న మేజర్ హోషియార్ సింగ్ వీరగాథలు, దేశసేవకు యువతను ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.***

**జననం: 5 మే, 1937 | మరణం: 6 డిసెంబర్ 1998**

ధైర్యవంతులు ఒక్కసారే మరణిస్తారు. మీరు పోరాడాలి. మీరు విజయం సాధించాలి. బసంతర్ యుద్ధ సమయంలో సైనికులను ఉద్దేశించి మేజర్ హోషియార్ సింగ్ పలికిన ఈ మాటలు, శత్రువులను మట్టి కరిపించేందుకు స్ఫూర్తిని కలిగించాయి. హర్యానాలో మే 5, 1937న జన్మించిన హోషియార్ సింగ్.. చిన్నతనం నుంచే క్రమశిక్షణ, గొప్ప సంకల్పం కల వ్యక్తి. చదువుతో పాటు క్రీడలు, అథ్లెటిక్స్‌లో కూడా ఆయన విశేష ప్రతిభ కనబరిచారు. 1957లో హోషియార్ సింగ్ జాట్ రెజిమెంట్‌లో చేరారు. ఆ తర్వాత 3వ గ్రెనేడియర్స్‌లో అధికారిగా నియమితులయ్యారు.

1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో ఇరువైపులా భారీగా మైన్లు అమర్చిన బసంతర్ నదిపై వంతెన నిర్మించే పనిని 3వ గ్రెనేడియర్స్ బెటాలియన్‌కు అప్పగించారు. అనంతరం వంతెనను దాటి జర్వాల్ సైనిక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవాలని సైనికులకు ఆదేశాలు అందాయి. 1971 డిసెంబర్ 15న గ్రెనేడియర్లకు నాయకత్వం వహిస్తున్న మేజర్ హోషియార్ సింగ్.. శత్రువుల తీవ్రమైన కాల్పులకు వెనుకాడకుండా, వారిపై దాడికి దూసుకెళ్లారు.

తీవ్రమైన పోరాటం తర్వాత లక్ష్యాలను సాధించటంలో ఆయన విజయం సాధించారు. డిసెంబర్ 16న శత్రువులు మూడుసార్లు ఎదురుదాడి చేశారు. భారీ షెల్లింగ్, ట్యాంకుల దాడులు జరుగుతున్నప్పటికీ వెనకడుగు వేయకుండా సైనికులు ధైర్యంగా శత్రువును ఎదుర్కొనేలా ప్రోత్సహించారు. ఆయన ధైర్యం, నాయకత్వ పటిమతో స్ఫూర్తిపొందిన సైనిక బృందం శత్రువులకు భారీ నష్టాన్ని కలిగిస్తూ, ప్రతి దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. డిసెంబర్ 17న భారీ ఫిరంగి దళాల సహాయంతో శత్రువులు మరోసారి దాడికి పాల్పడ్డారు. శత్రువు ప్రయోగించిన షెల్ తగిలి తీవ్రంగా గాయపడినప్పటికీ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రక్షణ మార్గాల గుండా వెళ్తూ సైనికుల్లో మనోధైర్యాన్ని నింపారు. శత్రువు దాడిలో ఒక మీడియం మెషిన్ గన్ (ఎంఎంజీ) ఆపరేటర్ గాయపడటంతో వెంటనే ఆ గన్ పోస్టు వద్దకు చేరుకున్నారు. ఆ ఆయుధాన్ని స్వయంగా చేతబట్టి శత్రువులపై విరుచుకుపడ్డారు. అతని పోరాట పటిమ శత్రువుల దాడిని పూర్తిగా అడ్డుకోవటమే కాక, శత్రువులు పారిపోయేలా చేసింది.

శత్రు సైన్యం భారీ ప్రాణనష్టంతో వెనుతిరిగింది. వారి కమాండింగ్ ఆఫీసర్‌తో సహా 85 మంది సైనికులు ఈ పోరాటంలో మరణించారు. మేజర్ హోషియార్ సింగ్.. తీవ్రంగా గాయపడినప్పటికీ, కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే వరకు స్థావరాన్ని వదిలివెళ్లలేదు. భారత సైన్య అత్యున్నత సంప్రదాయాలకు అనుగుణంగా ఆయన ప్రదర్శించిన అసాధారణ పరాక్రమానికి, అచంచలమైన స్ఫూర్తికి, ధైర్యంతో కూడిన నాయకత్వానికి గానూ మేజర్ హోషియార్ సింగ్‌కు అత్యున్నత సైనిక పురస్కారం 'పరమ వీర చక్ర' లభించింది. ●



**Narendra Modi**
@narendramodi

हमारी नारी शक्ति सशक्त भारत की पहचान है। देश की माताएं-बहनें और बेटियां अपनी अटूट संकल्पशक्ति, निष्ठा और सेवाभाव से आज हर क्षेत्र में भारतवर्ष का गौरव बढ़ा रही हैं।

देव्या यया ततमिदं जगदात्मशक्त्या
निश्शेषदेवगणशक्तिसमूहमूर्त्या ।

तामम्बिकामखिलदेवमहर्षिपूज्यां भक्त्या नताः स्म
विदधातु शुभानि सा नः ।।



**Rajnath Singh**
@rajnathsingh

भारतीय लोकतंत्र के इतिहास में आज का दिन अत्यंत दुर्भाग्यपूर्ण है। संसद के विशेष सत्र के दौरान, एनडीए सरकार द्वारा लोकसभा में 131वां संविधान संशोधन बिल, महिलाओं को एक-तिहाई आरक्षण देने के लिए लाया गया था। कांग्रेस के नेतृत्व वाले इंडी गठबंधन ने आज लोकसभा में इस बिल के विरोध में वोट करके अपना महिला विरोधी चरित्र दिखा दिया है।



**Amit Shah**
@AmitShah

इतिहास हजारों सालों तक योगदान और विघ्न को याद रखता है...

रामसेतु में गिलहरी का योगदान हो या
हवन में हड्डियाँ डालने वाली ताड़का का विघ्न हो।



**Nitin Gadkari**
@nitin_gadkari

भारतीय लोकतंत्र के इतिहास का दुर्भाग्यपूर्ण दिवस..

संसद के विशेष सत्र के दौरान आज महिलाओं को एक-तिहाई आरक्षण देने के लिए लोकसभा में लाए गए 131वें संविधान संशोधन विधेयक का पारित ना होना विपक्ष की महिला विरोधी मानसिकता को दर्शाता है।

**Nirmala Sitharam...**
@nsitharaman

This 👇 was stated clearly by the Home Minister on the floor of the Lok Sabha. With the Opposition pressing further on the issue, HM @AmitShah ji said he is willing to add this through an amendment, within an hour, (Speaker adjourning the House to enable the process). Even then, the Opposition were determined to oppose reservation for women. INDI Alliance's hypocrisy stands exposed.



**Arjun Ram Meghwal**
@arjunrammeghwal

नारी सम्मान को लेकर संसद में विपक्ष के निंदनीय रवैये से आज मातृशक्ति के सपने टूटे हैं और यह दिन भारतीय लोकतंत्र के लिए बेहद दुर्भाग्यपूर्ण है।

प्रधानमंत्री श्री नरेंद्र मोदी जी के नेतृत्व में प्रस्तुत 'नारी शक्ति वंदन अधिनियम'—जो महिलाओं के अधिकार और भागीदारी को मजबूत करता है—उसमें संशोधन बिल का विपक्ष ने समर्थन नहीं दिया।



# PM: Special session to end decades of wait for women's reservation

Express News Service
New Delhi, April 13

# Millet use to reducing oil intake: PM's nine appeals in Karnataka

Express News Service
Bengaluru, April 15

Prime Minister Narendra Modi with Karnataka Chief Minister Siddaramaiah at the airport in Bengaluru on Wednesday.

# Oppn kills bill in LS, it's NDA govt's first legislative defeat

Bill On Women's Quota Falls Short Of 2/3rds Vote; 2 Linked Bills Shelved

HISTORIC OPPORTUNITY LOST: GOVT; NEFARIOUS BID: OPPN

FULL COVERAGE: P 22

# 'India's lines of destiny': PM opens expressway, Doon now 3 hrs away

Kautilya.Singh
@timesofindia.com

ASIA'S LONGEST WILDLIFE CORRIDOR

6-lane expressway goes via Baghpat, Shamli and Saharanpur

12km elevated wildlife corridor is Asia's longest. Eway has 6 animal & 2 elephant underpasses, sound & light barriers

51km greenfield road built to connect eway with Haridwar

Video grab of PM reviewing the wildlife corridor on the expressway's elevated section in Saharanpur

Eco game changer, P 3

# Cabaret to global pop, Asha lived 'crossover' before it was buzzword

HER SONGS WILL FOREVER ECHO IN PEOPLE'S LIVES: PM

SUPER 11 Tracks

# India, Austria to strengthen trade, security relations

Rezaul H Laskar

Prime Minister Narendra Modi, with Austrian Chancellor Christian Stocker in New Delhi on Thursday.

సరిహద్దు రహదారుల సంస్థ 67 వ వ్యవస్థాపక దినోత్సవం (మే 7, 2026)

# రహదారుల అనుసంధానం ద్వారా నవ భారత నిర్మాణం

*హిమాలయాల్లోని మంచు పర్వతాల నుంచి నదీ లోయల వరకు, మండుతున్న ఎడారుల నుంచి దుర్భేద్యమైన ప్రాంతాల వరకు.. సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) సాహసం ప్రతిచోటా కనిపిస్తుంది. సరిహద్దుల్లో విధులు నిర్వర్తించే సైనికులకు బీఆర్ఓ నిర్మించిన రహదారులు వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైనవి. మారుమూల లోయల ప్రాంతాల్లో నివసించే గ్రామస్తులకు 'ఆశల వారధి'గా నిలుస్తాయి. మే 7, 1960న ఏర్పాటైన బీఆర్ఓ.. 'శ్రమేణ సర్వం సాధ్యం' అనే స్ఫూర్తిదాయక నినాదంతో పని చేస్తుంది. 'కష్టపడితే ఏదైనా సాధించవచ్చు' అని దీని అర్థం.*

**భారత సరిహద్దు ప్రాంతాలు, పొరుగునున్న మిత్ర దేశాల్లో బీఆర్ఓ చేపడుతున్న నిర్మాణ కార్యకలాపాలు:**

| | | |
|---|---|---|
| **64,100** కిమీ రోడ్ల నిర్మాణం | **1,179** వంతెనల నిర్మాణం | **7** టన్నెళ్లు, 22 విమానాశ్రయాల నిర్మాణం |

- భూటాన్, మయన్మార్, ఆఫ్ఘానిస్తాన్, తజకిస్తాన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అనుసంధానాన్ని, వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తుంది.

2024-2025 సంవత్సరంలో బీఆర్ఓ ద్వారా దేశానికి అంకితం చేసిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు

**250**



మా సంకల్పం.. దేశమే తొలి ప్రాధాన్యత. సరిహద్దుల నుంచే దేశం ప్రారంభమవుతుంది. సరిహద్దు మౌలిక సదుపాయాల అభివృద్ధి దేశ అత్యున్నత ప్రాధాన్యతల్లో ఒకటి. సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) దేశంలోని వివిధ ప్రాంతాల్లో సొరంగ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేస్తోంది.–*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ*


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI NO.: DELENG/2020/78829 MAY 1-15, 2026

RNI Registered No DELENG/2020/78829 (Publishing Date: April 20,2026 Pages: 58)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003